తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM ఖమ్మం : fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
29-1-2024 సోమవారం సంపుటి : 29 సంచిక : 359, పేజీలు : 8+16 వెల : 6.50



# తెలుగు రాష్ట్రాలు ఎండుతున్నాయ్!

## వేసవికి ముందే అడుగంటుతున్న జలాశయాలు

**కృష్ణా పరీవాహకంలో తాగునీటికి తీవ్ర ఇక్కట్లు**

**గోదావరి పరీవాహకంలో సాగునీరు విడుదల చేస్తే తాగునీటికి ఇబ్బంది**

**కర్ణాటక నుంచి 10 టిఎంసిల నీరు అడగాలని సిఎం రేవంత్ యోచన**

**హైదరాబాద్,జనవరి 28,ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో వేసవికి ముందే సాగునీటికే కాదు తాగునీటికి ఇబ్బందులు తలెత్తే పరిస్థితి దాపురించింది. శీతాకాలం చివరిదశలోనే నీటి కటకట మొదలైంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాగునీటి ఎద్దడి తీర్చేందుకు నవంబర్ 29న నాగార్జున సాగర్ ప్రాజెక్టుపైకి తన పోలీసుబలగాల సహాయంలో నీటిపారుదల ఇంజనీర్లను పంపిపి 13గేట్లు ఆక్రమించుకొని నీటిని కుడికాల్వకు విడుదల చేసుకొంది. ఒంగోలు పట్టణంలో ఇప్పటికే నాలుగు రోజులకు ఒకసారి నీటిని సరఫరాచేసే పరిస్థితినెలకొంది.ఒంగోలు ప్రభుత్వ వైద్యఆసుపత్రి నర్సింగ్ కళాశాలలో విద్యార్థులు, రోగులు కూడా నీరు లేక ఇబ్బంది పడుతున్నారు. శ్రీశైలం నాగార్జునసాగర్ జలాశయాల్లో నీరు నిండుకోవడంతో ≫2



2లో

ఆదివారం న్యూఢిల్లీలో సుప్రీంకోర్టు వజ్రోత్సవాలలో ప్రధాని మోడీకి జ్ఞాపికను అందజేస్తున్న సిజెఐ చంద్రచూడ్

## విశ్వసనీయ న్యాయ వ్యవస్థ కోసం కేంద్రం కృషి: ప్రధాని

## మాజీ సిఎస్ సోమేశ్ సతీమణి పేరుతో రూ. 100 కోట్ల భూమి!

2లో

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్
# సిఎం రేవంత్‌తో భేటీ

**రాజకీయాల్లో కలకలం రేపిన కలయిక**



ఆదివారం సిఎం రేవంత్‌తో సమావేశమైన బిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి28:** రాష్ట్రరాజకీయాల్లో సంచలనాలుచోటు చేసుకుంటున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆదివారంనాడు ఆయన నివాసంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ కలిశారు. ఈ క్రమంలో ప్రకాశ్‌గౌడ్‌కు కాంగ్రెస్ కండువా కప్పి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ఆహ్వానించారు. కాగా, సిఎం రేవంత్‌తో ప్రకాష్ దాదాపు గంటపాటు చర్చించారు. దీంతో, రాష్ట్రంలో రాజకీయం మరోసారి హీటెక్కింది. ఇదిలా ఉండగా,తాజాగా సచివాలయంలో నేరుగాసిఎం రేవంత్‌రెడ్డిని మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి కలిశారు. మరి కొంతమంది ఎమ్మెల్యేలు కూడా సిఎం రేవంత్‌తో టచ్‌లో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇటీవలే ≫2






# మాజీ సిఎస్ సోమేశ్ సతీమణి పేరుతో
# రూ.100 కోట్ల భూమి!



## రంగారెడ్డి జిల్లాలో ఇష్టానుసారం అధికారుల భూదాహం
## డిఒపిటికి వివరాలివ్వని మాజీ సిఎస్
### ఫిర్యాదుకు సిద్ధమవుతున్న రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాత వార్త:** ఎక్కడెక్కడి అధికారులు, విదేశీయులు, ఐఎఎస్‌లు సైతం తెలంగాణలో భూములు కొంటున్నారని, ఈ భూములకు భారీ డిమాండ్ ఉందని గత ప్రభుత్వం చెప్పిన మాటలు నిజమేనని వెల్లడవుతోంది. ఇష్టానుసారం అధికారులు కొనసాగించిన భూదాహం బైటపడుతోంది. తాజాగా హెచ్ఎండీలో భారీ అవినీతి తిమింగలం ఏసీబికి చిక్కినట్లుగానే తాజాగా ధరణిలో పెద్దల పాత్ర బైటికి వస్తోంది. ధరణికి ఆద్యుడిగా, ఈ ప్రాజెక్టుకు కర్త, కర్మ, క్రియగా పేరుగాంచిన మాజీ సీఎస్ సోమేష్‌కుమార్ కుటుంబానికి చెందిన భూముల వివరాలు బైటికి వచ్చాయి. అయితే ఇప్పటికే అనేకమంది ఉన్నతాధికారులకు, పెద్దలకు చెందిన భూముల వివరాలు ధరణిలో కనిపించడంలేదు. ఇందుకు రైట్ టూ ప్రైవసీ ఆప్షన్ ద్వారా తమ భూముల వివరాలను పబ్లిక్ డొమైన్‌లో కనిపించకుండా రహస్యంగా ఉంచుకునే వెసులుబాటును అనేకమంది పెద్దలు, ప్రముఖులు వినియోగించుకుంటున్నారు. అయితే రాజకీయ నేతలకు ఆస్తులు, భూములు కూడబెట్టేందుకు ఎటువంటి నిబంధనలు, నియంత్రణలు లేకపోగా ఐఏఎస్ సర్వీసులకు చెందిన అధికారులు తమ ఆస్తుల వివరాలను, ఆదాయ మార్గాలను ఏటా డీవోపీటీకి సమర్పించాలి. ఇందుకు ప్రతీయేటా డీవోపీటి దేశవ్యాప్తంగా ఉన్న అధికారులనుంచి వివరాలు కోరుతుంది.

**బాలకృష్ణతో మైత్రి ఏమిటో...**

అయితే హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్‌గా పనిచేసిన ఆయన రెరాలోనూ కార్యదర్శిగా విధులు నిర్వహించారు. అప్పట్లో రెరా చైర్మన్‌గా సోమేష్‌కుమార్ వ్యవహారించారు. దీంతో ఇద్దరి మధ్య మంచి సాన్నిహిత్యం ఉందని ప్రచారం జరుగుతోంది. బినామీల పేరుతో ఆస్తులు కూడబెట్టినట్లుగా ఆయనపై అభియోగాలు రాగా ఏసీబీ వీటిని పరిశీలిస్తోంది. ఈ క్రమంలో మాజీ సీఎస్ భూ వివరాలు బైటికి వచ్చినట్లుగా ప్రచారం జరుగుతోంది. వీరివురి మధ్య ఉన్న సంబంధాలపై అనేక ఆరోపణలు వెల్లువెతువెత్తుతున్నాయి. దీంతో రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ(రెరా)లో ఏంజరిగిందనేదానిపై ఆరా తీస్తున్నారు. వీరిద్దరి మధ్య మైత్రితోపాటు ఆస్తుల వ్యవహారం కూడా సంచలనంగా మారింది. రెరాలో అక్రమ వెంచర్ల క్రమబద్దీకరణలో చైర్మన్‌కు తెలిసే శివబాలకృష్ణ వ్యవహారం నడిపారని అనుమానిస్తున్నారు.

కాగా ఈ వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. ఐఏఎస్ అధికారిగా, తెలంగాణకు సీఎస్‌గా పనిచేసిన వ్యక్తి ఇతరులకు ఆదర్శంగా నిల్చి డీవోపీటికి ఆదాయ వివరాలు ఇవ్వాల్సిందిపోయి తానే ఆయా వివరాలను గోప్యంగా ఉంచడం ఏమిటని మండిపడుతున్నారు. ఇదే విషయాన్ని ఢిల్లీకి వెళ్లి డీవోపీటికి ఆధారాలతో సహా వివరించి ఫిర్యాదు చేయాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ నేతలు సిద్దమవుతున్నారు.

**ఆయన భూములన్నీ క్లియర్...పేదలకెందుకు సమస్యల వలయం..**

ఇదిలా ఉండగా ధరణికి గుండెకాయవంటి మాజీ సీఎస్ సోమేష్‌కుమార్‌కు ఆయన సతీమణి పేరుతో రంగారెడ్డి జిల్లా యాచారం మండలం కొత్తపల్లి రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబర్ 249, 260లలో 25.19 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లుగా ధరణిలో గుర్తించారు. ఇది ఏదేమైనప్పటికీ ఆయన సతీమణి డాక్టర్ గ్యన్ముద్ర పేరుతో ఉన్న భూమి ఎక్కడినుంచి సంక్రమించిందనే వివరాలు అనుమానాస్పదంగా ఉన్నాయని అంటున్నారు. అయితే ఈ భూమికి చెందిన ఖాతా నెంబర్ 5237 క్లీయర్‌గా ఉండగా దీనిపై ఎటువంటి వివాదాలు లేవు. దీనిపై డిజిటల్ సిగ్నేచర్, ఈకేవైసీ, ఆధార్ సీడింగ్ అన్నీ క్లీయర్‌గా ఉన్నాయి. దీని మార్కెట్ విలువ బహిరంగ మార్కెట్‌లో రూ. కోట్లల్లో ఉంటుందని అధికారుల అంచనా వేస్తున్నారు.

కాగా రంగారెడ్డి జిల్లాలో పేదలకు చెందిన వేలాది ఎకరాల భూమి వివిధ కారణాలతో ధరణిలో ఇబ్బందుల్లో పెట్టారు. గత ప్రభుత్వం పేద రైతుల సమస్యల పరిష్కారంలో తాత్సారం చేసిందనే ఆరోపణలున్నాయి. పెద్దలకు చెందిన భూములు క్లీయర్ రికార్డులుగా ఉండగా తమకెందుకు ఇన్ని సమస్యలని రంగారెడ్డి జిల్లా ప్రజలు ఆవేదన వ్యకనతం చేస్తున్న పరిస్థితి ఉంది.

## నిబంధనలకు అనుగుణంగానే
## ఆ భూమి కొనుగోలు
### -సోమేశ్‌కుమార్ వివరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి28:** రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలో తాను ప్రభుత్వ నిబంధనలకు అనుసరించే 2018 సంవత్సరం ప్రారంభంలోనే వ్యవసాయ భూమి కొనుగోలు చేసినట్లు మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తనకు ప్రశాసన్‌నగర్‌లో అలాట్ చేసిన నివాస స్థలంలో నిర్మించుకున్న గృహాన్ని విక్రయించి కొత్తపల్లి గ్రామంలో ఆరు సంవత్సరాల క్రితమే ఈ వ్యవసాయ భూమి కొనుగోలు చేశానని తెలిపారు. ప్రభుత్వ నియమ,నిబంధనలకు అనుసరించి ఈ భూమి కొనుగోలుకు సంబంధించి ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తీసుకున్నామని స్పష్టం చేశారు. భూమి కొనుగోలుకు అనుమతిస్తూ ప్రభుత్వం కూడా తనకు లేఖ ద్వారా అనుమతిచ్చిందని పేర్కొన్నారు. ఐఎఎస్ అధికారిగా తాను,ఉన్నత స్థాయి అధికారిగా తన భార్య సుదీర్ఘకాలం ఉన్నత స్థాయి ఉద్యోగంలో ఉన్నామని సోమేశ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలియజేశారు.

# విశ్వసనీయ న్యాయవ్యవస్థ కోసం కేంద్రం కృషి
## సుప్రీంకోర్టు భవనం ఆధునీకరణకు రూ. 800 కోట్లు
### సర్వోన్నత న్యాయస్థానం వజ్రోత్సవాలలో ప్రధాని నరేంద్రమోడీ

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** న్యాయవ్యవస్థలలో విశ్వసనీయత కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం పని చేసోందని, మారుతున్న కాలానికి అనుగుణంగానే చట్టాలలలో మార్పులు తీసుకువస్తున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వెల్లడించారు. సుప్రీంకోర్టు భవనం విస్తరణ ఇతర కార్యక్రమాలకు గానూ రూ. 800 కోట్లు ఇప్పటికే మంజూరు చేసినట్లు చెప్పారు. సుప్రీంకోర్టు ప్రారంభమై 75 సంవత్సరాలైన సందర్భాన్ని పురస్కరించుకుని సుప్రీంకోర్టు అవరణలో ఆదివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వజ్రోత్సవాలను ప్రధాని ప్రారంభించారు. ఆ తర్వాత మోదీ మాట్లాడుతూ, భారత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు సుప్రీంకోర్టు కృషి చేస్తోందని ప్రశంసించారు. కేంద్రం కొత్తగా తీసుకువచ్చిన మూడు నేర చట్టాల వల్ల దేశంలోని న్యాయ, పోలీస్, దర్యాప్తు సంస్థలు సరికొత్త యుగంలోకి ప్రవేశించాయని చెప్పారు. వికసిత్ భారత్‌లో న్యాయవ్యవస్థ కూడా భాగమేనని, న్యాయవ్యవస్థలలో పారదర్శకత తీసుకు రావడానికే అనేక మార్పులు తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఆ దిశలోనే జన విశ్వాస్ బిల్లు ఒక అడుగుగా మోదీ అభివర్ణించారు. ఈ బిల్లు తీసుకురావడం ద్వారా భవిష్యత్తులో న్యాయవ్యవస్థపై భారం తగ్గుతుందని, ప్రతి ఒక్క పౌరుడికి న్యాయం అందుతుందన్నారు. ప్రపంచం దృష్టి భారత్ పైనే ఉన్న ప్రస్తుత తరుణంలో ప్రతి పౌరుడికి న్యాయం అందాల్సి ఉందని, అప్పుడే భారత్‌పై విశ్వాసం పెరుగుతుందని చెప్పారు. ఆ దిశలోనే తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందని స్పష్టంచేశారు. ప్రతి పౌరుడికి న్యాయం అందించడంలో సుప్రీంకోర్టు ప్రధాన మాధ్యమమని అన్నారు. సుప్రీంకోర్టులో ఉన్న మౌలిక సదుపాయాల అవసరాలకు సంబంధించి ఇది వరకే ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ తన దృష్టికి తెచ్చారని. అందు కోసం ఇప్పటికే రూ. 800 కోట్లు విడుదల చేసినట్లు ప్రధాని వెల్లడించారు.

**న్యాయవ్యవస్థలో మహిళల ప్రాధాన్యత పెరగడం సంతోషించదగ్గ విషయం: సుప్రీం చీఫ్ జస్టిస్ చంద్రచూడ్**

తోటి పౌరుల పట్ల పరస్పర గౌరవంతో మెలగాలని రాజ్యాంగం చెబుతోందని, అదే మన రాజ్యాంగం విశిష్టతగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ వ్యాఖ్యానించారు. సర్వోన్నత న్యాయ స్థానం వజ్రోత్సవాలు జరుపుకోవడం గర్వించదగ్గ, ఆనందించదగ్గ క్షణాలని అన్నారు. ఈ రోజు దేశ ప్రజలకు అత్యంత ముఖ్యమైన సందర్భం...రాజ్యాంగం ద్వారానే సుప్రీంకోర్టును అందించారు. రాజ్యాంగ హక్కులను పరిరక్షించే ప్రధాన బాధ్యత న్యాయవ్యవస్థదేనని అన్నారు. సుస్వాగతంయాప్ ద్వారా సుప్రీం కోర్టుకు వచ్చేవారికి ఇప్పటివరకు 1.23 లక్షల డిజిటల్ పాస్‌లను మంజూరు చేశామని చెప్పారు. న్యాయ వ్యవస్థలో మహిళలకు అవకాశాలు పెరగడం సంతోషించదగ్గ విషయమని అన్నారు.ప్రస్తుతం జిల్లాస్థాయిలో 36 %మహిళా న్యాయాధికారులు ఉన్నారని, ఇతర విభాగాల్లో ఉద్యోగాలు చేస్తున్న వారు 36 శాతం ఉన్నారని, జడ్జీలకు సహకరించే సిబ్బందిలో 41 శాతం మహిళలేనని సిజే పేర్కొన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారం, కేసుల వాయిదాల సమస్యలు పరిష్కరించేందుకు తగు నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందన్నారు. దేశానికి 1947 ఆగస్టు 15 న స్వాతంత్ర్యం రాగా, 1950 జనవరి 26 న రాజ్యాంగం అమలులోని వచ్చిందని, సరిగ్గా 75 ఏళ్ల క్రితం 1950 జనవరి 28 న సుప్రీంకోర్టు ప్రారంభమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌తో పాటు 34 మంది సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, 25 రాష్ట్రాలకు చెందిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు పాల్గొన్నారు.



ఆదివారం న్యూఢిల్లీలో సుప్రీంకోర్టు వజ్రోత్సవాలలో ప్రధాని మోడీ, సిజెఐ చంద్రచూడ్ తదితరులు

## వారం - వర్జ్యం

తేది : 29-01-2024, సోమవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
చవితి పూర్తి, పూర్వ ఫాల్గుణి సా.6.56
వ.రా.3.05-4.54,దు.ము.12.51-1.36
2) ము.3.07-3.52, శ్రావణ కార్తె
శుభసమయం ఉ.9.10.-9.45
రాహుకాలం-ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** సమీప బంధువులను కలుస్తారు. వ్యాపార లావాదేవీలు అనుకూలంగా ఉంటాయి.

**వృషభం :** జీవితభాగస్వామి సహాయ సహకారాలు అందుకుంటారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**మిథునం :** ముఖ్యమైన సమస్యలు పరిష్కారమవుతాయి. గృహ సంబంధిత ఖర్చులు అధికమవుతాయి.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి అనుకూలంగా ఉంటుంది. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.

**సింహం :** ముఖ్యమైన వ్యవహారాలలో సొంత నిర్ణయాలకు ప్రాముఖ్యతనివ్వండి. ధనలాభం.

**కన్య :** విలువైన వస్తువుల భద్రతపట్ల అప్రమత్త వహించండి. అనుకూల ఫలితాలను సాధిస్తారు.

**తుల :** గతంలో చేజారిన అవకాశాలు ఇప్పుడు అందివస్తాయి. నూతన ప్రదేశాలను సందర్శిస్తారు.

**వృశ్చికం :** ఆరోగ్య సూత్రాలు క్రమపద్ధతిలో అమలు పరచాలని నిర్ణయించుకుంటారు. ధనలాభం.

**ధనుస్సు :** కొనుగోలు అమ్మకాలకు ఎక్కువ సమయం కేటాయిస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేస్తారు.

**మకరం :** వినోద కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొంటారు. ఋణాలు వసూలు అవుతాయి.

**కుంభం :** గృహోపకరణ సామాగ్రిని సమకూర్చుకుంటారు. మానసిక వత్తిడి నుండి బయటపడతారు.

**మీనం :** బంధువులు శ్రేయోభిలాషులతో ఇష్టాగోష్టి సాగిస్తారు. వాహనయోగ సూచన.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రకాశ్ గౌడ్ సిఎం రేవంత్‌తో భేటీ

మెదక్ జిల్లాకు చెందిన నలుగురు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా రేవంత్‌ను కలిశారు. వీరి భేటీపై పెద్ద చర్చ జరగడంతో నలుగురు ఎమ్మెల్యేలు ప్రెస్‌మీట్ పెట్టి కీలక వ్యాఖ్యలు చేశారు. తాము కేవలం అభివృద్ధిపై చర్చించేందుకే సిఎం రేవంత్‌ను కలిసినట్లు క్లారిటీ ఇచ్చారు. అయినప్పటికీ పలువురు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో టచ్‌లో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్ తక్కువగా ప్రాతినిధ్యం ఉన్న జిల్లాల్లోని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని ప్రచారం. కేబినెట్ విస్తరణ ఫిబ్రవరి మొదటి వారంలోనే ఉండవచ్చునని అంటున్నారు. మరో ఆరు మంత్రిత్వ స్థానాలను భర్తీ చేయాల్సి ఉంది. హైదరాబాద్‌లో అసలే కాంగ్రెస్‌కు ప్రాతినిధ్యం లేనందున బిఆర్ఎస్ ఎమ్మెల్యేల నుంచి ఎవరినైనా కాంగ్రెస్‌లో చేర్చుకుని మంత్రి పదవిని అప్పగించాలని కాంగ్రెస్ పెద్దలు యోచన చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే సిఎం రేవంత్‌ను ప్రకాశ్‌గౌడ్ కలిశారని అంటున్నారు.లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు సిఎం రేవంత్‌రెడ్డిని కలవడం తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామమే. ఇటీవల సిఎం రేవంత్‌ను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి,దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావులు కలిసిన వారిలో ఉన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు వరుసగా సిఎంను కలవడంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. తాము మర్యాద పూర్వకంగానే కలిసినట్లు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు చెబుతున్నారు. అభివృద్ధి కోసమే సిఎం రేవంత్‌ను కలిశామని, అనవసరంగా ఊహాగానాలు సృష్టించవద్దని మీడియాతో చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్‌ను వంద మీటర్ల లోతులో పాతి పెడతామని దావోస్ పర్యటనలో సిఎం రేవంత్‌రెడ్డి చేసిన కామెంట్స్ రాజకీయాల్లో సంచలనం రేపిన సంగతి తెలిసిందే. బిఆర్ఎస్‌కు చెందిన 39 మంది ఎమ్మెల్యేలు 39 ముక్కలవుతారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కూడా ఇటీవల వ్యాఖ్యానించారు. 30 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నేతలతో టచ్‌లో ఉన్నారని చెప్పారు. బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లోకి వస్తామంటే తామే వద్దంటున్నామని మధుయాస్కీగౌడ్ చెప్పారు.

ఇదిలా ఉండగా, తన నియోజకవర్గం రాజేంద్రనగర్,శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడ,బహదూర్ గూడా,ఘన్సిమియా గూడా గ్రామాలలోఉన్న భూ సంబంధ సమస్యలు పరిష్కారం చూపాలని అగాగే నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరినట్లు ప్రకాశ్‌గౌడ్ మీడియాకు తెలిపారు. దీనికి సిఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించాలని, ఇందులో ఎలాంటి రాజకీయ ఉద్దేశ్యం లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని ప్రకాశ్‌గౌడ్ అన్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:28/01/24

DAY - SINGAM SERIES Dr No:223
1st Prize Rs.100000/- 166139
2nd Prize Rs.7000/- 35560
3rd Prize Rs.3500/-
21954 35987 40165 41633 46791
48744 54814 74616 74748 98466
4th Prize Rs.200/-
0698 1278 1996 2682 4167 4211 4753
7321 9578 9957
5th Prize Rs.100/-
0152 0382 1064 2872 5781 5977 5988
8143 8860 9386
6th Prize Rs.50/-
0148 1837 2722 4357 5637 7123 8269
0244 1849 2762 4386 5668 7233 8549
0273 1851 2773 4390 5807 7235 8727
0368 1880 2922 4547 5945 7251 8736
0789 1923 2991 4563 6036 7305 8990
0822 2090 3079 4633 6129 7338 9233
0947 2159 3095 4716 6274 7383 9418
0981 2221 3259 4729 6341 7401 9769
1120 2239 3598 4909 6359 7517 9804
1155 2403 3782 4912 6370 7623 9920
1456 2509 3816 5015 6502 7684
1632 2517 4206 5098 6641 7868
1671 2550 4210 5148 6726 7971
1704 2657 4248 5437 6975 7994
1724 2658 4324 5445 7063 8084

DAY - KUIL SERIES Dr No:223
1st Prize Rs.100000/- 431208
2nd Prize Rs.7000/- 28814
3rd Prize Rs.3500/-
03061 06335 16620 25698 38630
63841 67331 73216 88742 95945
4th Prize Rs.200/-
0307 0553 0928 1089 2825 3741 3893
6869 6911 9927
5th Prize Rs.100/-
2288 3470 3537 3550 5137 5705 6265
7523 8115 9386
6th Prize Rs.50/-
0046 1599 2309 3915 5881 7587 8738
0212 1652 2380 4168 5983 7783 8903
0275 1671 2469 4176 6110 7824 8910
0414 1698 2484 4505 6352 7874 8916
0420 1722 2616 4522 6442 7931 9336
0577 1748 2822 4650 6530 8173 9355
0614 1832 3204 4805 6640 8214 9478
0832 1836 3330 4862 6705 8296 9512
0845 1859 3349 5287 6760 8306 9535
0879 1920 3379 5326 6885 8412 9736
1148 1923 3402 5336 6907 8459
1406 1942 3502 5550 7097 8606
1424 2053 3565 5636 7397 8622
1497 2067 3597 5788 7436 8715
1509 2099 3780 5823 7502 8722

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:28/01/24

DAY - ROSA SERIES Dr No:223
1st Prize Rs.100000/- 758476
2nd Prize Rs.7000/- 46852
3rd Prize Rs.3500/-
00458 04564 10353 28232 31869
33719 39882 66509 83267 94905
4th Prize Rs.200/-
0524 1482 2906 3037 5181 5252 6303
8992 9052 9647
5th Prize Rs.100/-
0525 1242 1901 3798 5170 6099 6501
8519 8885 9792
6th Prize Rs.50/-
0053 1775 3304 4592 6283 7806 8979
0371 1777 3358 4798 6322 8179 9133
0448 2091 3594 4836 6500 8181 9289
0557 2097 3612 4970 6524 8367 9355
0575 2166 3635 5153 6788 8515 9443
0576 2179 3673 5203 6851 8529 9471
0891 2216 3742 5308 7090 8538 9621
0945 2705 3809 5643 7124 8639 9668
0954 2752 3832 5670 7144 8658 9675
0987 2842 3904 5990 7174 8666 9740
0996 2972 4163 6000 7442 8681
1069 2998 4230 6126 7552 8780
1548 3011 4250 6138 7706 8819
1615 3016 4397 6150 7766 8848
1662 3171 4479 6274 7795 8934

DAY - DEAR SERIES Dr No:223
1st Prize Rs.100000/- 246547
2nd Prize Rs.7000/- 95632
3rd Prize Rs.3500/-
00758 11638 19658 25043 29758
38623 66916 77270 81910 94766
4th Prize Rs.200/-
0501 0984 1783 2617 2693 5531 6074
7288 7994 8468
5th Prize Rs.100/-
0039 0151 0479 1579 1940 2320 3299
4385 5981 7257
6th Prize Rs.50/-
0014 1882 3101 4784 5983 7938 9157
0230 1963 3138 4866 6198 8011 9184
0253 2056 3174 4926 6255 8093 9429
0330 2078 3255 5266 6521 8125 9436
0392 2116 3311 5314 6534 8268 9447
0594 2168 3432 5338 6968 8402 9462
0724 2314 3516 5395 7029 8607 9548
0825 2411 3687 5449 7298 8634 9648
1107 2416 3798 5490 7386 8668 9837
1110 2550 4363 5496 7477 8783 9861
1363 2626 4438 5518 7653 8852
1623 2713 4447 5560 7704 8870
1666 2855 4535 5629 7784 8936
1716 2891 4601 5751 7875 9060
1852 3085 4626 5849 7920 9098

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:28/01/24

DAY - THANGAM SERIES Dr No:223
1st Prize Rs.100000/- 316145
2nd Prize Rs.7000/- 55183
3rd Prize Rs.3500/-
06703 09201 13980 34108 46504
49134 59754 66603 66711 94710
4th Prize Rs.200/-
2161 4146 4207 4581 4801 6292 6790
8484 8815 9219
5th Prize Rs.100/-
0213 1673 1732 2044 2717 2977 3297
3590 7805 8256
6th Prize Rs.50/-
0254 1526 2826 5095 6569 7752 9346
0340 1588 2935 5304 6615 7756 9358
0625 1623 3034 5375 6716 7828 9427
0799 1629 3411 5428 6827 7829 9565
0896 1717 3810 5479 6838 7912 9639
0904 1720 3845 5539 6852 8069 9708
0975 1944 4034 5540 6967 8439 9732
0998 1948 4111 5640 7022 8603 9756
1169 2223 4124 5692 7037 8742 9838
1291 2498 4297 5723 7123 8856 9924
1356 2589 4365 5834 7152 8884
1382 2612 4606 5842 7218 8899
1426 2686 4612 6296 7278 9165
1504 2774 4651 6421 7490 9232
1522 2792 5029 6517 7620 9297

DAY - VAIRAM SERIES Dr No:82
1st Prize Rs.50000/- 598526
2nd Prize Rs.7000/- 03760
3rd Prize Rs.3500/-
29982 41916 45567 53298 65612
70627 78796 82887 86368 99337
4th Prize Rs.200/-
0135 1842 2384 2502 4261 6558 8221
8789 9035 9666
5th Prize Rs.100/-
0727 0749 0751 1021 1175 4375 6691
7597 8627 9291
6th Prize Rs.50/-
0030 1589 3203 4555 6256 7519 8899
0031 1598 3237 4666 6436 7525 8995
0241 1697 3253 4890 6513 7572 9188
0268 1785 3335 5020 6545 7895 9226
0393 1969 3388 5225 6633 7991 9342
0552 2093 3403 5255 6796 8038 9349
0617 2352 3735 5570 6853 8115 9530
0742 2364 3796 5693 6979 8321 9663
0783 2584 3820 5698 7041 8333 9918
0831 2815 3896 5700 7226 8378 9987
1110 2867 3903 5768 7258 8632
1254 2933 4025 6075 7339 8633
1392 3047 4331 6113 7362 8681
1409 3056 4369 6116 7504 8839
1519 3067 4374 6201 7506 8853

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:28/01/24

DAY - NALLANERAM SERIES Dr No:223
1st Prize Rs.50000/- 816162
2nd Prize Rs.7000/- 58335
3rd Prize Rs.3500/-
00560 01649 11080 12082 18764
35866 52567 57336 61086 65558
4th Prize Rs.200/-
2021 3019 3079 3641 3961 4859 6623
7574 7719 9745
5th Prize Rs.100/-
0402 1227 3093 3238 4072 6250 7328
7792 7924 9394
6th Prize Rs.50/-
0035 1184 2634 4174 5231 6647 8712
0177 1450 2637 4225 5308 6849 8791
0194 1474 2657 4237 5540 6864 8836
0289 1626 2716 4319 5549 6874 8865
0399 1882 2915 4397 5626 7230 8905
0413 1912 2963 4537 5690 7337 9093
0492 1938 3015 4552 5786 7716 9229
0521 2040 3067 4558 5937 7753 9436
0533 2069 3139 4570 5940 7943 9492
0563 2155 3275 4624 5970 7975 9943
0594 2254 3350 4742 6067 8210
0775 2373 3537 4795 6157 8217
0826 2436 3839 5034 6261 8277
0930 2509 3972 5081 6314 8303
1077 2518 4030 5119 6481 8548

DAY - MANI SERIES Dr No:82
1st Prize Rs.50000/- 657498
2nd Prize Rs.7000/- 99939
3rd Prize Rs.3500/-
21964 22190 32020 37306 45715
64331 65918 70098 70431 99917
4th Prize Rs.200/-
0832 3181 3771 3796 5523 6277 7576
7986 8134 9752
5th Prize Rs.100/-
1854 2147 2677 3639 3917 4538 4678
5698 6049 6075
6th Prize Rs.50/-
0007 1224 2476 4056 6195 7388 8956
0114 1242 2524 4440 6285 7418 9047
0207 1250 2638 4531 6313 7597 9155
0522 1309 2653 4577 6349 7650 9202
0567 1438 2833 4618 6461 7832 9300
0580 1444 2910 4764 6496 7870 9390
0619 1463 2959 4769 6622 8072 9397
0663 1464 2974 4783 6844 8192 9556
0694 1664 3003 4845 6860 8249 9664
0779 1829 3073 4878 6915 8301 9766
0879 1930 3101 5263 6965 8322
0882 2032 3291 5299 7021 8368
0995 2099 3382 5307 7167 8469
1022 2274 3885 5681 7260 8560
1039 2431 3935 5896 7266 8908

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:28/01/24

DAY - KUMARAN SERIES Dr No:223
1st Prize Rs.50000/- 936595
2nd Prize Rs.7000/- 49799
3rd Prize Rs.3500/-
00254 06529 10785 14955 25835
44842 46103 52356 60997 86265
4th Prize Rs.200/-
0288 0390 0592 2403 4426 5700 5929
7241 7414 7843
5th Prize Rs.100/-
1330 2653 2974 3227 4883 5376 7540
7563 7780 9529
6th Prize Rs.50/-
0052 1596 3201 4911 6223 7638 9175
0459 1701 3330 5453 6319 7650 9231
0687 1810 3343 5651 6423 7847 9282
0700 1845 3643 5699 6516 8057 9456
0722 1861 3673 5746 6558 8197 9577
0845 1900 3845 5792 6605 8218 9615
0941 1924 3854 5799 6671 8442 9667
1252 2019 4109 5829 6801 8443 9675
1340 2118 4162 5963 6890 8485 9885
1370 2220 4339 5967 6965 8576 9916
1407 2515 4464 5977 6975 8695
1420 2697 4556 6053 7291 8830
1426 2723 4688 6092 7343 8868
1478 2996 4819 6154 7344 8950
1500 3164 4896 6221 7495 9012

DAY - VISHNU SERIES Dr No:223
1st Prize Rs.50000/- 937993
2nd Prize Rs.7000/- 63899
3rd Prize Rs.3500/-
14359 22834 47366 48587 53055
53386 53473 64935 72630 91401
4th Prize Rs.200/-
0445 1518 2747 4191 4674 4860 5858
7888 9706 9990
5th Prize Rs.100/-
1322 2140 2552 3146 4607 6080 6315
7432 9113 9375
6th Prize Rs.50/-
0123 1501 3536 5076 6428 7820 8999
0152 1808 3545 5190 6560 7894 9085
0465 2149 3724 5228 6606 8044 9270
0526 2172 3956 5395 6846 8111 9277
0697 2394 4000 5614 6939 8134 9284
0770 2417 4030 5671 6986 8145 9500
0808 2565 4037 5685 7003 8414 9555
0980 2669 4054 5770 7148 8440 9642
1047 2829 4203 5791 7270 8507 9754
1155 2939 4318 5890 7295 8526 9911
1225 3229 4668 5955 7312 8571
1241 3273 4778 6075 7354 8655
1281 3286 4788 6143 7447 8792
1338 3290 4894 6167 7687 8862
1420 3347 5035 6348 7739 8903

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:28/01/24

SWARNALAXMI SERIES Dr No:223
1st Prize Rs.50000/- 824881
2nd Prize Rs.7000/- 46699
3rd Prize Rs.3500/-
13673 24250 35527 46180 57355
68278 79361 81127 81956 92428
4th Prize Rs.200/-
0322 2712 3246 3384 3684 3790 4847
5965 8559 8995
5th Prize Rs.100/-
0645 1039 2004 2801 3157 6306 6396
8434 8977 9689
6th Prize Rs.50/-
0079 1324 2843 4222 5491 7241 9125
0266 1393 2964 4242 5546 7509 9296
0401 1445 3045 4274 5624 7666 9544
0448 1483 3573 4385 5628 7711 9592
0537 1566 3619 4518 5713 7786 9619
0546 1617 3741 4576 5714 7841 9817
0633 1683 3743 4622 5776 7847 9856
0768 1702 3875 4695 6079 7872 9884
0874 1765 3945 4807 6081 8180 9902
0964 1962 4064 4960 6213 8208 9917
0986 2143 4086 5087 6232 8294
0991 2451 4094 5147 6514 8371
1065 2511 4154 5320 6534 8605
1217 2535 4220 5362 7070 8658
1241 2733 4221 5440 7204 9058

DAY - LION SERIES Dr No:82
1st Prize Rs.50000/- 612865
2nd Prize Rs.7000/- 45564
3rd Prize Rs.3500/-
12667 23599 34172 34931 45951
56579 67497 78688 89209 91276
4th Prize Rs.200/-
0242 1972 3496 3840 5192 6092 7750
8163 9247 9471
5th Prize Rs.100/-
1277 2236 2934 3306 4074 4160 6066
7460 7626 8915
6th Prize Rs.50/-
0036 2024 3108 5031 6283 7790 9012
0237 2115 3184 5137 6322 7916 9153
0320 2171 3334 5191 6527 7964 9348
0769 2322 3762 5213 6633 8086 9362
0789 2405 3857 5329 6639 8123 9375
1048 2453 3972 5477 6666 8180 9479
1131 2486 4051 5532 6847 8257 9483
1181 2509 4076 5553 7075 8435 9644
1226 2526 4166 5631 7213 8544 9790
1533 2536 4256 5669 7275 8616 9943
1578 2562 4322 5708 7326 8625
1597 2668 4329 5757 7440 8669
1662 2742 4559 6078 7500 8723
1753 2815 4793 6126 7633 8733
1908 2984 4806 6214 7713 8935

# తెలుగు రాష్ట్రాలు ఎండుతున్నాయ్!

ఆంధ్రప్రదేశ్ నగరాలు,పట్టణాలు,పల్లెలతో పాటు తెలంగాణ రాజధాని హైదరాబాద్, ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి,నల్లగొండ,ఖమ్మంజిలల్లాల ప్రజలు తాగునీటికి సాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కృష్ణాజలాలే ఈ ప్రాంతాలకు జీవనాధారం నైరుతి రుతుపవన కాలంలో ఆశించిన వర్షం కురియలేదు. కృష్ణాబెసిన్‌లో ఈ సంవత్సరం 28 వర్షపు రోజులు మాత్రమే నమోదైనాయి. ఆగస్టు,సెప్టెంబర్ మాసంలో వరుసగా మూడు సార్లు డ్రైస్పెల్ రావడంతో కృష్ణానది పై నిర్మించిన ప్రాజెక్టుల్లోకి లాల్ బహుద్దూర్ శాస్త్రీ ఆలమట్టి ప్రాజెక్టు నారాయణపూర్ ప్రాజెక్టు రిజర్వాయర్ దాటుకొని నీరు శ్రీశైలం, నాగార్జునసాగర్‌కు అరకొరగానే వచ్చిచేరింది.నైరుతి రుతుపవనాలు ఆశించిన రీతిలో వర్షిస్తే శ్రీశైలం ప్రాజెక్టుకు సాధారణంగా వర్షాకాలంలో 800 టిఎంసిలకు పైగా వరద రావడం రివాజు కానీ గత నాలుగైదేళ్ళుగా వర్షాలు సరిగా పడటంలేదు. ఫలితంగా 143 టిఎంసిలు శ్రీశైలంకు,50 టిఎంసిలు నాగార్జునసాగర్‌కు నీటి వరద జూరాలను దాటుకొని వచ్చింది.దీనితో ఈ ప్రాజెక్టుల నుంచి ఖరీఫ్ సీజన్‌లో కూడా పంటలకు నీరు విడుదల చేయని పరిస్థితి ఉభయరాష్ట్రాలో నెలకొంది.ఎన్ఎస్‌పి, శ్రీశైలంలో ఉన్న కొద్దిపాటి నీటిని తాగునీటి అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని గత సంవత్సరం అక్టోబర్ రెండోవారం ప్రథమార్థంలో జరిగిన కృష్ణా నది యాజమాన్య బోర్డు నిర్ణయించింది. అంతేకాదు ఇరు రాష్ట్రాలకు తాగునీటి వాటాను కూడా లెక్కలు వేసి తెలంగాణకు 35టిఎంసిలు, ఆంధ్రప్రదేశ్‌కు45 టిఎంసిలు వాడుకోవాలని నీటి పంపిణీ చేశారు. రెండు రాష్ట్రాల వినియోగం పోను ప్రస్తుతం ఏపికి 20 టిఎంసిలు, తెలంగాణకు8 టిఎంసిలు మాత్రేమ నీటినిల్వ ఉన్నాయి.శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నీటిని ఎల్లూరు జలాశయంలోకి ఎత్తిపోస్తేనే మిషన్‌భగీరథ ద్వారా మహబూబ్‌నగర్,రంగారెడ్డిజిలల్లాలకు నీటిని సరఫరాచేయడం సాధ్యం కావడంలేదు. కృష్ణాయాజమాన్య బోర్డు కేటాయించిన 35 టిఎంసిల నీటి వాటా మరో రెండు నెలలవరకు తెలంగాణ తాగునీటి అవసరాలు తీర్చగలదు. ఆ తదనంతరం ఇకముందు ముందు ఎన్ఎస్‌పి వద్ద భారీ పంపులు పెట్టి డెడ్‌స్టోరేజి నుంచి నీటిని తోడుకోవాల్సినపరిస్థితి తలెత్తే అవకాశాలు కనిపిస్తున్నాయి. హైదరాబాద్‌కు రోజుకు 650 మిలియన్ గ్యాలెన్‌ల నీరుఅవసరం. అందులో కృష్ణాయేతర జలాలు 55శాతం హైదరాబాద్ నగర నీటిఅవసరాలు తీర్చుతున్నాయి. కృష్ణనది పరివాహక ప్రాంతంలోనే కాదు గోదావరి పరివాహక ప్రాంతంలో కూడా దాళ్వాకు నీటిసరఫరా చేయకపోయినా మే నెలలో తాగునీటికి కటకట ఏర్పడే ప్రమాదం పొంచి ఉంది. సామర్లకోట, పెద్దాపురం, కాకినాడ పట్టణాలకు తాగునీటిని అందించే సాంబమూర్తి జలాశయంకు నీటి కటకట ఏర్పడే అవకాశం ఉంది. అంతేకాదు పిబిసి ఆయకట్టు లో పంటలు వేసుకోని పరిస్థితి ఉంది. కృష్ణా నది జలాశాలయాలు కర్నాటక దాదాపు గత సంవత్సరంతో పోల్చితే అతి తక్కువ నీటినిల్వతో ఉన్నాయి. లాల్ బహుద్దూర్ శాస్త్రీ ఆలమట్టి ప్రాజెక్టులో గత యేడాది జనవరి 28న 81.68 టిఎంసిసిల నీరు ఉంటే ఈ యేడాది 53.70 టిఎంసిల నీరు మాత్రమే ఉంది. దీని గరిష్ట నీటి సామర్థ్యం 129.72 టిఎంసిలు, నారాయణపూర్ రిజర్వాయర్ గరిష్ట నీటి సామర్థ్యం 37.64 టిఎంసిలు కాగా గత ఏడాది కంటే 9.38 టిఎంసిల నీరు తక్కువగా ఉంది. ప్రస్తుతం నారాయణపూర్ రిజర్వాయర్‌లో 23.40టిఎంసిల నీరు ఉంది. తెలంగాణలోని జురాలలో 9.66 టిఎంసిల గరిష్ట నీటి సామర్థ్యం కాగా ప్రస్తుతం అందులో 5.41టిఎంసిల నీరు మాత్రమే ఉంది. గత ఏడాది జనవరి28న 7.21 టిఎంసిల నీరు ప్రాజెక్టులో ఉండేది. 1.80టిఎంసిల నీరు గత ఏడాది కంటే తక్కువ ఉందని ప్రాజెక్టు నీటి నిల్వల గణాంకాలు తెలుపుతున్నాయి. శ్రీశైలంలో 215టిఎంసిల గరిష్ఠ నీటి సామర్థ్యం కాగా అందులో 43.14 టిఎంసిల నీరు ఉంది. గత ఏడాది 64.16టిఎంసిలనీరు అందులో నిల్వ ఉండేది. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో 312 టిఎంసిల గరిష్ట నీటి సామర్థ్యంకు గాను 149.64 టిఎంసిలు నీరు అందులో నిల్వ ఉంది. ఎన్ఎస్‌పిలో 253.56 టిఎంసి లు గత ఏడాది నిల్వ ఉండేది. గోదావరిపై ఉన్న గైక్వార్డ్, ఎస్ఆర్ఎస్‌పి, మిడ్‌మానేరు ఎల్ఎండి, కడెం,శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు,గోదావరి డెల్టాలో గత ఏడాది కంటే తక్కువ నీరు ప్రాజక్టులలో ఉంది.

| ప్రాజెక్టుపేరు | పూర్తిస్థాయి నీటి మట్టం (టిఎంసి) | నిల్వ (టిఎంసి) 28 జనవరి 2024 | గత ఏడాదినిల్వ 28 జనవరి2023 |
|---|---|---|---|
| ఆలమట్టి | 129.72 | 53.72 | 81.68 |
| నారాయణపూర్ | 37.64 | 23.40 | 32.78 |
| ఉజ్జయిని | 117.24 | 61.60 | 112.79 |
| జూరాల | 09.66 | 05.41 | 07.21 |
| తుంగభద్ర | 105.79 | 09.86 | 54.16 |
| శ్రీశైలం | 215.81 | 43.4 | 64.16 |
| నాగార్జునసాగర్ | 312.05 | 149.64 | 253.56 |
| పులిచింతల | 45.77 | 09.95 | 41.44 |
| కృష్ణా డెల్టా | 03.02 | 02.72 | 03.01 |
| గైక్వార్డ్ | 102.73 | 56.00 | 89.14 |
| సింగూరు | 29.91 | 23.39 | 24.92 |
| నిజామ్‌సాగర్ | 17.80 | 11.94 | 12.91 |
| ఎస్ఆర్ఎస్‌పి | 90.31 | 51.32 | 63.71 |
| మిడ్‌మానేరు | 27.50 | 15.89 | 24.26 |
| లోయర్‌మానేరు | 24.07 | 16.79 | 14.63 |
| కడెం | 07.60 | 03.83 | 05.67 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 12.91 | 19.31 |
| గోదావరి డెల్టా | 02.93 | 02.83 | 02.25 |

**కర్నాటక నుంచి 10 టిఎంసిల నీటికి తెలంగాణ యత్నం**

తెలంగాణ ప్రభుత్వం కృష్ణానది బేసిన్‌లో తాగునీటి అవసరాలు తీర్చడానికి కర్నాటక ప్రభుత్వంను 10 టిఎంసి నీటిని విడుదల చేయాలని అభ్యర్థించాలని యోచిస్తున్నది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిలు కర్నాటకకు వెళ్ళిప్రతిపాదన చేసే అవకాశం ఉంది. మహబూబ్‌నగర్, రంగారెడ్డి,నల్లగొండ, ఖమ్మం ఉమ్మడి జిల్లాలతో పాటు హైదరాబాద్‌కు దాహార్తి తీర్చడానికి ఈ నీటిని ఉపయోగించుకొని వేసవి నుంచి గట్టెక్కాలని యోచిస్తున్నది.

# ప్రత్యేక బస్సుల్లో చార్జీలు వసూలు చేద్దాం

## డిప్యూటీ సిఎంకు టిఎస్ఆర్టీసి అధికారుల ప్రతిపాదన

### తోసిపుచ్చిన భట్టి, ఉచిత ప్రయాణం కల్పించాల్సిందేనని స్పష్టీకరణ

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విధంగా తెలంగాణలో టీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తోంది. కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఒకటైన ఉచిత ప్రయాణం పథకాన్ని తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే అమలు చేస్తోంది. ఈ అవకాశాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ రోజూ 26 లక్షల మందికిపైగా మహిళలు విని యోగించుకుంటున్నారని టీఎస్ఆర్టీసీ అధికారులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం మహిళలకు గ్రామీణ ప్రాంతాల్లో ఎక్స్‌ప్రెస్‌తో పాటు పల్లె వెలుగు బస్సుల్లో, నగరం విషయానికి వస్తే ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం అవకాశం కల్పిస్తోంది. ఇదిలా ఉండగా, ఇటీవల సంక్రాంతి పండుగ సందర్భంగా టీఎస్ఆర్టీసీ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 4000 కు పైగా ప్రత్యేక బస్సులను నడిపింది. అయితే, మహిళలకు ఈ ప్రత్యేక బస్సుల్లో కూడా ఉచిత ప్రయాణం కల్పించారు. ఈ విషయంపై ప్రభుత్వం మరో ఆలోచన లేకుండా మహిళలకు పండుగలకు రానుపోను ఉచితంగానే ప్రయాణం చేసే అవకాశం కల్పించింది. అయితే, ఎలాగూ ఉచిత ప్రయాణమే కదా అని మహిళలు సుదూర ప్రాంతాలకు కూడా ప్రయాణం సాగిస్తున్న విషయం టీఎస్ఆర్టీసీ అధికారుల దృష్టికి వచ్చింది. దీనికి తోడు కొద్దిపాటి దూరానికే ఎక్స్‌ప్రెస్ బస్సులను సైతం వినియోగిస్తున్నట్లు అధికారులకు కండక్టర్లు, డ్రైవర్లు తెలిపారు. దీంతో ఆర్టీసీ ఉన్నతాధికారులు ఎక్కువ దూరం ప్రయాణించే సందర్భంలో మాత్రమే ఎక్స్‌ప్రెస్ బస్సులను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. తాజాగా, రవాణా శాఖ బడ్జెట్‌పై చర్చించడానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ఆర్టీసీ ఉన్నతా ధికారులతో భేటీ అయ్యారు. అలాగే, మేడారం జాతరకు ప్రత్యేక బస్సులు నడిపే విషయంపై సైతం చర్చించారు. అయితే, ప్రత్యేక బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం తొలగించి చార్జీలు వసూలు చేయడం వల్ల భారీగా ఆదాయం సమకూరుతుందనీ, దీంతోపాటు ప్రభుత్వంపై కూడా కొంతభారం తగ్గుతుందని ఆర్టీసీ అధికారులు ప్రతిపాదించినట్లు సమాచారం. అయితే, డిప్యూటీ సిఎం భట్టి ఈ ప్రతిపాదనను తోసిపుచ్చి నట్లు సమాచారం. ఏ జాతరకైనా మహిళల నుంచి చార్జీలు వసూలు చేయవద్దనీ, సంబంధిత మొత్తాన్ని ప్రభు త్వమే భరిస్తుందనీ, ఎప్పటిలాగే ఆర్టీసీకి ఆదాయాన్ని సమకూరుస్తుందని స్పష్టం చేసినట్లు తెలిసింది.

# ప్రైవేటు గ'లీజు'కు మెట్రో భూములు!

## సర్కారీ భూములు ధారాదత్తం

## అత్యంత గోప్యంగా జరిగిన వ్యవహారం

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** ప్రజారవాణాను మరింత ప్రజలకు చేరువచేసే లక్ష్యంతో సుమారు రెండు దశాబ్దాలుగా కొనసాగిస్తున్న మెట్రో రైల్ ప్రజలకు అనువైన సేవలు అందించే ప్రయత్నాలు చేస్తున్నా సంస్థకు ప్రభుత్వం కేటాయించిన భూములు మాత్రం లీజుల పేరుతో చేతులు మారుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకు కారణాలు కూడా అనేకం లేకపోలేదు. కొవిడ్‌కాలంలో తమకు విపరీత నష్టాలు వచ్చాయని, ప్రభుత్వం చెప్పినట్లుగా బ్రేక్ఈవన్ చేరేందుకు సైతం తమకు నష్టాలు కీలకంగా మారాయని చెప్పుతున్న మాతృసంస్థ ఎల్అండ్‌టి మెట్రోకు రాయదుర్గం మెట్రోవద్ద కేటాయించిన 15 ఎకరాలను అత్యంత గోప్యంగా లీజు కిచ్చేసింది. మెట్రో రైల్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నపుడు ఈ భూమిని కూడా కేటాయించింది. మొత్తం 15 ఎకరాలు భవిష్యత్ అవసరాల కోసం అని కేటాయించిన ఈ భూమిలో తొమ్మిది ఎకరాల్లోనే 200 కోట్లు వెచ్చించి ఎల్అండ్‌టీ అధికారులు ఒకభవనం నిర్మించారు. తమకు బ్రేక్ఈవెన్ రాలేదని, ఈ నేపథ్యంలో రాబడులు పెంచుకునేందుకు, వనరులు సమకూర్చుకునేందుకు 15 ఎకరాల భూమిని, భవనాన్ని లీజుకు ఇచ్చేందుకు గత ఏడాదే ఎల్అండ్‌టి నిర్ణయించినట్లు తెలిపింది. ఇందుకోసం రహేజా, బ్రూక్‌ఫీల్డ్ సంస్థలతో ఎల్అండ్‌టీ అధికారులు సంప్రదింపులు జరిపారు. చర్చల ఫలితంగానే ఇటీవలే 1500 కోట్ల విలువైన భూమి, భవనాన్ని రాఫర్టీ సంస్థకు అప్పగించారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాఫర్టీ సంస్థలో రహేజా,



బ్రూక్‌ఫీల్డ్ కంపెనీలు భాగస్వాములుగా ఉన్నాయి. ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా ఎల్అండ్‌టి సంస్థ 66 ఏళ్లవరకూ స్థలాన్ని అభివృద్ధిచేసుకోవచ్చు. సబ్ లీజులు ఇచ్చి ఆదాయవనరులు సమకూర్చుకునే వెసులుబాటు కల్పించింది. ఇప్పటికే ఈ భూములపై ప్రభుత్వం నుంచి పొందిన లీజుల గడువు సుమారు 15 ఏళ్లు పూర్తయింది. ఈ ఒప్పందం ప్రకారం ఇపుడు రాఫర్టీ సంస్థ పరిధిలోనే ఈ స్థలం ఉన్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి ప్రజారవాణా అభివృద్ధి కోసం మెట్రో రైల్ ప్రతిపాదనలు సిద్ధం చేసిన రాష్ట్రప్రభుత్వం ఎల్అండ్‌టి మధ్య ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఇందుకు గాను మెట్రోరైల్ ప్రత్యేక సంస్థ కూడా ఏర్పాటయింది. నగరంలోని ముఖ్యకూడళ్లలో సంస్థకు భూములు కేటాయించింది. వీటిలో మెట్రోరైల్‌కు అవసరమైన భవనాలు, ఇతరత్రా అన్ని స్టేషన్లు ఇతర అన్ని వనరులను ఏర్పాటు చేసుకుంది. పనిలోపనిగా కొన్ని వ్యాపార అవసరాలకోసం కాంప్లెక్స్‌లు కట్టి లీజులకు కూడా ఇచ్చింది. సబ్‌లీజులకు ఇచ్చే అవకాశం ఉందా? అన్నదానిపై స్పష్టత లేదు. కొవిడ్‌మహమ్మారి తెచ్చిన కష్టనష్టాలు కొన్ని సంస్థలకు అమృతభాండంగా మారాయి. ప్రభుత్వాల నుంచి రాయితీలు, అనుమతులు పొంది ఇష్టానుసారంగా ఖర్చుచేసాయి. వనరులు పెంచుకున్నాయి. కానీ ప్రభుత్వ బొక్కసానికి మాత్రం చిల్లుపెట్టాయి. ఎటొచ్చీ రాయదుర్గం భూమి విక్రయం జరిగిందా లేక 45 ఏళ్లకు లీజుకు ఇచ్చిందా? అన్నదానిపై అటు సంస్థనుంచి కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి కానీ స్పందన లేదు. సరికదా స్పష్టత కూడా లేదు. ప్రజారవాణాను మెరుగుపరిచామన్న సాకు మాటున ఈ వ్యవహారాన్ని గుట్టుగా చక్కబెట్టేసి నట్లు తెలుస్తోంది. రాఫర్టీ డెవలప్‌మెంట్ సంస్థకు విక్రయించినట్లు సంస్థ లీగల్‌హెడ్ కంపెనీ కార్యదర్శి చంద్రచూడ్ డి పాలివాల్ స్టాక్ ఎక్చేం జికి తెలియజేసారంటే ఈ భూమిని ఎల్అండ్‌టీ సంస్థ లీజుకిచ్చిందనే విశ్వసించాలి. సుమారు 1500 కోట్ల విలువైన ఈభూమిని ఇలా ఆయా చితంగా ధారాదత్తం చేసేందుకు ఎల్అండ్‌టీ వద్ద ఉన్న రికార్డులను కూడా దర్యాప్తుసంస్థలు పరి శీలిం చాల్సిందే. మరోవైపు నాగోల్‌లోని విలువైన భూమిని ఒక కార్పొరేట్ విద్యాసంస్థ, ఒక బహుళ నిర్మాణ సంస్థలకు సబ్ లీజుకు ఇవ్వడం గమనార్హం. లీజుకు తీసుకున్న స్థలంలో బహుళ అంతస్తులు నిర్మించి కొనుగోలుదారులకు విక్రయి స్తే.. లీజు గడువు తర్వాత తిరిగి ఆ భూములను స్వాధీనం చేసుకోవడం సాధ్యమవు తుందా?అనేవి అనుమానించాల్సి వస్తోంది. ప్రభుత్వంల్లోని పెద్దల హస్తం ఉందా అన్నది కూడా పరిశీలించాల్సిన అవసరం ఎంతోంది. ఏది ఏమైనా ప్రభుత్వ ప్రమేయం లేకుండా భారీ మొత్తం విలువైన భూములు ఇలా ఏకపక్షంగా ధారాదత్తం చేశారు? కానీ ఎల్అండ్‌టి పరంగా ఆవేమీ పట్టిం చుకో లేదన్నదే ఇపుడు జవాబుల్లేని ప్రశ్నలుగా మిగులుతున్నాయి. రాష్ట్రప్రభుత్వం ఎంతో దర్జాగా జరిగిన ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తును జరిపించక పోతే ఇలాంటి విలువైన ప్రభుత్వ భూము లు ఇలా ఎవరికిష్టం వచ్చినట్లు వారు ధారా దత్తం చేసేందుకు కూడా వెనుకాడరన్నది తెలుస్తోంది.

## ప్రజాభవన్ వద్ద కారు ప్రమాదం..

# మాజీ ఎమ్మెల్యే షకీల్ దుబాయ్ పరారుకు సహకారం

### బోధన్ ఇన్‌స్పెక్టర్ ప్రేంకుమార్‌సహా ఎమ్మెల్యే అనుచరుడి అరెస్టు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ప్రజా భవన్ వద్ద జరిగిన కారు ప్రమాదం కేసులో మరో ట్విస్ట్. ఈ కేసులో నిందితుడుగా వున్న బోధన్ మాజీ ఎంఎల్ఎ షకీల్ కోసం ఓవైపు పోలీసులు లుకవుట్ నోటీసులు జారీచేసి గాలింపు జరుపుతుండగానే ఆయన దుబాయ్‌కు పారిపోయేందుకు సహకరించారన్న ఆరోపణలపై నిజామాబాద్ జిల్లా బోధన్ ఇన్‌స్పెక్టర్ ప్రేం కుమార్‌తో పాటు షకీల్ అనుచరుడు అబ్దుల్ వాసెను పంజాగుట్ట పోలీసులు ఆదివారం నాడు అరెస్టు చేశారు. గత డిసెంబర్ నెల 23వ తేదీన ప్రజా భవన్ వద్ద అర్ధరాత్రి సమయంలో ఎంఎల్ఎ షకీల్ కొడుకు సాహిల్ తన అనుచరులతో తప్పతాగి కారులో వేగంగా వస్తూ అక్కడి బారికేడ్లను ఢీకొట్టి వాటిని ధ్వంసం చేయడం తెలిసిందే. ప్రమాదం జరిగిన వెంటనే పంజాగుట్ట పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని సాహిల్‌తో పాటు కారులో వున్న వా రిని స్టేషన్‌కు తరలించిన తరువాత కారును నడిపిన సాహిల్‌కు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు నిర్వహించేందుకు ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌కు పంపగా అక్కడి నుంచి సాహిల్ పారిపోయి తనకు బదులు తన డ్రైవర్‌ను పంపి తానే కారును నడిపినట్లు అబద్ధం ఆడించడం విదితమే. ఈ కేసులో సాహిల్‌కు బదులు అతని డ్రైవర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అయితే ఈ వ్యవహారం అంతా అక్కడి సిసి టివిల్లో నమోదవడంతో ఇదికాస్త సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఈ ఘటనను కొత్వాల్ శ్రీనివాస్ రె డ్డి తీవ్రంగా పరిగణించి పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ దుర్గారావును సస్పెండ్ చేసి ఎస్ఐ. హెడ్ కానిస్టేబుల్‌కు తాఖీదులు జారీ చేశారు. దీని తరువాత ఈ కేసులో సాహిల్‌ను ఎ1గా చేర్చగా ఈలోపే సాహిల్ దుబాయ్‌కు పారిపోయాడు. అతని కోసం గాలించిన పోలీసులు దుబాయ్‌కు ఉడాయించినట్లు తెలుసుకుని లుక్అవుట్ నోటీసులు జారీ చే శారు. అయితే గత నెల 24వ తేదీన దుబాయ్ పారిపోయిన సాహిల్ తిరిగి రాకపోవడంతో అతనిపై లుకవుట్ నోటీసులు జారీ చేశారు. దీని తరువాత సాహిల్ పై న మోదైన కేసులో పోలీసులు అరెస్టు చేయకుండా చూడాలని షకీల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసి, తన కుమారుడికి ముందస్తు బెయిల్ పొందారు. దీనిపై కోర్టులో ఓ వైపు విచారణ సాగుతుండగానే మాజీ ఎంఎల్ఎ షకీల్‌పై పంజాగుట్ట పోలీసులు ఈ నెల 16వ తేదీన కేసు నమోదు చేశారు. తన కుమారుడిపై నమోదైన కేసులో పోలీ సులను మభ్య పెట్టినందుకు షకీల్‌పై కేసు నమోదయ్యింది. అయితే షకీల్ ఆచూకీ తెలియక పోవడంతో ఆయనపైనా లుకవుట్ నోటీసులు జారీ చేసి గాలింపు చేబట్టగా ఆయన కూడా దుబాయ్ ఉడాయించినట్లు తేలింది. షకీల్ దుబాయ్ పారిపోవడం వెనుక వున్న మతలబుపై పంజాగుట్ట పోలీసులు లోతుగా విచారించగా నిజామాబాద్ జిల్లా బోధన్ ఇన్‌స్పెక్టర్ ప్రేం కుమార్ సహకారం వుందని తేలింది. సాహిల్ కారును ఢీకొన్న తరువాత చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో అప్పటి పంజాగుట్ట ఇ న్‌స్పెక్టర్ దుర్గారావుతో బోధన్ ఇన్‌స్పెక్టర్ ప్రేం కుమార్ అనేకమార్లు ఫోన్‌లో మాట్లాడి షకీల్, అతని కుమారుడు సాహిలను ఈ కేసు నుంచి తప్పించేలా రాయబారం నడిపినట్లు తేలింది. ఇదే సమయంలో సాహిల్‌పై మొదట కేసు నమోదు చేయకుండా చూడడం, అనంతరం అతను దుబాయ్ పారిపోయేలా వ్యవహరించడం జరిగాయని తేలింది. బోధన్ ఇన్‌స్పెక్టర్ ప్రేం కుమార్‌ను షకీల్ అనుచరుడు అబ్దుల్ వాసెను ఆదివారం పంజాగుట్ట పోలీసులు బోధన్ వెళ్లి అరెస్టు చేశారు. వీరిని సోమవారం రిమాండుకు తరలించనున్నారు. ఈ కేసులో నాటి పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ దుర్గారావు, బోధన్ ఇన్‌స్పెక్టర్ ప్రేం కుమార్‌ల మధ్య సాగిన కాల్ డిటేల్స్‌ను ఈ కేసును విచారిస్తున్న పంజాగుట్ట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



ఆదివారం సిఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో దిల్ రాజు తదితరులు

## సిఎంను కలిసిన ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 28:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆదివారం ఆయన నివాసంలో తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ దిల్ రాజు, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ కెఎల్ దామోదర ప్రసాద్,కౌన్సిల్ సెక్రటరీ వైవీఎస్ చౌదరి కలిశారు. వీరితో పాటు తెలంగాణ స్టేట్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ సునీల్ నారాయణ,సెక్రటరీ కె.అనుపమరెడ్డి, ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ అనిల్‌కుమార్, సెక్రటరీ టిఎస్ఎన్ దొర, ప్రొడ్యూసర్స్ గిల్డ్ ప్రెసిడెంట్ పీవీ రవి కిషోర్, ట్రెజరర్ బాపినీడు, సుప్రియ కూడా కలిశారు.

# రైతుల 6.37 లక్షల ఖాతాలు బంద్

### రూ.7,050 కోట్ల వ్యవసాయ బకాయి

### నిరర్థక ఆస్తులుగా నిర్ధారణ

### జప్తుతోపాటు, రుణాల నిలిపివేస్తూ బ్యాంకుల కీలక నిర్ణయం

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** వ్యవసాయం నిమిత్తం తీసుకున్న రుణాలు చెల్లించడం లేదని తెలంగాణలోని 6.37 లక్షల మంది రైతు ఖాతాలను నిలుపుదల చేస్తూ సహకార, వాణిజ్య బ్యాంకులు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఈ రైతులందరి ఖాతాలను నిరర్ధక ఆస్తులుగా నమోదు చేశాయి. వ్యవసాయం నిమిత్తం తీసుకున్న రుణాలను దీర్ఘకాలంగా చెల్లించడం లేదనే కారణంతో ఈ ఖాతాలను నిరర్ధక ఆస్తులు (నాన్ పెర్ఫార్మింగ్ ఎసెట్స్ (ఎన్‌పిఏ))గా ప్రకటించాయి. ఈ జాబితాలోని రైతుల ఆస్తులను జప్తు చేయనున్నాయి. అంతేకాకుండా మళ్లీ కొత్తగా ఎటువంటి రుణాలు ఇవ్వడానికి అవకాశం లేకుండా చేశాయి. ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో నాన్ పెర్ఫార్మింగ్ ఎసెట్స్ అయిన రైతుల వివరాలపై బ్యాంకులు నివేదిక సమర్పించాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 75,61,395 మంది రైతులకు వివిధ బ్యాంకుల్లో ఖాతాలు ఉన్నాయి. ఇందులో గత సెప్టెంబరు నెల వరకూ 5.64 శాతం మేర 6,37,694 మంది రైతులు దీర్ఘకాలంగా రుణాలు చెల్లించకుండా పెండింగ్‌లో ఉంచేశారు. వీటిపై పలుమార్లు సంబంధిత రైతులపై వత్తిడి తెచ్చినా వారు స్పందించక పోవడంతో వీరందరిపై చర్యలు తీసుకున్నట్లు తాజాగా బ్యాంకర్లు ప్రకటించాయి. ఈ రైతుల నుండి అసలు, వడ్డీ కలిపి మొత్తంగా 7,050 కోట్ల రూపాయల మేరకు బకాయిలు రావాల్సి ఉన్నట్లు లెక్క తేల్చాయి. కాగా బ్యాంకులు తీసుకున్న ఈ నిర్ణయంతో రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతోంది. ప్రకృతి వైపరీత్యాలు, పంటల బీమా లేకపోవడం, గిట్టుబాటు ధరలు రాకపోవడం తదితర కారణాలతో పంటలు దెబ్బతిని నష్టపోయామని పలువురు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో అప్పులు తీర్చలేని పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు. దీనికి తోడు రుణ మాఫీ కాకపోవడంతోనే తాము తీసుకున్న అప్పులు పెరిగిపోయాయని పలువురు రైతులు వాపోతున్నారు. వ్యవసాయ రుణాలు మాఫీ అవుతాయని ఎదురు చూడటంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని కన్నీటి పర్యంతమవుతున్నారు. ఇప్పుడు తమ పరిస్థితి ఏమిటనేది అర్థకం కావడం లేదని అంటున్నారు.

# హైదరాబాద్, మెదక్‌లో డ్రగ్స్ కంట్రోల్ అధికారుల దాడులు

### మెడికల్ షాప్‌ల సీజ్.. రూ.1.90 లక్షల ఔషధాలు జప్తు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నకిలీ మందుల చలామణితో పాటు లైసెన్స్ లేకుండా కొనసాగుతున్న మందుల దుకాణాలపై వరుసగా దాడులు నిర్వహిస్తున్న డ్రగ్స్ కంట్రోల్ విభాగం అధికారులు హైదరాబాద్, మెదక్‌లో రెండు చోట్ల నిర్వహించిన దాడిలో లైసెన్స్ లేని రెండు మెడికల్ షాప్‌లను జప్తు చేశారు. ఈ సందర్భంగా లక్షా 90 వేల రూపాయల మందులను కూడా స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ కంట్రోల్ విభాగం ఐజి కమలాసన్‌రెడ్డి వివరాలను ఆదివారం మీడియాకు వెల్లడించారు. పాతబస్తీలోని జంగంమెట్‌లో అచ్యుత్‌రెడ్డి లైసెన్స్ లేకుండా ఓ మెడికల్ షాప్‌ను నిర్వహిస్తూ మ ందులను విక్రయించసాగాడు. ఇలా చేయడం చట్ట ప్రకారం నేరం. దీనివల్ల రోగుల ప్రాణాలకు ప్రమాదం వాటిల్లే అవకాశం వుంది. దీనిపై సమాచారం అందుకున్న డ్ర గ్స్ కంట్రోల్ విభాగం అధికారులు శని, ఆదివారాల్లో దాడులు చేసి మొత్తం లక్షా 20 వేల రూపాయల మందులను జప్తు చేయడంతోపాటు షాపును సీజ్ చేశారు. దుకాణం నిర్వాహకుడు అచ్యుత్ రెడ్డిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కాగా మరో ఘటనలో మెదక్ జిల్లా శివ ంపేట్‌లో డి.శ్రీనివాస్ అనే వ్యక్తి తనను తాను ఆర్ఎంపి వైద్యుడుగా చెప్పుకుంటూ స్థానికంగా వైద్యం చేయసాగాడు. ఇదే సమయంలో ఎలాంటి లైసెన్స్ లేకుండా మం దులు అమ్మసాగాడు. దీనిపై సమాచారం అందుకున్న డ్రగ్స్ కంట్రోల్ విభాగం అధికారులు శని, ఆదివారాల్లో దాడులుచేసి మొత్తం రూ. 70వేల మందులను జప్తు చేయడంతోపాటు షాపును సీజ్ చేశారు. దుకాణం నిర్వాహకుడు శ్రీనివాస్‌ను విచారిస్తున్నారు.

# గ్రామీణ స్థాయి రెవెన్యూ వ్యవస్థను పటిష్టం చేస్తాం

### అదే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్ష్యం

### ప్రతీ గ్రామానికో రెవెన్యూ ఉద్యోగి ఉండేలా చర్యలు

### డిప్యూటీ కలెక్టర్లు, తెలంగాణ తహాశీల్దార్ల డైరీ ఆవిష్కరణలో మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త :** సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రెవెన్యూ వ్యవస్థను గ్రామీణ స్థాయి నుంచి పటిష్టం చేయాలనేది ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గతంలో ఏ చిన్న గ్రామంలో చూసినా వీఆర్‌ఏ లేదా వీఆర్ఓ ఎవరో ఒకరు ఉండేవారన్నారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్, తెలంగాణ తహాశీల్దార్స్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, తెలంగాణ గత ప్రభుత్వం పెద్దలు చేస్తున్న తప్పులను బయటకు లీక్ చేస్తారనే ఉద్దేశ్యంతో ఆ వ్యవస్థనే భ్రష్టు పట్టించి చివరకు దానిని లేకుండా చేశారని ఆరోపించారు. రాష్ట్రంలోని ప్రతీ ఉద్యోగికి 1 తేదీ నుంచి 5 తేదీ లోగా జీతం పడేలా చూడటం ప్రభుత్వ ధ్యేయమన్నారు. స్వేచ్ఛ కావాలి, ఫ్రెండ్లీ ప్రభుత్వం కావాలని అది ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమని ఉద్యోగులంతా దీవించబట్టే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా రెవెన్యూ సెక్టార్ ఎవరో ఒక్కరో తప్పు చేస్తే తప్ప మిగతా ఉద్యోగులను ఇబ్బంది పెట్టిన సందర్భాలు లేవన్నారు. కనీసం ప్రజల సమస్యలు వినే వ్యవస్థ కూడా గ్రామీణ ప్రాంతాలలో లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా



ఉన్న రెవెన్యూ ఉద్యోగులేనన్నారు. డిప్యూటీ కలెక్టర్స్, తహాశీల్దార్స ప్రభుత్వానికి ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, సెక్రటరీజనరల్ రమేష్‌రాథోడ్, అసోసియేట్ ప్రెసి డెంట్ కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, పద్మప్రియ, తెలంగాణ తహాశీల్దార్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాములు, ప్రధాన కార్యదర్శి రమేశ్ పాక, సెక్రటరీజనరల్ చౌహాన్, పుష్యమి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# జనసంద్రంలా మేడారం

### పస్ర రహదారి నిలిపివేసిన పోలీసు అధికారులు

### తాడ్వాయి మీదుగా నాలుగు లైన్‌లలో వాహనాల పయనం

### ఎక్కడి వాహనాలు అక్కడే .. అడవిలో నిలిపివేత

### తాగునీరు లేక అడవిలో అల్లాడిన భక్తులు

### లక్షల మంది రాకతో గాలి ఆడని భక్తజన సందోహం

**మేడారం, ప్రభాతవార్త :** భక్తులు లక్షలాదిగా తరలిరావడంతో మేడారం జనసంద్రంగా మారింది. తెలంగాణ జిల్లాల్లోని ప్రాంతాల నుండి కాకుండా పొరుగున గల ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్, పొరుగు దేశాల నుండి వాహనాలలో మేడారాన్ని సందర్శించారు. హన్మకొండ నుండి బయలు దేరిన వాహనాలు రోడ్డుకు ఇరువైపులా సందు లేకుండా నాలుగు లైన్‌లలో చేరుకున్నారు. నిన్నటి వరకు పస్ర మీదుగా ప్రైవేటు వాహనాలు వెళ్ళేది. కానీ పస్ర రోడ్డు బాగా వాహనాల రద్దీ కూడుకోవడంతో ఆదివారం రోజున రోడ్డును నిలిపి వేశారు. దీంతో పస్ర మీదుగా వెళ్ళాల్సిన వాహనాలు తాడ్వాయి మీదుగా పంపించారు. రోడ్డు ప్రస్తుతం మరమ్మత్తుల్లో ఉందని భారీకేడ్లను పెట్టారు. దీంతో పస్ర రోడ్డు వాహనాలు వెళ్ళకుండా చేశారు. ప్రధాన రహదారిపై నాలుగు ప్రదేశాల్లో వాహనాలు వెళ్ళకుండా పోలీసులు కాపలా ఉన్నారు.దీంతో వాహనాలు అన్ని తాడ్వాయి మీదుగా మేడారం చేరుకున్నాయి.

**మేడారం నుండి తాడ్వాయి మధ్యలో నిలిచిన వాహనాలు**

వాహనాలు అధికంగా రావడంతో నాలుగు లైన్‌లలో పోవడం మూలంగా మేడారానికి 7కిలో మీటర్ల దూరం వరకు నిలిచాయి. శివరాంసాగర్ చెరువు మూల వద్ద పార్కింగ్ ప్రదేశాన్ని ఏర్పాటు చేశారు. వాహనాలు ఆపే ప్రదేశం నిండిపోయింది. అంతేకాకుండా రోడ్డుపై వాహనాలు నిలుపుకొని అటవిలో వంట,వార్పు చేయసాగారు. దీంతో రోడ్డుపై వాహనాలు నిలిచిపోవడంతో త్రాగునీరు లేక వేలాది మంది భక్తులు,పిల్లలు దాహంతో అలమటించారు. తాడ్వాయి సమీపంలోని సారలమ్మ గుడి వరకు వాహనాలు రోడ్డుపై నిలిచాయి.

ఊపిరి మెసల్ని విధంగా మారింది. జాతర ఇంకా 20 రోజులే మిగిలింది. ముందుగానే భక్తులు రావడం,ముందస్తు మొక్కులు ఇవ్వడమే జరుగుతుంది. గతంలోఎన్నడూ లేని విధంగా ముందస్తు మొక్కులు, ముందస్తు భక్తులు రావడం ఇదే మొదటి సారి అని అంటున్నారు.

**భారీకేడ్లు ఉన్నప్పటికీ జనసంద్రమాయే**



జంపన్న వాగు నుండి గద్దెల వరకు వాహనాలు వస్తే భక్తుల రాకను ఆటంకం ఏర్పడుతుందని భావించిన పోలీసు అధికారులు భారీ కెడ్లను ఏర్పాటు చేసి రెడ్డిగూడెం వెళ్ళే దారి నుండి గద్దెల వరకు భారీకేడ్లను ఏర్పాటు చేశారు. పోలీసులకు చెందిన ఇద్దరు అదికారులను ఏర్పాటు చేశారు. జంపన్నవాగు నుండి తప్పించుకుని వచ్చిన వాహనాలను రెడ్డిగూడెం వెళ్ళే దారికి ఎదురుగా పొలాల్లోకి పార్కింగ్‌లోకి వాహనాలను నిలుపు దల చేస్తున్నారు. ఇదిలా ఉండగా తాడ్వాయి మీదుగా ఆర్టీసీ బస్సులే కాకుండా ప్రైవేటు వాహనాలు సైతం వేలాదిగా వచ్చాయి. కామారం సమీపంలోకి రోడ్డు మీదుగా నాలుగు లైన్‌లుగా నిలిచాయి. రోడ్డంతా వాహనాలతోనే ట్రాఫిక్ జాం అయ్యింది.

**చేతులెత్తేసిన పోలీసులు**

పస్ర నుండి వాహనాలు వెళ్ళే రోడ్డును ఈ ఆదివారం మూసివేశారు. దీంతో వేలాది వాహనాలు, కార్లు, మినీ బస్సులు, పెద్ద బస్సులు అన్నింటిని తాడ్వాయికి మళ్ళించారు. దీంతో వాహనాల రద్దీ పెరిగింది. పోలీసులు కూడా ఏమీ చేయలేక చేతులెత్తేశారు. జాతర ఇంకా 20 రోజులే మిగిలింది. ముందస్తుగా లక్షలాది మంది భక్తులు తరలివస్తున్నారు. నిత్యం పోలీసు బలగాలు అవసరం అవుతాయని భావిస్తున్నారు. బుధ, గురు రోజుల్లోనే కాకుండా ఆదివారం లక్షల్లోరావడాన్ని బట్టి చూస్తే భారికేడ్లను ఇంకా పెంచే అవకాశం ఉందంటున్నారు. భక్తుల వాహనాలన్ని ఆ పార్కింగ్ స్థలంలోకి పంపిస్తున్నారు. జనసంద్రాన్ని చూసిన పోలీసు అధికారులు ఏమీ చేయలేక చేతులెత్తేశారని, ఆరోపణలువస్తున్నాయి.

**ముందస్తు భక్తులు, ముందస్తు మొక్కులు**

ఈసారి మేడారం జనసంద్రంగా మారడంతో ముందుగానే కిటకిటలాడుతున్నాయి. గతంలో మండమెలిగే పండుగ వారం రోజులుండనగా.. జనం పెరిగేది. కానీ ఈసారి సెలవులు అధికంగా రావడంతో పట్టణాలు, నగరాల నుండి వ్యాపారస్తులు, విదేశీ పర్యాటకులు ముందుగానే మేడారాన్ని సందర్శిస్తున్నారు. దీంతో ఈసారి నెలరోజుల ముందుగానే మేడారం గద్దెల ప్రాంతమే కాకుండా పరిసరప్రాంతాలు కూడా భక్తుల విడిదితో జనసంద్రంగా మారింది.

వార్త

చదువుకు క్రమశిక్షణ కూడా తోడైతే బంగారానికి తావి అబ్బినట్లుగా ఉంటుంది.

-సర్వేపల్లి రాధాకృష్ణన్

# విస్తరిస్తున్న ఆహార భద్రతా సమస్య

**ఐక్యరాజ్యసమితి ప్రకారం మన దేశం ప్రపం చంలో 9వ అతిపెద్ద వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిదారు. ఇక్కడ మన అనేక ఆకలి కడుపులు నింపాలి. దీనితో పాటు ఆహార సమస్య ప్రపంచం అంతటిది కూడా. 'తనకుమాలిన ధర్మం'లా కాకుండా ఇక్కడి మన అవసరాలు తీర్చుకుంటూనే, ఆయాదేశాల్లో ఆకలిగొన్న మానవాళి అందరి కొరకు వివిధరూపాల్లో మనవంతు సహకారం అందించాలి. ఇం దుకు అవసరమైన సమస్త సత్వర చర్యలు సమర్థవంతంగా చేపట్టాలి. ప్రపంచమంతా పలు చోట్ల వివిధ ప్రస్తుత/ చారిత్రక కారణాలతో నెలకొన్న ఉద్రిక్తల రీత్యా అన్నిదేశాలు సమస్త సంకుచితాలకు అతీతంగా వారివారి ప్రజానీకం ఆహార ఇతర అత్యవసరాలు తీర్చడంలో పరస్పర సహకారంకై ముందుకు రావాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉంది.**

**బి.లలితానంద ప్రసాద్**

పర్యావరణం ప్రమాణాల పతనం ఇప్పటికే ప్రపంచ వ్యవసాయంపై ప్రభావం చూపించడం ప్రారంభించింది. మనదేశంపై ఇది మరింత ఎక్కువ. అందుకు అధిక జనం మాత్రమే కారణంకాదు. ప్రభుత్వ విధానాలు, నియంత్రణలు కూడా దీనికికారణం. ఇటు దేశీయంగా అటు అంతర్జాతీయంగానూ ఆహార అవసరాలరీత్యా దీనిపై దృష్టిపెట్టడం అవసరం. ఇందుకు మనదేశం పెద్ద ఆహార పదార్థాల ఎగుమతిదారు కావడం కూడా కారణం. కానీ ఇక్కడ రాజకీయాలు వీటికి ప్రతిబంధకంగా తయారవడం ఎంతైనా విచారకరం. మనదేశం డిసెంబర్ తొలి రోజుల్లో ఇక్కడి ధరల నియంత్రణ నిమిత్తం ఉల్లిపాయల ఎగుమతిపై వచ్చే మార్చి వరకు నిషేధం విధించింది. ఇవి అంతకు ముందు 18 నెలల నుండి అమలులో ఉన్న బియ్యం, గోధుమలు, చక్కెరపై నిషేధాలకు అదనంగా, మనదేశం ప్రపంచంలో అతి పెద్ద బియ్యం ఎగుమతిదారు. అలాగే చక్కెర, ఉల్లిపాయల ఎగుమతుల్లో రెండోస్థానం కలిగిఉంది. పైగా అతి పెద్ద గోధుమ ఉత్పత్తి దారు. వీటన్నింటిపై ఆంక్షలతో ప్రపంచం అంతా గగ్గోలు పెడుతుంది. వీటి పర్యవసానంగా అనేకదేశాల్లో ఆహార పదార్థాల ధరలు విపరీతంగా పెరిగాయి. థాయిలాండ్లో బియ్యం 14% వియత్నాంలో 22% జులై నుండి అక్టోబర్ నాటికి పెరిగాయి. ఇవి ఇంటర్నేషనల్ ఫుడ్ పాలసీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ వారిప్రకారం జులై నుండి మన ఎగుమతి ఆంక్షలు అనంతరం మలేషియా, ఫిలిప్పైన్స్ ఈ ధరల పెరుగుదలను వారి సొంత ప్రమాణాల్లో గణించటం ప్రారంభించాయి. వాతావరణ మార్పులు తప్పని సరిగా మనదేశంలో ఆహారపదార్థాల ఉత్పత్తి, అందుబాటుపై అధికంగా ప్రభావం చూపుతాయి. మన కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ ఇటీవల అంచనాల ప్రకారం సరైన పద్ధతులు అనుసరించనందున వర్షాధార వరి ఉత్పాదనలో 2050 నాటికి 20 శాతం తగ్గిపోతుంది అంటున్నారు. వీటికి ప్రభుత్వ దేశీయ విధానాలు 'అగ్నికి ఆజ్యం పోసినట్లు ఉండటం' దారుణాతి దారుణం. ప్రస్తుతం ప్రభుత్వం దాదాపు రెండుడజన్ల వ్యవసాయ ఉత్పత్తులకు కనీస ధర నిర్ధారించింది. సేకరణకు గ్యారెంటీలని ఇచ్చింది. కొన్నింటికి రైతులకు ఎరువులు, విద్యుత్తు, రవాణాలో సబ్సిడీల రూపంలో రాయితీలు ఇస్తుంది. ఇవి రాయటానికి, చెప్పుకోవడానికి బాగుంటాయి. ఆచరణలో ముప్పిరి గొన్న లొసుగులు అసలు సమస్య. ఇవి ఆహార భద్రతకు సానుకూలంగా ఉన్నట్లు ఉంటాయి. కానీ ఇవి పెట్టబడులకు, ఆహార పంపిణీలకు అడ్డంకిగా కొందరు పరిగణిస్తున్నారు. పైగా ప్రభుత్వ కనీస ధరలు కారణంగా సప్లయి గిరాకీకి మించి ఉండొచ్చు. అదే వృధాకి దారి తీయొచ్చు. అంతర్జాతీయ మార్కెట్లో గిరాకీ అధికంగా ఉన్నప్పుడు ఈ ఎగుమతులపై ఆంక్షలతో దేశీయంగా కృత్రిమంగా ధరలు తగ్గవచ్చు. అదే సమయంలో ఆయా దేశాల్లో వీటి కొరత కారణంగా ఎదుర్కొంటారు. అది వారి దైనందిన జీవితంపై, జీనవ ప్రమాణంపై ఎంతగానో ప్రభావం చూపుతుంది. ఇది ఇలాఉండగా మన ప్రభుత్వం సొంత ఇన్వెస్టిగేషన్ ద్వారా కనుగొన్నది తెలిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. మనం ఎటుపోతున్నామో! ఏమైపోతున్నాయో తెలియకుంది.




వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ కమిటీల చట్రాలు, ఇవే వ్యవసాయ ఉత్పత్తుల వ్యాపారం నిర్దేశించేది, నియంత్రించేది కొనుగోలుదారులను, కమిషన్ ఎంజెంట్లను, ప్రైవేటు మార్కెట్లను వీరంతా ఏకమై లాలూచీలతో పోటీని పరిహరించి, యధేచ్ఛగా కష్టజీవుల చెమటను ఆబగా ఆస్వాధిస్తూ ఉంటారు. వీరి కక్కుర్తికి వారి నిండు జీవితాలు, కుటుంబాలు చిరకాలంగా బలవుతూనే ఉన్నాయి. ముగింపు ఎప్పటికో? ఎన్నటికో? ఓఈసిడి ఇటీవల రిపోర్ట్ ప్రకారం మన దేశంలో ఈ నియంత్రణ వ్యయం 2020- 2022 మధ్య మొత్తం వ్యవసాయ ఉత్పత్తులఆదాయంలో 15% ఈఅధ్యయన ప్రకారం దేశీయంగా ఉత్పత్తిదారులు సగటునపరోక్షంగా పన్నుల బాధితులు అవుతున్నారు. బడ్జెట్ ద్వారా వారుపొందేది ఏమాత్రం సరిపోవడంలేదు. వారు నిత్యం ఎదుర్కొనే సంక్లిష్ట మార్కెటు నియంత్రణల, వాణిజ్య విధానాల లోపభూయిష్ట పద్ధతుల కారణంగా వీరంతా దురవస్థలపాలు అవుతున్నారు. మన అస్తవ్యస్త వ్యవసాయ సంబంధిత మౌలిక సదుపాయల్లో చేయాల్సింది ఎంతోఉంది. అమెరికా అంతర్జాతీయ వాణిజ్య పాలన విభాగం ప్రకారం (యూఎస్ ఇంటర్నేషనల్ ట్రేడ్ అడ్మినిస్ట్రేషన్)మనదేశంలో ఈ మౌలిక సదుపాయల లోపం కారణంగా కొన్నిఉపత్పత్తులు పోస్ట్ హార్వెస్ట్ అంనతరం 40 శాతం వృధాఅవుతున్నాయి. ఎవరికీ చెందకుండా పోతున్నాయి. ఎంత దారుణం ?ఈ పాపంఎవరిది? ఈ ఘోరాలను సరిచేయని, చేయలేని పాలన ఎందుకు? ఎవరి కొరకు? దురదృష్టవశాత్తు ఆహార ధరల వ్యవస్థ రాజకీయాలతో ముడిపడి ఉంది. ఈ దిశగా తలపెట్టిన వ్యవసాయ చట్టాలు కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలు కాపాడతాయని ఉద్దేశంలో అన్నివైపులా తీవ్ర వ్యతిరేకతో ఉపసంహరించుకోక తప్ప లేదు. పైగా అప్పుడు తెచ్చినవి అన్నికార్పొరేట్ రంగ శ్రేయస్సుకి అన్నది ప్రజలందరిలో ప్రబలంగా నాటుకపోయింది. దాన్ని తొలగించి కర్షక, కార్మిక ప్రయోజనాలు అన్నివిధాల పరిరక్షించే చట్టాలు తీసుకురావలసిన, సక్రమంగా అమలు పరచాల్సిన నైతిక బాధ్యత పాలకులపై ఎల్లప్పుడూ ఉంటుంది. అది గుర్తెరిగి పాటించడం వారి కనీస కర్తవ్యం. అయితే మనదేశంలోని పరస్పర అనుసంధిత సంక్లిష్ట విధాన ప్రక్రియ వీటికి ఎంత వరకు దోహదపడుతుందో వేచి చూడాలి. ఐక్యరాజ్యసమితి ప్రకారం మన దేశం ప్రపంచంలో 9వ అతిపెద్ద వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిదారు. ఇక్కడ మన అనేక ఆకలి కడుపులు నింపాలి. దీనితో పాటు ఆహార సమస్య ప్రపంచం అంతటిది కూడా. 'తనకుమాలిన ధర్మం'లా కాకుండా ఇక్కడి మన అవసరాలు తీర్చుకుంటూనే, ఆయా దేశాల్లో ఆకలిగొన్న మానవాళి అందరి కొరకు వివిధ రూపాల్లో మనవంతు సహకారం అందించాలి. ఇందుకు అవసరమైన సమస్త సత్వర చర్యలు సమర్థవంతంగా చేపట్టాలి. ప్రపంచమంతా పలు చోట్ల వివిధ ప్రస్తుత/ చారిత్రక కారణాలతో నెలకొన్న ఉద్రిక్తల రీత్యా అన్నిదేశాలు సమస్త సంకుచితాలకు అతీతంగా వారివారి ప్రజానీకం ఆహార ఇతర అత్యవసరాలు తీర్చడంలో పరస్పర సహకారంకై ముందుకు రావాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉంది. అప్పుడే వారి పాలన సామర్థ్యం నైతికత వెల్లడి అవుతుంది. అదే అన్నింటికి గీటురాయి కాలగలదు. విశ్వవ్యాప్తంగా ఆకలితో అలమటించే వారి కడుపు నింపలేని ప్రభుత్వాలు ఉన్నా లేకున్నా ఒకటే అనుకునే నైరాశ్యానికి గురి కాకుండా చూడాలి. కార్యోన్ముఖులై ఇప్పటి నుండి అయినా అందుకోసం విశ్వమంతా ఆశగా ఎదురు చూస్తోంది. వారిని నిరాశపర్చడం ఆత్మద్రోహం పరద్రోహం కూడా. ●

# ఉరి అమలుకు కాదేదీ అనర్హం!

ప్రపంచదేశాల్లో కొన్ని మరణశిక్ష అమలును నిలిపివేస్తే మరికొన్ని దేశాలు ఈ మరణశిక్షను యావజ్జీవ ఖైదుగా మార్చి దోషులకు కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. అరబ్బుదేశాల్లో కొన్నిచోట్ల అయితే ఇప్పటికీ మరణశిక్షను మరింత క్రూరంగా అమలుచేస్తున్నారు. కొన్ని దేశాల్లో అయితే జనం మధ్యనే చనిపోయేంతవరకూ కొట్టిచంపడం జరుగుతున్నది. మరి కొన్ని ప్రాంతాల్లో మతఛాందసవాదంతో తమ దేవుడు చెప్పాడని చెపుతూ అత్యంత కిరాతకమైన మరణశిక్షలు అమలవుతూ వస్తున్నాయి. ప్రాణాంతకమైన ఇంజక్షన్లు ఇవ్వడంద్వారా మరణశిక్షను అమలుచేయడం ఒక విధానంగా ఇప్పటివరకూ కొన్ని అభివృద్ధిచెందిన దేశాలు అమలు చేసాయి. మరికొన్నిదేశాల్లో అయితే ఉరికొయ్యకు వేలాడదీసి శిక్షను అమలుచేసారు. భారత్లో కూడా ఇటీవలికాలంలో ఈ మరణశిక్ష కొందరు దోషులకుఅమలైంది. ఇప్పుడు కొత్తగా విషవాయువును పంపించడంద్వారా మరణ శిక్షను అమలుచేస్తోంది అగ్రరాజ్యం అమెరికా. ఒక హత్యకేసులో మరణశిక్షను ఎదుర్కొంటూ మూడు దశాబ్దాలుగా తప్పించుకుని తిరుగుతున్న ఒకదోషికి నత్రజని వాయువును పంపించడం ద్వారా ఊపిరి ఆడకుండాచేసి ప్రాణంతీయడం అనేది కొత్తగా వస్తున్నవిధానం. ముందు ముఖానికి మాస్క్‌నుతొడిగి ఆపై అతనికి నైట్రోజెన్ గ్యాస్‌ను పంపిస్తారు. క్రమంగా అచేతనావస్థలోకి వెళ్లి ఆతర్వాత కొద్దిసేపటికే ప్రాణం పోతుందని అధికారుల వాదన. కానీ ఈ హత్యకేసు నిందితునికి అమలుచేసిన శిక్ష సుమారు 22 నిమిషాలపాటు కొనసాగింది. 15నిమిషాలపాటు కాళ్లు చేతులు కొట్టుకోవడం కనిపించిందని కుటుంబసభ్యులు కూడా ఆరోపించారు. ఈ శిక్షావిధానాన్ని ఐక్యరాజ్యసమితి, ఇతర యూరోపియన్ దేశాలుసైతం ఖండించాయి. మానవహక్కుల సంఘాల నేతలు ఇది అత్యంతఘోరమైన పాశవిక చర్యఅని వాదించాయి. అసలు మరణశిక్షను అమలుచేయడమే ఘోరమని, చనిపోయేంతవరకూ జీవిత ఖైదు శిక్షవిధిస్తే ఆ దోషికి అదే నిజమైన అసలు శిక్ష అని ఈ సంఘాలు వాదిస్తున్నాయి. ఇందుకు సంబంధించి ఉన్నతన్యాయస్థానాల్లో కూడా సుదీర్ఘకాలం వాదోపవాదనలు జరిగాయి. ఇదొక హర్రర్ సినిమా షూటింగ్‌లో కొనసాగించారని అలబామా కౌంటీజైలు అధికారులపై హక్కులసంఘాల నాయకులు మండిపడుతున్నారు. నైట్రోజెన్ హైపోక్సియా విధానం అత్యంత ప్రమాదకరమైనదని, ఈ విధానాన్ని వెంటనే ఉపసంహరింపచేసి జీవితఖైదును అమలుచేయాలని ఘోషించాయి. శిక్ష అమలు ముందు వరకూ కూడా ఈదోషి తరపు న్యాయవాదులు తమతమ వాదనలు వినిపించినా న్యాయమూర్తి వినలేదు. ఆనాడు హత్యకేసులో బాధితులు అనుభవించిన నరకయాతనకంటే ఎక్కువేమీ కాదని అభిప్రాయపడ్డారు. నైట్రోజెన్ హైపోక్సియా అమలుచేయడంద్వారా శిక్షనుఅమలుచేయాలనే తీర్పుచెప్పడంతో ఈ శిక్షను వెనువెంటనే అమలుచేసారు. అమెరికాలో ఈ నైట్రోజెన్ గ్యాస్‌ద్వారా మరణ శిక్షపడిన మొట్టమొదటి వ్యక్తిగా కెన్నెత్ యూజిన్ స్మిత్ అనే దోషి నిలిచాడు. ఇప్పుడు ఈ విధానాన్నే అమెరికాలోని అలబామా, మిసిసిపీ, ఒక్లహోమా రాష్ట్రాలుఎంచుకున్నాయి. ఇకపై ఇంజక్షన్లను వాడటం కంటే నైట్రోజెన్ గ్యాస్ విడుదల ద్వారా మరణశిక్షను అమలుచేయడమే మంచిది, సులువైనదన్న నిర్ణయానికి వచ్చారు. 1988లో ఒక పాస్టర్ దంపతుల హత్యకేసులో దోషిగా తేలిన స్మిత్‌కు గతంలో ఇంజక్షన్ ఇచ్చి శిక్షను అమలుచేయాలనిచూసారు. అయితే రక్తనాళాలు చిక్కకపోవడంతో శిక్షా సమయం దాటిపోయి వాయిదాపడుతూ వచ్చింది. 2002నుంచి అలబామాలోని హోల్మన్ కరెక్షనల్ ఫెసిలిటీ సెంటర్‌లో ఉన్న స్మిత్‌కు ఈసారి నైట్రోజెన్ గ్యాస్‌సాయంతో శిక్షఅమలుచేసారు. వాస్తవానికి అమెరికాలోని 50రాష్ట్రాల్లో 27రాష్ట్రాలు ఈమరణ దండనను ఇప్పటివరకూ వివిధ పద్ధతుల్లో అమలుచేస్తున్నాయి. అలాగే అలబామాలో ఎక్కువ సంఖ్యలో ఉరిశిక్షపడిన ఖైదీలున్నారు. మొత్తం 165 మంది ఉరిశిక్షపడిన ఖైదీలున్నారు. వీరందరికీ కూడా కోర్టులు నిర్దేశించిన గడువులోపు శిక్షను అమలుచేసేస్తున్నారు. 2018నుంచి లెథాల్ అనే విషపు ఇంజక్షన్ల ద్వారా దోషులను చంపేందుకు ప్రయత్నించారు. అదే నైట్రోజెన్ హైపోక్సియా అనే కొత్త పద్ధతి ఇప్పుడు వచ్చింది. ఈపద్ధతిలో మొట్టమొదటిశిక్ష అమలైన వ్యక్తి స్మిత్. ఈవ్యవస్థను ఇక అన్నిరాష్ట్రాలే కాదు దేశాలు కూడా అమలుచేసే ప్రమాదం కూడా లేకపోలేదు. సాధారణంగా అయితే బ్రిటిష్ వ్యవస్థలనుంచి ఉరికొయ్యకు బలమైనతాడుసాయంతో శిక్షపడిన వ్యక్తిని చనిపోయేంతవరకూ వేలాడదీయడం ద్వారా అమలుచేసేవారు. కొన్ని దేశాల్లో అయితే తుపాకులతో కాల్చి చంపడం అమలులో ఉంది. భారత్‌లో కొన్నేళ్ల ఈ ఉరిని అమలుచేయకపోయినా ఉగ్రవాదుల కేసుల్లోను, నిర్భయకేసులోను అమలు చేసారు. కఠిన చట్టాలున్న గల్ఫ్‌దేశాల్లో అయితే ఏకంగా జనంమధ్యనే అమలుచేసిన సందర్భాలు కూడా లేకపోలేదు. మొత్తంగాచూస్తే కొత్తగా నైట్రోజెన్ గ్యాస్‌నుపంపించి ఆక్సిజన్‌ను స్తంభింపచేయడంద్వారా మరణశిక్షను అమలు చేయడం మరింతక్రూరమైనదిగా చేస్తున్నవాదనలుబలంగా ఉన్నప్పటికీ అమెరికా పాలకులు మాత్రం ఈశిక్షా విధానమే సరైనదని సమర్థించుకుంటున్నారు. హత్యకేసులో దోషులకు ఇదే సరైనశిక్ష అనివారు పాల్పడిన నేరాల్లో బాధితులు ఎంత నరకయాతన అనుభవించారో దోషికి కూడా తెలియాల్సి ఉంటుందని, అందుకే ఈవిధానం మెరుగైనదన్న వాదనలు కూడాఉన్నాయి. మొత్తంగా చూస్తే ఇప్పుడు ఉరిశిక్షకు బదులుగా వచ్చిన విషతుల్య ఇంజక్షన్ స్థానంలో కొత్తగా వచ్చిన నైట్రోజెన్ గ్యాస్ పంపిణీద్వారా అమలుచేసే మరణదండనలు ఇప్పుడు ప్రపంచ వ్యాప్తం అవుతాయనడంలో ఎలాంటి సందేహంలేదు.

ఔన్నత్యం గల వ్యక్తి ఎన్ని సంవత్సరాలు జీవించవచ్చుననే దాని కంటే ఎంతటి ఉన్నత విలువలు పాటిస్తున్నామనే విషయానికే ప్రాధాన్యతిస్తాడు.



సెనెకా

కోపం ఒక ఘనత అనుకొని, లాభం అనుకుని దానికి లొంగిపోయిన వారికి అందువల్ల కలిగే కీడు అనుభవించక తప్పదు.



తిరుక్కురళ్

# స్మార్ట్‌ఫోన్‌లు విద్యార్థులకు వరమా!శాపమా?

**మోటె చిరంజీవి**

ఇటీవలి కాలంలో ప్రపంచంలో మొబైల్‌ఫోన్లు బాగా వృద్ధి చెందాయి. ప్రజలంతా మొబైల్ ద్వారా సంప్రదింపులుజరుపుకుంటున్నారు. వేర్వేరు చోట్ల నివాసం ఉండే ప్రజలుకేవలం మొబైల్ ఫోన్ ద్వారా సంభాషించుకోవడానికి బాగా అలవాటు పడ్డారు. మొబైల్ ఫోన్లు వ్యక్తుల జీవితాలపై ఎక్కువ ప్రభావం చూపుతాయని అర్థం అవుతుంది. అయితే మొబైల్ వలన ప్రజలకు లాభాలు ఉన్నట్టే, నష్టాలుకూడా ఉంటాయి. సుదూరప్రాంతాలలో నివసించే స్నేహితులతో, బంధువులతో వెనువెంటనే సంభాషణలు చేయవచ్చును. వీడియో కాలింగ్ ద్వారా కూడా ఒకరినొకరు చూసుకుంటూ సంభాషించుకోవచ్చును. ఈ విధంగా స్మార్ట్‌ఫోన్ ప్రజలమధ్య కమ్యూనికేషన్‌కు బాగా ఉపయోగపడుతుంది. వ్యాపారస్తులకు కూడా స్మార్ట్‌ఫోన్ చాలా ఉపయోగం. ఇంటర్నెట్ ద్వారా అనేక విషయాలను స్మార్ట్‌ఫోన్ ద్వారా తెలుసుకోవచ్చును. పాటలు వినవచ్చు. వీడియోలు చూడవచ్చు. వివిధ అప్లికేషన్స్ ద్వారా కొన్ని కంప్యూటర్‌లో చేయగలిగే పనులు కూడా స్మార్ట్‌ఫోన్ ద్వారా చేసుకోవచ్చును. మొబైల్స్ మన జీవితంలో భాగమైపోతున్నాయి. స్మార్ట్‌ఫోన్ ప్రయోజనకారిగా ఉంటూ, మనకు నష్టం కూడా చేస్తుంది. ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్ నుండి వచ్చే రేడియేషన్ వ్యక్తి ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తుందని వైద్యులుసూచిస్తారు. పిల్లలకు స్మార్ట్‌ఫోన్ అలవాటుగా మారుతూ, వారిని భౌతిక ఆటలకు దూరం చేయడంలో స్మార్ట్‌ఫోన్ ప్రభావం చూపుతుంది. అంతేకాదు కొందరికి స్మార్ట్‌ఫోన్ వ్యసనంగా మారుతుంది. కొందరు ఆటలుఆడుతూ స్మార్ట్‌ఫోనుతోనే ఎక్కువగా కాలం గడిపేస్తూ ఉంటారు. కొందరు ఏదో వీడియోలు చూస్తూ స్మార్ట్‌ఫోనుతోనే సన్నిహితంగా ఉంటారు. ఏదో ఒకఅంశం స్మార్ట్‌ఫోను వ్యక్తిని ఆకర్షిస్తూ అతనిని భౌతిక సమాజం నుండి దూరంచేయడంలో స్మార్ట్‌ఫోన్ కీలక పాత్ర పోషిస్తుంది. స్మార్ట్‌ఫోన్ వాడకం పెరిగాకా కుటుంబ జీవనంలో కూడా వ్యత్యాసాలు వస్తున్నాయని అంటారు. ఉపయోగించుకుంటే స్మార్ట్‌ఫోన్ ద్వారా అనేక విద్యా విషయాలను తెలుసుకోవచ్చు. అలాగే అనవసర విషయాలవైపు కూడా ఆకర్షితులయ్యే అవకాశం స్మార్ట్‌ఫోన్ వలన అధికంగా ఉంటుంది. ఇంకా స్మార్ట్‌ఫోన్ మోసాలు కూడా పెరుగుతూ, డబ్బులు పోగొట్టుకునేవారు కూడా మనకు వార్తాసమాచారంలో కనబడుతూ ఉంటారు. ఏదైనా ఒక వస్తువుని ఎంతవరకు అవసరమో



అంతవరకు మాత్రమే ఉపయోగిస్తే, ఆ వస్తువు అతనికి ఉపకారిగా మారుతుంది. అదే వస్తువుతో ఎక్కువసేపు గడిపితే, ఆ వస్తువు అతనికి లాభంకన్నా నష్టం ఎక్కువచేస్తుంది. ఈ విధంగా ఆలోచన చేసినప్పుడు స్మార్ట్‌ఫోన్ ముందుగా నష్టపరిచేది, వ్యక్తిని ఒంటరిని చేయడమే. అప్పట్లో పిల్లలు అన్నం తినడానికి, పేచి పెడుతుంటే, చందమామను చూపిస్తూ, వారికి కథలు చెబుతూ అన్నం తినిపించేవారు. కానీ ఈస్మార్ట్ కాలంలో ఉన్న అమ్మలు పిల్లలకు స్మార్ట్‌ఫోనులో వీడియోలు పెడుతూ అన్నం తినిపిస్తున్నారు. దీని వలన రేడియేషన్ కలిగిన ఫోన్ చిన్ననాటి నుండే పిల్లలతో మమేకం అవుతుంది. రేడియేషన్ ఎంత హానికరమో? వైద్యులు చెబుతూనే ఉంటారు. కానీ కొందరు చేసే ఈ పనులు వలన పిల్లలకు చిన్ననాటి నుండే స్మార్ట్‌ఫోన్ అంటే ఆసక్తి పెరుగుతుంది. చదువుకునే వయస్సులో టీచర్ ద్వారా చెప్పబడే పాఠాలు వినడం వలన విద్యార్థికి ఊహాశక్తి పెరుగుతుంది. కానీ స్మార్ట్‌ఫోన్ ద్వారా తెలుసుకోవడం వలన ప్రయోజనంకన్నా ఫోన్‌పై ఆధారపడడానికి అలవాటుపడే అవకాశం ఎక్కువ అంటారు. మొబైల్ ఫోన్‌లు రేడియో ఫ్రీక్వెన్సీ రేడియేషన్‌ను విడుదల చేస్తాయి. ఇది వాటిని కవరేజిని అందించే సెల్ టవర్‌లకు కలుపుతుంది. స్మార్ట్‌ఫోన్‌లు విడుదలచేసే సిగ్నల్‌ను ఎలక్ట్రోమాగ్నెటిక్ రేడియేషన్ లేదా ఈఎంఎఫ్ అంటారు. ఈ విద్యుదయస్కాంత వికిరణం ఇతర రకాల రేడియేషన్‌లను కవర్ చేస్తుంది. అవి మొబైల్ ఫోన్‌లను ఉపయోగించినప్పుడు ఉప ఉత్పత్తులుగా విడుదలయ్యే వేడి, మైక్రోవేవ్‌లు వంటివి. మన మొబైల్ ఫోన్‌లను మన చెవులకు దగ్గరగా ఉంచినప్పుడు రేడియో తరంగాలు నేరుగా మన మెదడులోకి ప్రవేశిస్తాయి. ఇది మన మొత్తం ఆరోగ్యంపై తీవ్రప్రభావం చూపుతుంది. డబ్ల్యూహెచ్ఓ ప్రకారం మొబైల్ ఫోన్ వినియోగానికి కేన్సర్ ప్రమాదానికి మధ్య బలమైన సంబంధం ఉంది. పిల్లలు వారి శరీరాలు ఇంకా అభివృద్ధి చెందుతున్నందున మొబైల్ ఫోన్‌ల చెడు ప్రభావాలకు చాలా హాని కలిగి ఉంటారు. అంతేకాకుండా మొబైల్ ఫోన్‌లను తమ చేతుల్లో, జేబుల్లో లేదా బ్యాగ్‌లలో తీసుకెళ్లడం వలన ఈఎంఎఫ్‌కు ఎక్కువ బహిర్గతం అవుతుంది. పిల్లలు నిద్రపోతున్నప్పుడు వారిఫోన్‌లను వారి తలలకు దగ్గరగా ఉంచడం వలన ఈ బహిర్గతం కొనసాగుతుంది. అందుకే అవసరానికి మించి మొబైల్‌ను వాడకూడదు. మంచి కోసం మాత్రమే మొబైల్‌ను వాడాలి తప్ప చెడును ప్రోత్సహించే విధంగా చూసుకునేలా మొబైల్ వాడకం ఉండకూడదు. ఆ దిశగా తల్లిదండ్రులు కానీ, ఉపాధ్యాయులు కానీ ప్రయత్నం చేయాలి. ●

# ప్రజావాక్కు



### ఆలోచించి ఓటు వేయండి

**ఓటు** ప్రజల భవిష్యత్తు మార్పు చేసేలా ఉండాలి. ప్రతి ఓటరు ఆలోచన చేయాలి. మన నాయకులు సేవచేసే నాయకుల వ్యాపారవేత్తలు బాగా గమనించి ఓటు వేయాలి. వారు ఐదు సంవత్సరాలు ఎలా పరిపాలన చేశారు. క్షుణ్ణంగా ఆలోచన చేయాలి. మన రాష్ట్రానికి రాజధాని ఉందా? ప్రాజెక్టులు కడుతున్నారా? రోడ్లు వేస్తున్నారా? సాగునీరు తాగునీరు మీద శ్రద్ధ వహిస్తున్నారా? పెట్రోల్ డీజిల్ కరెంటు ప్రజలకు అందుబాటులో ఉన్నాయా? భూకబ్జాదారులు అణిగిపోయారా? స్త్రీలకు పూర్తి భద్రత ఉందా? మంచి విద్యా, మంచి ఆరోగ్యం ఉందా? పోలీసు వ్యవస్థ ప్రజలకు పూర్తిగా అందుబాటులో ఉన్నారా లేదా లంచగొండితనం ఉందా లేదా ఇలా ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా ఆలోచనచేసి ఓటువేయాలి. మనకు కావాల్సింది సేవ చేసే నాయకులు మాత్రమే వ్యాపారవేత్తలు కాదు.

-కొండమూరి సుబ్బరాయుడు, కడప

### అవగాహన కల్పించాలి

**వస్తుసేవలను** వినియోగించేవినియోగదారుల హక్కులను కాపాడటానికి ఏమైనా నకిలీవస్తువుల వల్లప్రజలు నష్టపోయినప్పుడు వారు ఫిర్యాదుచేయడానికి కేంద్ర వినియోగదారుల వ్యవహారాలశాఖ పత్రిక టీవీ వంటి ప్రసారమాధ్యమాల ద్వారా ప్రచారాన్ని నిర్వహించేది. కానీ ఇటువంటి ప్రచార కార్యక్రమాలు ప్రస్తుతం ఎలాంటిప్రసార మాధ్యమాల్లో కనిపించడంలేదు. ప్రజలు కొనుగోలు చేసిన వస్తువుల్లో ఏమైనా లోపాలున్నా వాటిలోనాణ్యత ప్రమాణాలు సరిగా లేక పోయినా వాటిని విక్రయించిన వారిపై ఫిర్యాదు చేసి నష్ట పరిహారాన్ని పొందడానికి వినియోగదారుల కమిషన్ అనేది ఒకటుందని చాలామంది ప్రజలకు తెలీదు. కావున వినియోగదారులకు అవగాహన కల్పించాలి.

- ఎన్.రాజు, నల్గొండ

### సిలబస్ మార్చాలి

**నేటి సిలబస్** వాస్తవానికి చాలాదూరంగా ఉంది. సిలబస్ అంతా సైన్సుపై పాఠాలుండాలి. మానవతా విలువలు, మోరల్ స్టోరీస్, కంప్యూటర్ సైన్సు, వ్యాధులు వాని నివారణ, వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అవగాహన, నీతిబోధించే కథలు అన్ని మతాలకు సంబంధించిన నీతి కథలు ఉండాలి.

-బి. సుబ్రహ్మణ్యం, విశాఖపట్నం

### తెలుగు వారికి పద్మ పురస్కారాలు

**గణతంత్ర** దినోత్సవం సందర్భంగా ఈ యేడాది కేంద్రం ప్రకటించిన పద్మ పురస్కారాలకు తెలుగు రాష్ట్రాల నుంచి 8 మంది ఎంపికయ్యారు. ప్రజా వ్యవహారాల్లో విశేష కృషి చేసినందుకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కళారంగంలో విశిష్ట సేవలందించినందుకు చిరంజీవికి పద్మ విభూషణ్ పురస్కారాలు లభించాయి. దేశంలోనే ఏకైక సంస్కృత కథా కళాకారునిగా ప్రసిద్ధి చెందిన ఉమామహేశ్వరి, కవి రచయిత కూరెళ్ల విఠలాచార్య, భగవద్గీతను బంజారా భాషలోకి అనువాదం చేసిన భాషా ప్రేమికుడు కేతావత్ సోమ్లాల్, చిందుయక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్య, శిల్పకళాకారుడు వేణు ఆనందాచారి, వారసత్వంగా వచ్చిన కళను వదలకుండా వ్యాప్తి చేస్తున్న బుర్రవీణ వాయిద్య కారుడు దాసరి కొండప్పలకుపద్మశ్రీ పురస్కారాలుదక్కాయి. కళలనుభావితరాలకు అందిస్తున్న కళాకారులకు పురస్కారాలు దక్కడం అభినందనీయం.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఉచితంగా వైద్యసేవలు అందించాలి

**కార్డులు,** ఆధార్‌లతో పనిలేకుండా ప్రతిపౌరునికి ఉచిత మందులు, ఉచిత వైద్యం అందేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. భారతావనిలో ఉండే ప్రతి వ్యక్తి ఈ దేశ పౌరుడు. ఆధార్‌లు, గుర్తింపు కార్డులు పోవచ్చు. అవన్నీ దగ్గర ఉంచుకుని తిరుగుతారా? అలాగే ప్రతి పౌరునికి ఓటు హక్కు కలిగించాలి. ఓటు వేసే వ్యక్తి ముఖం, వేలిముద్రలు స్వీకరించి, వాటి ఆధారంగా రెండోసారి ఓటు వేసే పరిస్థితి ఉండదు. అలాగే ధనవంతులు ప్రభుత్వ పథకాలను వదులుకోవాలి. అలా చేసినట్లయితే పేదవారికి పెద్ద సహాయం చేసినట్లు అవుతుంది.

–వి.కె. అర్చన, విశాఖపట్నం

### భారత ప్రయాణం ఎటువైపు!

మొన్న పార్లమెంట్‌లో పాస్‌అయిన బిల్లు అనుమానాలకు దారి తీస్తున్నాయి. కేంద్ర ఎన్నికల కమిషన్ ఒక స్వతంత్ర సంస్థ అని మనకు తెలుసు. మరి ఆస్వతంత్రతను దెబ్బతీయడానికి ఇందులో ప్రభుత్వంజోక్యం చేసుకుంటుంది. ఇది ఎంతమాత్రం ప్రజాస్వామ్యానికి శోభనివ్వదు. అంతేకాదు ప్రభుత్వాన్ని విమర్శిస్తే దేశ ద్రోహం కేసులు పెడుతున్నా పాడుకాలంలో ఉన్నాం. మరి అంతేకాదు నిజంగా ఇప్పుడు భారతదేశం విభిన్నత, రాజ్యాంగంలో పేర్కొన్న ఆశయాలను కాపాడుకోవాలి. అందుకోసం భారతీయులంతా ఒక్కటి కావాలి.

-భారత అవినాష్, హైదరాబాద్

# కొత్త పాలనలో సమస్యలు పరిష్కారమయ్యేనా?

**డాక్టర్ ఏరుకొండ నరసింహుడు**

కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ అనంతరం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో ఒక సమావేశం ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతుండటం చాలా సంతోషదాయకమైన విషయం. తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగుల, ఉపాధ్యాయుల పాత్ర చారిత్రాత్మకమైనది. తమది ఎంప్లాయ్ ఫ్రెండ్లీ గవర్నమెంట్ అంటే, సమస్యలన్ని పరిష్కారమవుతాయని, తమ కుటుంబాల్లో సుఖ శాంతులు వెల్లివిరిస్తాయిన ఎగిరి గంతేసారు. వచ్చి రాగానే 2015లో సంఘాలు అడిగిన దాని కంటే, పి.ఆర్.సి1% ఎక్కువగా అని 43 శాతం ఇస్తే మనకు ఢోకా లేదనుకున్నారు. ఉద్యమంలో పాల్గొన్నందుకు తెలంగాణ ఇంక్రిమెంట్ ఇస్తే ఆనందడోలికల్లో తేలియాడుతూ పాలాభిషేకాలు ప్రారంభించారు. 2018లో గడువుకంటే ముందే ముగ్గురు సభ్యులతో పి.ఆర్.సి.కమిషన్ వేసి జూన్ 2న ఐ.ఆర్.ఆగస్టు 15న ఫిట్‌మెంట్ అంటే ఇంత ఫ్రెండ్లీ ప్రభుత్వం ప్రపంచంలోఎక్కడైనా ఉందా? అని ముచ్చట పడ్డారు. 2018 అసెంబ్లీ రద్దుకు ముందు రోజున సెక్రటేరియట్‌లో ఉద్యోగ సంఘాల నాయకులంతా ప్రభుత్వం నుండి పిలుపు వస్తుందని, పి.ఆర్.సి. ఇస్తారని ఉత్కంఠతో కండ్లు కాయాలు కాసేటట్టు ఎదిరి చూస్తే మొండి చేయి చూపి ఎన్నికలకు వెళ్లినపుడు సోషల్ మీడియాలో ఎన్నడు లేనంత విమర్శలను, తిట్ల దండకాన్ని సంఘాల నాయకులు ఎదుర్కొన్నా ఫ్రెండ్లీ గవర్నమెంట్‌ను పల్లెత్తుమాటనలేదు. 2018లో ప్రభుత్వ రద్దుకు ముందు జరిగిన ఓ అంతర్గత సమావేశంలో ఓ ప్రజా ప్రతినిధి 'పి.ఆర్.సి ఇవ్వాల్సిన పనిలేదని, వాళ్ల ఓట్లనుకొంటే సరిపోతుందని' సెలవివ్వడంతో అప్పటి ప్రభుత్వం పండుగలప్పుడు, జన్మదినాలప్పుడు అంటూ ఫాయిదాలేనివాయిదాల మీద వాయిదాలు వేసి సంవత్సరాల తరబడి జరుపుతున్నప్పుడు అసలు కథ అర్థమై ఫ్రెండ్లీ ప్రభుత్వాన్ని అన్‌ఫ్రెండ్ చేయడం ప్రారంభించారు. పెరిగిన ధరలను చెప్పకుండా ప్రపంచంలో ఎక్కడా లేని జీతాలిస్తున్నామని గత ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు ఉద్యోగులను ఒక వ్యూహం ప్రకారం బదునాం చేస్తూ ప్రజల్లో పలుచన చేసారు. 2023లో ఎన్నికలకు వెళ్లేప్పుడు ఉద్యోగ సంఘాలతో ఏమాత్రం సంబంధం లేకుండా పి.ఆర్.సి కమిటీని నియమించడానికి స్వాగతించినా, 5శాతం ఐ.ఆర్.ఇవ్వడం, పెండింగ్ డి.ఏలు ఇవ్వకపోవడం ఉద్యోగులను మాత్రం సంతృప్తి పరుచలేదు. ఒకే ఒక్కసారి సంఘాలతో ముఖ్యమంత్రి సమావేశం తప్ప మళ్లీ సమావేశమైందీ లేదు, సమస్యలను పరిష్కరించిందలేదు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో 10ఏళ్లయినా జాయింట్ స్టాఫ్‌కౌన్సిల్ ఏర్పడక పోవడం ఎంత దురదృష్టకరం! కాంట్రీబ్యూటరీ పెన్షన్ (సి.పి.ఎస్ లాంటి అతి పెద్ద సమస్యపై అసెంబ్లీలో చెప్పుడు తప్ప పరిష్కారానికి నోచుకోలేదు. ఔట్‌సోర్సింగ్ వాళ్లు, ఏ పర్మినెంట్ కూడా నోచుకోకుండానే వందలమంది పార్ట్ టైమ్ స్వీపర్లు చనిపోయారు. దాయాది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనుసరించిన పద్ధతులు, ప్రయత్నం లేకపోవడం వల్ల పర్యవేక్షక పోస్టులైన ఎం.ఇ.ఓ.డిప్యూటీ ఇ.ఓపోస్టులకు ప్రమోషన్లు లేక ఇలాంటి సంస్థల్లో 95 శాతం పోస్టులు ఖాళీ. కొత్త జిల్లాలు ఏర్పరిచి కొత్త డి.ఇ.ఓ పోస్టులు, అన్ని కార్యాలయాల్లో క్లారికల్ పోస్టులు ఇవ్వడం మరువడంతో విపరీతమైన పనిభారం పెరిగింది. తెలంగాణ రాష్ట్రంఏర్పడితే 371డి ఆర్టికల్ రద్దు/మోడిఫై చేయబడి చాలా సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి పోస్టులు మాత్రమే ఉంటాయని, ముఖ్యంగా ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కారమై ప్రమోషన్లు వస్తాయని అందరూ భావించినా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఏది కాలేదు. పరిష్కరించడానికి రాష్ట్రపతి నుండి ఉత్తర్వులు తెచ్చినా హైకోర్టులో మళ్లీ కేసులు మూలకు పడి ముప్పై ఏళ్లు అయినా కథమొదటికి వచ్చింది. ఈ సమస్యపరిష్కారం కాకుండా పాఠశాల విద్యాసంస్థ గాడిన పడదని తెలిసినా, పరిష్కారానికి గల అడ్డంకులేమిటి, మార్గాలేమిటి అని గతప్రభుత్వం చర్చించలేదు. స్వయంగా రాష్ట్రముఖ్యమంత్రి ప్రపంచ తెలుగు మహా సభల సందర్భంగా హామీ ఇచ్చిన భాష పండిట్ల అప్‌గ్రేడేషన్, ప్రమోషన్ల సమస్యలపరిష్కారంకాలేదు. ఈ సమస్యతో ముడిపడి ఉన్న ఎస్.జి.టిలకు 10వేల పైచిలుకు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులు ఇస్తామని ప్రకటించి ఏండ్లు గడిచినా కార్యరూపం దాల్చలేదు. పాఠశాల విద్యలో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్న డి.ఎస్.సి. పెట్టరు. ప్రతినెల నెల ఇచ్చే ప్రమోషన్లను పది సంవత్సరాల్లో రెండుసార్లు, బదిలీలు మూడుసార్లు చేపట్టినా రిలీవ్ చేయకుండా అనేక ఇబ్బందులు. 2023 ఉపాధ్యా బదిలీలు, కొత్తగా టెట్ సమస్య వచ్చిపడిప్రమోషన్లు ప్రహసనంగాసాగి మధ్యలోనే ఆగిపోయాయి. అన్నింటికి యుద్ధాలు చేయాల్సిందే! జూన్‌లో పాఠశాలలు ప్రారంభమైతే సెప్టెంబర్ వరకు వర్క్ అడ్జెస్ట్‌మెంట్ చెయ్యరు, విద్యావాలేంటర్లను ఇవ్వరు. మరి పాఠశాలల మీద ప్రజలకెట్లా విశ్వాసం పెరుగుతుంది? గురుకులాలు, మోడల్ స్కూళ్ల ఉపాధ్యాయల సమస్యలు వినే నాథుడేలేదు. 398తో అపాయింట్ అయిన ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్ ఇస్తామని ప్రకటించి ప్రభుత్వం మాటతప్పింది. ఓ డి.ఎస్.సి వారికి అపాయింట్‌మెంట్ నీళ్ల మూటే అయింది. 2007నాటి 2లక్షల మెడికల్ రీయింబర్స్‌మెంట్ సీలింగ్‌ను ఎత్తివేయరు. సవరించరు. ఎన్నికలప్పుడు క్యాష్‌లెస్ కార్పొరేట్ హెల్త్ స్కీమ్ బయటకువస్తుంది అయిపోగానే మూలకు పడుతుంది. 2016 వేసవిమధ్యాహ్న భోజన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు 24 సంపాదిత సెలవులు మంజూరు చేయలేదు. అప్పటి సి.ఎస్ నాయకత్వంలోని ఓ.ఐ.ఏ.ఎస్ అధికారుల బృందం కుట్రపూరితంగా స్థానికతను మరిచి సీనియారిటీ ప్రాతిపదికన రాత్రికి రాత్రే మెడమీద కత్తిపెట్టి ఉద్యోగులను, ఉపాధ్యాయులను చెట్టు కొకరు పుట్టకొకరిని చేసి కుటుంబాలను చిన్నాభిన్నగా మార్చిన 317జి.ఓను అమలు చేసి ప్రభుత్వ ఉపాధ్యాయ వర్గంలో తీవ్రవ్యతిరేకతను మూట గట్టుకున్నది. ఈ జివో అమలు వల్ల దూరపు జిల్లాలకు వెళ్లిన వాళ్లు సంతృప్తిగా లేరు. స్వంత జిల్లాకు వచ్చిన వాళ్లు తీవ్ర అసంతృప్తితోనే ఉన్నారు. ప్రస్తుతం ఎన్నికైనా ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 5వతేదీలోగా జీతభత్యాలు చెల్లిస్తామని, సి.పి.ఎస్ రద్దుకు, 317బాధితుల సమస్య పరిష్కారానికి రోడ్డుమ్యాప్ ప్రకటించి, పెండింగ్ బిల్లుల చెల్లింపుకు, పెండింగ్ సమస్యల అధ్యయనానికి సానుకూల వైఖరి తీసుకుంటుందని, అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను తీరుస్తుందని అందరూ ఆశిస్తున్నారు. ●

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# 'ఇండియా' కూటమి నుంచి నితీష్ నిష్క్రమణకు కారణం?

## కాంగ్రెస్ విధానాలపై జెడియు ఆరోపణలు



**పాట్నా, జనవరి 28:** బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఇండియా కూటమి నుంచి వైదొలుగుతున్నట్లు తీసుకున్న నిర్ణయం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. అయితే, ఇండియా కూటమి నుంచి నితీష్‌కుమార్ నిష్క్రమించడానికి బలమైన కారణం ఉందని జనతాదళ్ (యునైటెడ్) జెడియు చెబుతోంది. దీనంతటికీ కారణం కాంగ్రెస్ పార్టీనే అని జెడియు నేతలు ఆరోపిస్తున్నారు. ప్రతిపక్ష కూటమి నాయకత్వాన్ని హైజాక్ చేయాలని కాంగ్రెస్ భావిస్తోందని ఆ పార్టీ నేతలు ఆరోపించారు. ఈ కుట్రలో భాగంగానే.. మమతాబెనర్జీ సహాయంతో కూటమి తరఫున ప్రధానమంత్రిగా మల్లికార్జున ఖర్గే పేరు ప్రతిపాదించారని జెడియు ముఖ్య నేత కెసి త్యాగి ఆరోపించారు.

'ఇండియా కూటమి నాయకత్వాన్ని కాంగ్రెస్ హైజాక్ చేయాలనుకుంది. డిసెంబరు 19న జరిగిన సమావేశంలో.. ఇండియా కూటమికి నాయకత్వం వహించడానికి మల్లికార్జున పేరును ప్రధానమంత్రిగా ప్రతిపాదించారు. గతంలో జరిగిన సమావేశంలో ప్రధాని అభ్యర్థి ఎవరనేది ముందుగా ప్రకటించకుండానే ఇండియా కూటమి పనిచేస్తుందని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఇప్పుడు ఆ నిర్ణయాన్ని తుంగలోకి తొక్కారు.' అని జెడియు పార్టీ సీనియర్ నాయకుడు చెప్పారు.

**సీట్ల పంపకాలపై కాలయాపన..**

'సీట్ల పంపకాల విషయాన్ని ఎటూ తేల్చకుండా నాన్చుతూ వచ్చింది. ఈ విషయాన్ని లాగుతూనే వస్తోంది. సీట్ల పంపకాన్ని త్వరగా పూర్తి చేయాలని అనేక సందర్భాల్లో చెప్పినా కాంగ్రెస్ పార్టీ పట్టించుకోలేదు. ఇండియా కూటమి వద్ద బిజెపికి వ్యతిరేకంగా పోరాడే ప్రణాళికలు లేవు' అని ఆయన చెప్పుకొచ్చారు. ఇక, ఇండియా కూటమి ప్రధానమంత్రిగా మల్లికార్జునఖర్గే పేరును తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ప్రతిపాదించారని , నితీష్ కుమార్ కన్వీనర్ పదవిని తిరస్కరించడంతో ఖర్గేను ప్రతిపక్ష కూటమి చైర్‌పర్సన్‌గా ఎన్నుకున్నారని జెడియు చెబుతున్నారు. మహఘట్‌బంధన్ కూటమిలో నితీష్ కుమార్‌ను అగౌరవపరిచారని, నితీష్ తన ఉనికి కోసమే ఈ నిర్ణయం తీసుకున్నారని నేతలు వెల్లడించారు.

**కాంగ్రెస్ ఫైర్..**

నితీష్‌కుమార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడంతోపాటు.. ఇండియా కూటమి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. దీనిపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. కాంగ్రెస్ సీనియర్ నేత జైరాంరమేష్ మాట్లాడుతూ.. నితీష్‌కుమార్ నిష్క్రమణతో ఇండియా కూటమికి వచ్చే ముప్పు ఏమీ లేదన్నారు. నితీష్‌ను ఊసరవెల్లితో పోలుస్తూ తీవ్ర విమర్శలు చేశారు. నితీష్‌కుమార్ ఊసరవెల్లితో పోటీ పడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. ఇండియా కూటమి నిర్వహించిన అన్ని సమావేశాలకు ఆయన హాజరయ్యారని, ఆయనకు చాలా ప్రాధాన్యత ఇచ్చామని జైరాంరమేష్ చెప్పారు. 'ఎన్నికలు సమీపిస్తున్నాయి. భారతదేశ భవిష్యత్ ప్రమాదంలో ఉంది. కానీ, ఇండియా కూటమి భవిష్యత్‌కు వచ్చిన ధోకా ఏమీలేదు. బిజెపి కొనసాగితే.. ఆ ప్రభుత్వం చాటున ఆర్ఎస్ఎస్ భావజాలం కొనసాగితే ఒక సమాజంగా, ఒక దేశంగా భారతదేశం భవిష్యత్ ప్రమాదంలో పడిపోతుంది' అని జైరాంరమేష్ పేర్కొన్నారు. నితీష్ పోతే వచ్చే నష్టమేమీ లేదని, ఇండియా కూటమి మరింత బలోపేతమవుతుందన్నారు.

**మమత లేకుండా కూటమి లేదు..!**

ఇదే సమయంలో మమతాబెనర్జీపైనా జైరాం రమేష్ ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు. ఇండియా కూటమి మరింత బలపడుతుందని మమతా బెనర్జీ స్వయంగా చెప్పారని పేర్కొన్నారు. తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి లేకుండా ఇందియా కూటమిని ఊహించుకోలేమని ఆయన అన్నారు. కాగా, భారత్ జోడో న్యాయ్ యాత్రపై నితీష్ అంశం ఏమాత్రం ప్రభావం చూపబోదని ఆయన అన్నారు. బీహార్ ప్రజలు నితీష్‌కు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. నితీష్‌కుమార్, బిజెపి మహాఅయితే ఒకటి రెండు రోజులు వార్త కథనాల్లో టాప్‌లో ఉంటారు. ఆ తర్వాత ప్రజలే వారికి బుద్ధి చెబుతారని ఆయన పేర్కొన్నారు.



# శ్రీరాముడిపాలన రాజ్యాంగ నిర్మాతలకు స్ఫూర్తి

## మన్‌కీబాత్‌లో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, జనవరి 28:** అయోధ్యలో అత్యంత వైభవంగా ప్రారంభం అయిన రామమందిర అంశాన్ని ప్రధాని నరేంద్రమోడీ ఆదివారం మన్‌కీబాత్‌లో ప్రస్తావించారు. మందిరం దేశప్రజలను ఎలా సమైక్యంచేసిందనే అంశాన్ని ఆయన ప్రస్తావించారు. శ్రీరాముడి పాలన మన రాజ్యాంగ నిర్మాతలకు స్ఫూర్తిగా నిలిచిందని గుర్తుచేసారు. లోతైన చర్చలతో రూపొందించిన భారత రాజ్యాంగంలోని మూడవ అధ్యాయంలో భారత పౌరుల ప్రాథమిక హక్కులను వివరించడం జరిగిందని ప్రధానిచెప్పారు. ఈక్రమంలోనే మన రాజ్యంగ నిర్మాతలు శ్రీరాముడు, సీత, లక్ష్మణులను వర్ణిస్తూ ఆయా చిత్రాలను అధ్యాయ ప్రారంభంలో ఉంచడం ఆసక్తికరమని అన్నారు. అయోధ్యలో రాముడి విగ్రహానికి ప్రాణప్రతిష్ట కార్యక్రమం దేశ పౌరులను సమైక్య పరిచిందని అన్నారు.

దేశప్రజల మనోభావాలు ఒకేలా ఉన్నాయని ప్రతి ఒక్కరి హృదయంలో రాముడు ఉన్నాడని చాటిచెప్పారని పేర్కొన్నారు. ఈ సమయంలో దేశవ్యాప్తంగా వివిధప్రాంతాల్లోని ప్రజలు రామ భజనలు చేసారని, 22న సాయంత్రం దేశమంతటా రామ్‌జ్యోతి వెలిగించి దీపావళి జరుపుకున్నారని గుర్తుచేసారు. ఇక ఈనెలలో జరిగిన రామాలయ ప్రారంభం రిపబ్లిక్‌డే పరేడ్,ఖేలో ఇండియా, యూత్‌గేమ్స్, పద్మా అవార్డులు వంటి కీలక అంశాలను మోడీ తన మన్‌కీబాత్ ప్రసంగంలోప్రస్తావన తెచ్చారు.



# అయోధ్యలో దర్శనవేళలు పొడిగించిన ట్రస్టు

**అయోధ్య, జనవరి 28:** అయోధ్యలో బాల రాముడిని దర్శించుకునే వేళలను ముందుకు జరిపించారు. రామమందిర ప్రాణప్రతిష్టతర్వాత తండోపతండాలుగా భక్తులు తరలిరావడంతో అయోధ్యకు రద్దీ గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిపోయింది. ఈనెల 25నుంచి కూడా రామ మందిరంలో దర్శన వేళలను ఉదయం ఆరు గంటలనుంచే ప్రారంభించాలని నిర్ణయించినట్లు అయోధ్య ట్రస్టువెల్లడించింది. 22వ తేదీతర్వాత నుంచి లక్షలాదిగాభక్తులు తరలి వస్తున్న సంగతి తెలిసిందే. ర్యాపిడ్ యాక్షన్‌ఫోర్స్, సిఆర్‌పిఎఫ్ సిబ్బంది ఆయోధ్య బందోబస్తుకు నియమితుల య్యారు. బస్తీ, గోండా, అంబేద్కర్‌నగర్, బారా బంకి, సుల్తాన్‌పూర్, అమేథి వంటి ప్రాంతాలకు వెళ్లే రోడ్లను సైతం భక్తుల రద్దీకి అనుగుణంగా బ్లాక్‌చేసారు.

అయోధ్యలో దేవాలయ ట్రస్టీప్రతి నిధులు ఉదయం ఆరునుంచి రాత్రిపదిగంటల వరకూ ప్రార్థనలు నిర్వహించుకునేందుకు అనుమతించింది. అలాగే 15 నిమిషాలు ఆరతి, భోగ్‌లకు మధ్యాహ్నం 12 గంటల సమయంలో సడలింపులు ఇచ్చింది. అంతకుముందు ఉదయం ఏడునుంచి సాయంత్రం ఆరుగంటలవరకే ఉన్నాయి. తాజాగా ఉదయం ఆరుగంటలనుంచి రాత్రి పదిగంటలవరకూ కూడా దర్శన వేళలను పొడిగించింది. దేశంలోని మారుమూల రాష్ట్రాల నుంచి కూడా అయోధ్య సందర్శనకు వస్తుండటంతో అయోధ్యపరిసరాల్లో భక్తుల తీవ్రత ఎక్కువగా ఉంది.

# విమానం ఆలస్యమైందని రెక్కపైకి ఎక్కి ప్రయాణికుడి డాన్సులు

**మెక్సికోసిటీ, జనవరి 28:** విమానం ఎంతకీ బయలుదేరడం లేదని చిరాకుపడిన ఒక ప్రయాణీకుడు ఎమర్జెన్సీ డోరు తెరుచుకుని రెక్కపైకి ఎక్కి హల్‌చల్ చేసాడు. మెక్సికో సిటీ ఇంటర్నెషనల్ ఎయిర్‌పోర్టులో ఈఘటన జరిగింది. ఏరో మెక్సికోకు చెందిన ఎఎం 672 విమానం గురువారం ఉదయం 8.42 గంటలకు గ్వాటమాలాకు బయలుదేరాల్సి ఉంది. కొన్ని కారణాలవల్ల విమానం నాలుగు గంటలపాటు ఆలశ్యంగా బయలుదేరాల్సి వచ్చింది. ఈలోపు ప్రయాణీకుల్లో ఒకరు తీవ్ర అసహనానికి గురయ్యారు. చివరకు విమానం ఎమర్జెన్సీ డోర్ తెరుచుకుని రెక్కపైకి ఎక్కేసాడు. ఇదిచూసి కంగు తిన్న సిబ్బంది వెంటనే తేరుకుని ఆతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత స్థానిక పోలీసులకు అప్పగించారు.

మరోవైపు విమానంలోని ఇతరప్రయాణీకులు ఎయిర్‌లైన్స్ పై మండిపడ్డారు. విమానం రెక్కపైకి ఎక్కిన వ్యక్తికి మద్దతు తెలిపారు. నాలుగు గంటలపాటు విమానంలోనే ఉండిపోవాల్సి వచ్చినా కనీసం మంచినీళ్లుకూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తంచేసారు. అయితే ఎయిర్‌లైన్స్ మానరతం ఈఘటనపై ఇంకా స్పందించాల్సి ఉంది.

## వచ్చే 2నుంచి హైదరాబాద్‌లో

# సిపిఐ జాతీయ సమితి మహాసభలు

## రాముడి పేరుతో గెలిచేందుకు మోడీ యత్నం: నారాయణ

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** ఓటమితోనే ఇండియా కూటమిని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బలహీన పర్చేందుకు ప్రయత్నిస్తోందని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ విమర్శించారు.సిపిఐ జాతీయ సమితి సమావేశాలు వచ్చే నెల 2వ తేది నుంచి 4 వరకు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను నారాయణ ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, పశ్యపద్మ, ఇటి నర్సింహతో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ పదేళ్ల కాలంలో సాధించింది ఏమీలేదని నారాయణ విమర్శించారు. అందుకే శ్రీరాముని పేరుతో గెలిచేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కేంద్రంలోని బీజేపీది మోస్ట్ క్రిమినల్ గవర్నమెంట్ అని నారాయణ విమర్శించారు. ఒక న్యాయనిపుణుడు కూడా ఇది క్రిమినల్ గవర్నమెంట్ అని చెప్పారని నారాయణ గుర్తు చేశారు. ముందస్తు ప్రణాళిక ప్రకారమే లోక్‌సభ ఎన్నిలక నోటిఫికేషన్ కంటేముందే మోడీ ప్రభుత్వం అయోధ్య రామాలయాన్ని ప్రారంభించేందుకు ప్రణాళికను రూపొందించుకున్నదన్నారు. వాస్తవంగా ఆలయం పూర్తికాకపోయినా ప్రారంభించారని విమర్శించారు. ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌తోపాటు జార్ఖండ్ సిఎంకి నోటీసులు జారీ చేశారని.. ఒక్కో ఎమ్మెల్యేకు రూ. 25 కోట్లు ఇచ్చేందేకు బిజెపి సిద్ధమవుతోందని నారాయణ మండిపడ్డారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు మోడీ ప్రతిజ్ఞ చేసినట్టుగా కనిపిస్తోందని విమర్శించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ విశాల దృక్పథంతో ఉండాలన్నారు. దేశంలోని ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని ముందుకు సాగాలని నారాయణ సూచించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు ఇద్దరూ కూడా బిజెపికి అనుకూలంగా ఉన్నారని నారాయణ విమర్శించారు. జగన్ కోడికత్తి కేసు, బాబుపై 17ఏ కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన సచివాలయం తరహా భవనాలను కెసిఆర్ అనుభవించలేకపోయారని నారాయణ అన్నారు. రాజకీయాల్లో అవినీతి, అసహనం పెరిగితే మంచిది కాదని హితవు పలికారు. తానే ముఖ్యమంత్రి అవుతానని కెటిఆర్ అనుకున్నారని.. సిఎం పదవి రాకపోయే సరికి ఇబ్బంది పడుతున్నారని ఒక ప్రశ్నకు సమాధానంగా నారాయణ చెప్పారు.




ఆదివారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న నారాయణ

# సిలిగురిమీదుగా భారత్‌జోడోయాత్ర ప్రారంభం


**కోల్‌కత్తా, జనవరి 28:** అసోం రాష్ట్రపర్యటన సందర్భంగా చెలరేగిన ఉద్రిక్తతలు, కార్యకర్తలపై లాఠీఛార్జి వంటి సంఘటనలతో నిలిచిన రాహుల్ జోడోయాత్ర మళ్లీ పునరుద్ధరించారు. పశ్చిమబెంగాల్‌లోని జల్పాయిగురి నుంచి రాహుల్ తిరిగి జోడో న్యాయ్ యాత్రను పునరు ద్ధరించారు. పశ్చిమబెంగాల్ రాష్ట్ర కాంగ్రెస్ అద్యక్షుడు అధిర్‌రంజన్‌చౌదరి యాత్రకు స్వాగతం చెప్పారు. అంతకుముందు సిలిగురిలోని బాగ్దోరా ఎయిర్‌పోర్టులో ఆయన రాహుల్ ఇతరప్రతినిధులకు స్వాగతం పలికారు. సిలిగురినుంచి జల్పాయిగురిజిల్లాకు నేరుగా వెళ్లిన రాహుల్ అక్కడినుంచే యాత్రను షురూచేసారు. బస్సుల్లోను, పాదయాత్రరూపంలో బయలుదేరిన యాత్ర రాత్రికి సిలిగురిలో బసచేస్తుంది. సోమవారం ఉత్తరప్రదేశ్‌లోని దినాజ్‌పూర్ జిల్లాలోని ఇస్లామ్‌పూర్‌కు చేరుతుంది. బీహార్‌లోకి ప్రవేశించేముందు యాత్ర యుపిలోని నియోజకవర్గాలు కూడా కవర్‌చేస్తుంది. తిరిగి ఈనెల 31వ తేదీ మళ్లీ బెంగాల్‌లోకి వస్తుంది. మాల్దామీదుగా ముర్షిదాబాద్‌నుంచి ప్రయాణించిన యాత్ర ఫిబ్రవరి ఒకటవ తేదీ రాష్ట్రంనుంచి పూర్తిగా వెళుతుంది.



ఈసందర్భంగా ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే బెంగాల్ సీఎం మమతా బెనర్జీకి లేఖరాస్తూ జోడోయాత్రను సజావుగా కొనసాగేందుకు అవసరమైన రక్షణ చర్యలు కలినపంచాలనికోరారు.జోడోన్యాయ్‌యాత్ర 6713 కిలోమీటర్లమేర కొనసాగుతుంది. 67 రోజులపాటు 110 జిల్లాల్లో 15 రాష్ట్రాల్లోప్రయాణించి చివరకు ముంబయిలో మార్చి 20 లేదా 21వ తేదీల్లో ముగుస్తుంది.

# తూర్పుతీరంవైపు ఉత్తర కొరియా క్రూయిజ్ క్షిపణులు

## సియోల్‌ను కవ్వించిన కిమ్




**సియోల్, జనవరి 28:** ఉభయ కొరియాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. క్షిపణి ప్రయోగాలతో ఉత్తరకొరియా కవ్వింపు చర్యలను కొనసాగిస్తోంది. ఆదివారం ఉదయం మరోసారి తూర్పుతీరం దిశగా పలు క్రూజ్ క్షిపణులు ప్రయోగించినట్లు దక్షిణ కొరియా సైన్యం తెలిపింది. ఇవి తమ దేశంలోని ప్రధాన సైనిక స్థావరాల మీదుగా వెళ్లినట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది. దీనిని యుఎస్ నిఘా విభాగం క్రూడా ధ్రువీకరించింది. నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు, ఉత్తర కొరియా కదలికలు గమనించేలా తమ రక్షణ విభాగం అమెరికాతో కలిసి పనిచేస్తోందని సియోల్ ఒక ప్రకటనలో తెలిపింది. అయితే ప్యాంగ్‌యాంగ్ ఎన్ని క్షిపణులను ప్రయోగించిందనే సమాచారాన్ని మాత్రం వెల్లడించలేదు.

వారం రోజుల వ్యవధిలో ఇది రెండో కవ్వింపు చర్య. గతవారం కిమ్ జోంగ్ ఉన్ ప్రభుత్వం 'పుల్వాసల్-3-31' అనే వ్యూహాత్మక క్రూజ్ క్షిపణిని పరీక్షించింది. దానికి అణ్వాయుధ సామర్థ్యం ఉందని ప్రకటించింది. తమ సరిహద్దుల్లో అమెరికా, దక్షిణ కొరియా గత వారం ఉమ్మడి సైనిక విన్యాసాలు నిర్వహించడాన్ని ప్యాంగాంగ్ ఖండించింది. వాటికి ప్రతిచర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించినట్లు ఆదివారం ఉదయం ఆ దేశ మీడియా సంస్థ కెసిఎన్ఎ తెలిపింది.

ఈ ప్రకటన వెలువడిన కొద్ది నిమిషాల్లోకే క్షిపణి ప్రయోగాలు జరిగినట్లు వెల్లడించింది. కొంతకాలంగా అమెరికా సహా దాని మిత్ర దేశాలతో ఉత్తరకొరియా ఘర్షణలకు దిగుతోంది. భవిష్యత్తులో ప్యాంగ్‌యాంగ్ మరిన్ని కవ్వింపు చర్యలకు పాల్పడే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు పొరుగు దేశాలతో కిమ్ యుద్ధానికి సిద్ధమవుతున్నట్లు ఎలాంటి సంకేతాలు లేవని అమెరికా, దక్షిణ కొరియా చెబుతున్నాయి. రష్యా సహకారంతోనే ఉత్తర కొరియా క్షిపణి సామర్థ్యాన్ని పెంచుకుంటోందని ఆరోపించాయి.

# రాహుల్‌డూప్ వివరాలు త్వరలోనే తేలుస్తా

## అసోం సిఎం హిమంత బిశ్వశర్మ



**గువాహతి, జనవరి 28:** కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్ గాంధీపై అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ మరోసారి మండిపడ్డారు. భారత్‌జోడో న్యాయ్ యాత్రలో రాహుల్ డూప్ ఉన్నారని, ఆతడి వివరాలను త్వరలో బయట పెడతానని అన్నారు. సోనిత్‌పుర్‌జిల్లాలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలుచేసారు. అచ్చం రాహుల్‌లా కనిపించే వ్యక్తి ఈ యాత్రలో ఉన్నారంటూ మీడియా ప్రచురించిన కథనాలను ఆయన ప్రస్తావించారు. తాజాగా ఇదే విషయమై విలేకరులు ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి మాట్లాడుతూ నేను వాస్తవాలు మాత్రమే చెపుతా. రాహుల్‌గాంధీ డూప్ వివరాలతో సహా ఆతడిపేరునూ వెల్లడిస్తా. అయితే దీనికి కొంత సమయం పడుతుంది. ముఖ్యమైన పనిపై నేను దిబ్రూగఢ్ వెళ్లాల్సి ఉంది. గువాహటికి చేరుకున్న వెంటనే అందరికి తెలియజేస్తా అంతవరకూ వేచి చూడాలని కోరారు. గువాహతి సరిహద్దు వద్ద పోలీసులకు రాష్ట్రపోలీసులకు మధ్య వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే. దీనితో రాహుల్ సహా మరికొందరిపై ఎఫ్ఐఆర్ నమోదయింది.

ఈ కేసులకు సంబంధించి లోక్‌సభ ఎన్నికలు పూర్తయిన తర్వాత అరెస్టులు ఉంటాయని హిమంత వెల్లడించారు. జనవరి 14న మణిపూర్‌లోని తౌబాల్‌జిల్లానుంచి ప్రారంభించిన జోడోయాత్ర 110 జిల్లాలు 100 లోక్‌సభ స్థానాలమీదుగా 67 రోజులపాటు కొనసాగనున్నది. ప్రస్తుతం పశ్చిమబెంగాల్‌లో యాత్ర కొనసాగుతోంది.

# ఒకేసారి మూడు ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చిన ఇరాన్

**టెహ్రాన్, జనవరి 28:** ఇరాన్ ఆదివారం ఏకకాలంలో మూడు ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చింది. ఈ విషయాన్ని అక్కడి ప్రభుత్వ మీడియా పేర్కొంది. దేశీయంగా అభివృద్ధి చేసిన సిమోర్గ్ రాకెట్ వాటిని 450 కిలోమీటర్ల ఎత్తున ఉన్న కక్ష్యలోకి చేర్చింది. రోదసిలోకి పంపిన వాటిలో 35 కిలోల బరువున్న ఉపగ్రహం ఒకటి ఉండగా.. మిగిలిన రెండూ 10 కిలోల లోపు బరువున్న నానో శాటిలైట్లు. వీటితో జియో పొజిషనింగ్ టెక్నాలజీ, కమ్యూనికేషన్లను పరీక్షించనున్నారు.

వీటిల్లో పెద్ద ఉపగ్రహాన్ని 'మహ్ద'గా.. మిగిలిన వాటిని కహ్యాన్-2, హాతెఫ్-1 అని వ్యవహరిస్తున్నారు. వీటిని ఇరాన్ స్పేస్ ఏజెన్సీ రూపొందించింది. వివిధ రకాల పేలోడ్‌లను అంతరిక్షంలోకి చేర్చడంలో సిమోర్గ్ రాకెట్ కచ్చితత్వాన్ని ఈ సందర్భంగా పరీక్షించారు. ఈ నెలలోనే ఇరాన్ సొరయా అనే 50 కిలోల బరువున్న ఉపగ్రహాన్ని 750 కిలోమీటర్ల ఎత్తున్న కక్ష్యలోకి పంపించారు. దీనిని ఆ దేశానికి చెందిన అత్యున్నత సైనిక విభాగమైన ఐఆర్‌జిసి తయారుచేసింది. అమెరికా, ఐరోపా దేశాల్లో ఈ ప్రయోగం ఆందోళనలు పెంచింది. ఇలాంటి సాంకేతికతనే దీర్ఘశ్రేణి బాలిస్టిక్ క్షిపణుల్లో కూడా వాడుతుందని అవి ఆరోపించాయి. ఈ నేపథ్యంలో పలు దేశాలు టెహ్రాన్ చర్యను ఖండించాయి.

కానీ, తాము శాంతియుతంగా అభివృద్ధి సాధించడానికే వీటిని వాడతామని ఇరాన్ సమర్థించుకుంది. రాత్రివేళ జరిగిన తాజా ప్రయోగానికి సంబంధించిన దృశ్యాలను ప్రభుత్వ టివి చానెళ్లలో ప్రసారం చేశారు. సెమ్నాన్ ప్రావిన్స్‌లోని ఇమామ్ ఖొమైని స్పేస్ పోర్టులో దీనిని నిర్వహించినట్లు ఓ ఆంగ్ల వార్తాసంస్థ పేర్కొంది. సిమోర్గ్ రాకెట్ ప్రాజెక్టులో గతంలో చేసిన ఐదు ప్రయోగాలు విఫలం అయ్యాయి.

# నితీశ్ ప్రభుత్వ జీవితకాలం తక్కువే

## ప్రశాంత్ కిశోర్



**పాట్నా, జనవరి 28:** బీహార్‌లో ఇండియాకు గుడ్‌బై చెప్పి ఎన్డీయే గూటికిచేరి తొమ్మిదోసారి సీఎంగాప్రమాణంచేసిన నితీష్‌కుమార్‌ప్రభుత్వం ఎంతోకాలం నిలవదని ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్ పేర్కొన్నారు. జెడియు బిజెపి కూటమి ఎక్కువకాలం నిలవదంటూ జోస్యం చెప్పారు. ఈ ప్రభుత్వం జీవితకాలం కొన్ని నెలలు మాత్రమేనన్నారు. వచ్చే ఏడాది రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలవరకూ కొనసాగే అవకాశాలు తక్కువేనని అన్నారు. సార్వత్రిక ఎన్నికలు జరిగిన ఆరునెలల్లో ఈ మార్పు వస్తుందని, ఈ విషయం లిఖిత పూర్వకంగా నిరూపిస్తానని అన్నారు. 2022లో ఎన్డీయే కూటమినుంచి తొలిగిన నితీశ్‌కుమార్ ఆర్జేడీతో కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసారని ఇలాగే కొనసాగితే లోక్‌సభ ఎన్నికల్లో కేవలం ఐదు సీట్లుకూడా రావని గతంలో తనతో చెప్పారని ప్రశాంత్‌కిశోర్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో నితీష్ ఏ పార్టీతోకలిసి పోటీచేసినా 20 సీట్లకంటే ఎక్కువ రాబట్టుకోలేరన్నారు. అంతకంటే ఎక్కువ సీట్లు వస్తే తాను రాజకీయాలనుంచి వైదొలుగుతానని చెప్పారు.

# దేశంలో కరోనా తాజాకేసులు-182

## ఒకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జనవరి28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 182 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఒక్కరు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,25,076కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,90,106 మంది కోలుకోగా 1525మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,445కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.

# హైకోర్టులో ఎన్నికల పిటిషన్లు

## ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించిన ఓడిన అభ్యర్థులు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** డిసెంబర్‌లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో తమ ప్రత్యర్థులు ఎన్నికల కమిషన్‌ను తప్పుదోవ పట్టించి గెలిచారని, న్యాయం చేయాలని అభ్యర్థిస్తూ పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఎన్నికల పిటిషన్లను దాఖలు చేశారు. ఇప్పటి వరకు దాదాపు 20 కి పైగా పిటిషన్లు దాఖలైనట్లు సమాచారం. 2018 లో జరిగిన ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థులు దాదాపు 35 మందికి పైగా ఎన్నికల పిటిషన్లు దాఖలు చేయగా వాటిలో ఇంకా 15 పిటిషన్లపై విచారణలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. వాటికి సంబంధించిన తుది తీర్పులు ఇంకా రాలేదు .. ఈ లోగా 2023 లో ఉన్నికల షెడ్యూల్ రావడంతో నవంబర్ 30 శాసనసభ ఎన్నికలు జరిగాయి, గత నెల డిసెంబర్ 7 న ఫలితాలు వెలువడిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో ఓటమిపాలైన అభ్యర్థులు పలు కారణాలు చూపుతూ న్యాయం కావాలని ఉన్నత న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. ఎన్నికల్లో తప్పుడు అఫిడవిట్లు దాఖలు చేశారని, ఎన్నికల కమిషన్‌ను తప్పుదోవపట్టించారని, వివి ప్యాట్లు లెక్కించడంలో పొరపాట్లు జరిగాయని, కొన్ని పోలింగ్ బూత్‌లలో అధికారులు ప్రత్యర్థులకు సహకరించారని తదితర కారణాలను ఎత్తి చూపుతూ పిటిషన్లు వేశారు. గద్వాలలో బిఆర్ఎస్ అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఎన్నికను సవాల్ చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన సరిత యాదవ్ , సిరిసిల్ల నుంచి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన కె తారకరామారావు ఎన్నికల అఫిడవిట్‌లో తన కుమారుడు కె హిమాన్షురావుని డిపెండెంట్‌గా చూపించలేదని కాంగ్రెస్ తరపున పోటీ చేసి ఓడిపోయిన హైకోర్టు న్యాయవాది కేకే మహేందర్ రెడ్డి పిటిషన్ వేశారు. సిద్దిపేటలో బిఆర్ఎస్ అభ్యర్థి టి హరీష్ రావు ఎన్నికను సవాల్ చేస్తూ బిఎస్పి అభ్యర్థి చక్రధర్ గౌడ్, హుజూరాబాద్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్ రెడ్డి ఎన్నికను సవాల్ చేస్తూ బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన ఈటల రాజేందర్ పిటిషన్లు వేశారు. అదే విధంగా జూబ్లీ హిల్స్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపినాథ్ ఎన్నికను సవాల్ చేస్తూ కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన అజారుద్దీన్‌తో పాటు ఆసిఫాబాద్, కొత్తగూడెం, పటాన్ చెరు, కూకట్‌పల్లి తదితర నియోజకవర్గాలకు సంబంధించి కూడా పిటిషన్లు దాఖలయ్యాయి.

# ఆదర్శ జిల్లాగా పెద్దపల్లిని తీర్చిదిద్దాలి



### ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

### అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజాసొమ్ము బద్దంగా పనిచేస్తూ ఆదర్శవంతమైన జిల్లాగా పెద్దపల్లిని తీర్చిదిద్దాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, శాసన సభ్యులు చింతకుంట విజయ రమణా రావు, మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, అదనపు కలెక్టర్లు జె.అరుణశ్రీ, శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి జిల్లా, డివిజన్ అధికారులతో సమీక్షించారు. ముందుగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను అమలు చేయడంలో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలోనే ముందంజలో ఉంటుందని, మంత్రి ఆదేశాల మేరకు విద్య, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందే విధంగా కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా గ్యారెంటీ పథకాలపై దరఖాస్తులు స్వీకరించి, వంద శాతం ఆన్‌లైన్‌లో నమోదు చేశామన్నారు. 10వ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పక్కా కార్యాచరణ రూపొందించుకొని అమలు చేస్తున్నామని అన్నారు. ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులలోనే రెండు గ్యారెంటీ పథకాలను ప్రభుత్వం అమలుచేసిందని అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం విజయవంతంగా నడుస్తున్నదని, ఇప్పటి వరకు 10 కోట్ల పైగా జీరో టికెట్లను జారీ చేశామని, మహిళా సాధికారత దిశగా మహాలక్ష్మి, ఉచిత బస్సు ప్రయాణం పథకం ఉప యోగపడుతుందని అ న్నారు. ప్రభుత్వ పథకా లను అమలు చేయడంలో చిత్తశుద్ధి కనబరిచిన పెద్దపల్లి జిల్లా అధికారులను ప్రత్యేక అభినందనలు తెలుపుతూ, ఇదే స్ఫూర్తితో ముం దుకు సాగాలని మంత్రి పేర్కొన్నారు. విద్య, వైద్య రంగాలపై కలెక్టర్ ఉన్నతాధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వ్యవసాయ శాఖలో రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా అవగాహన కల్పించాలని, రాబోయే సమ్మక్క సారలమ్మ జాతరలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. జిల్లా అధికారులు కోసం రిక్రియేషన్ క్లబ్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని మంత్రి కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో పని చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ స్థానికంగా కార్పొరేషన్ బల్దియాలకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని కోరారు. సమావేశంలో జిల్లా సిఈవో శ్రీనివాస్, డిఆర్‌డిఓ శ్రీధర్, జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే.ప్రమోద్ కుమార్, మంథని ఆర్డీఓ కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ తూము రవీందర్, ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ రమాకాంత్ తదితరులున్నారు.

## 'మహాలక్ష్మి' మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వ వరం

### 45 రోజుల్లో 12 కోట్ల మంది ప్రయాణం

### టిఎస్ఆర్టీసి ఎండి సజ్జనార్

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త :** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయమని టీఎస్ఆర్టీసీ ఎండీ విసి సజ్జనార్ అన్నారు. ఈ పథకం రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందించిన వరం లాంటిదని పేర్కొన్నారు. నాంపల్లిలోని తెలుగు వర్సిటీలో బ్లైండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నిర్వహించిన లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకల్లో సజ్జనార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంలో భాగంగా 45 రోజుల్లో 12 కోట్ల మందికి పైగా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారని తెలిపారు. ఉచిత ప్రయాణం కారణంగా వికలాంగులకు కేటాయించిన సీట్లలో కూడా మహిళలు కూర్చుంటున్నారు. ఆర్టీసీ బస్సుల్లో వికలాంగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు నా దృష్టికి వచ్చాయని, త్వరలో 2375 కొత్త బస్సులు అందుబాటులోకి రానున్నాయని వెల్లడించారు. అప్పుడు కొంత వెసులుబాటు కలుగుతుందని అవసరమైతే వికలాంగుల కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసే విధంగా ఆర్టీసీ యాజమాన్యం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. అసిస్టెంట్, ఎంక్వయిరీ రూమ్ ఉద్యోగాల్లో అంధులకు అవకాశం ఇస్తామని ఈ సందర్భంగా సజ్జనార్ వెల్లడించారు.

## రేషన్ కార్డులకు ఇ-కెవైసి

## ఫిబ్రవరి ఆఖరు వరకు పొడగింపు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** రేషన్‌కార్డుల ఇ-కెవైసి గడువును కేంద్ర ప్రభుత్వం పొడగించింది. ప్రస్తుత గడువు జనవరి 31తో ముగియనుంది. అనేక రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ మొత్తం పూర్తి కాలేదు. ఈ నేపథ్యం లో రేషన్‌కార్డులను ఆధార్ నెంబర్‌తో అనుసంధానించే గడువును ఫిబ్రవరిఆఖరువరకు కేంద్రం పెంచింది. ఈ నేపథ్యంలో తెలంగాణలో రేషన్ కార్డుల ఈ కెవైసి గడువును కూడా పెంచింది. రాష్ట్రంలో ఇ-కెవైసి 75.76శాతం పూర్తయింది. ఫిబ్రవరి నెలాఖరు నాటికి 100శాతం పూర్తిచేయాలని పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ అధికారులను ఆదేశించారు.

# పార్లమెంట్ అభ్యర్థుల ఎంపిక కసరత్తు షురూ

**హైదరాబాద్, జనవరి 28,ప్రభాతవార్త:** పార్లమెంట్ దిగువ సభకు రానున్న అరువై రోజుల్లో ఎన్నికలు జరగబోతుండటంతో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపికపై దృష్టిసారించింది. సోమవారం జిల్లా కాంగ్రెస్ కమిటీల నుంచి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి ఆయా జిల్లాలోని పార్లమెంట్ సెగ్మెంట్‌లో పోటీకి ఉత్సాహం చూపే అభ్యర్థుల పేర్లు వారి బలాబలాల వివరిస్తూ నివేదికలు రానున్నాయి. రాష్ట్రంలో 17లోక్‌సభ నియోజకవర్గాలు ఉన్నాయి. 14 జనరల్ కేటగిరి రెండు ఎస్సీ, రెండు ఎస్టీ సామాజికవర్గంకు రిజర్వ్‌చేయబడిన లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌కు అనుగుణంగా పార్లమెంట్‌కు రెండేసి అసెంబ్లీ టికెట్లు ఇవ్వని కారణంగా ఈ సారి జనరల్ స్థానాలలో బిసిలకు అత్యధిక సీట్లు లేదా కనీసం సగం సీట్లయినా ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీలో వెనకబడిన తరగతులవారు గొంతు పెంచుతున్నారు. జనరల్ కేటగిరి లోక్‌సభస్థానం నుంచి టికెట్టు ఆశించే వారి సంఖ్య సగటున ఐదుగురు వున్నారు. అయితే ఇందులో ప్రతి నియోజకవర్గంలో సగటున ఒక బిసి అభ్యర్థి టికెట్టు ఆశించడం గమనార్హం. మంగళవారం ప్రదేశ్ ఎన్నికల కమిటీ ఆ జాబితాతో సమావేశమై అటు భారత కాంగ్రెస్ కమిటీకి జాబితాను నివేదిస్తుంది. ప్రదేశ్ కాంగ్రెస్ ఈసారి కూడా సామాజిక కోణం కంటే గెలుపును ప్రాధాన్యత ఇవ్వాలనే దృఢసంకల్పంతో ఉంది. తెలంగాణలో ఎన్ని ఎక్కువసీట్లు గెలిస్తేకాంగ్రెస్‌కు కేంద్రంలో అధికారం చేపట్టడానికి అంత చేరువ అవుతుందనే నమ్మకంతో ఈ నిర్ణయం తీసుకుంటున్నారు. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన మార్చి రెండో వారంలోగా వెలువడే ఇవ్వాలని ఆదేశించారు. వీలైనంత త్వరగా ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి టిపిసిసి చర్యలు చేపట్టింది. లోక్‌సభ షెడ్యూల్ ఒకవేళ ఫిబ్రవరి నెలలో వచ్చినా సిద్ధంగా ఉండేలా సిఎం

### 30న ప్రదేశ్ ఎన్నికల కమిటీ సమావేశం

### జిల్లా కాంగ్రెస్ కమిటీల నుంచి

### అభ్యర్థుల జాబితా నివేదన నేడు

అవకాశాలు వుండటంతో అటు భారత కాంగ్రెస్ గెలుపు గుర్రాలను బరిలో నిలిపేందుకు కసరత్తును ప్రారంభించింది. దేశంలోని అని ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీలను ఎన్నికలకు సమాయత్త పరచడానికి ఇప్పటికే రాహుల్‌గాంధీ తూర్పుభారత దేశం నుండి పశ్చిమ భారతం వైపు భారత్ జోడో న్యాయ యాత్ర చేపడుతున్నారు. మరోవైపు ఏఐసిసి ఇప్పటికే దిగువ సభకు పోటీ చేసే అభ్యర్థుల జాబితా సిద్ధం చేయాలని అన్ని పిసిసిలకు ఆదేశాలు జారీచేసింది. తెలంగాణ ముఖ్యమంత్రి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఏఐసిసి ఆదేశంమేరకు పార్లమెంట్‌కు పోటీ చేయాలని ఉత్సాహపడే ఔత్సాహికుల జాబితాను సేకరించే పనిలో దృష్టి కేంద్రీకరించారు. అందులో భాగంగా జిల్లా కాంగ్రెస్ కమిటీలను ఔత్సాహికుల జాబితాను సిద్ధం చేసుకుంటున్నారు. డిసిసి పంపిన జాబితాలోని పేర్లపై కూడా సర్వే చేయించాలని టిపిసిసి నిర్ణయించింది. సామాజిక సమీకరణాల దృష్ట్యా పెట్టుకొని జాబితాను రూపొందించాలని సీనియర్ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. శాసనసభ ఎన్నికలలో ఓటమి పొందిన వారికి లోక్‌సభ ఎన్నికలలో అవకాశం ఇవ్వకూడదని ఏఐసిసి నియమం పెట్టడం కూడా గత ఎన్నికల్లో ఓడిపోయి లోక్‌సభ సీట్లు ఆశించేవారి ఆశలపై నీళ్ళు కుమ్మరించినట్లు అయింది. పార్టీకి బలమైన అభ్యర్థులు లేని చోట మాట్ల ఇవ్వాలని ఓటమి చెందిన నేతలు అంటున్నా వారి సేవలను ప్రచారంకు మాత్రమేవాడుకోవాలని స్పష్టంగా హైకమాండ్ సూచించింది. దీనితో జాబితారూపకల్పన గెలుపు అనే ప్రాతిపదికనే జరుగుతుందని అంతా భావిస్తున్నారు.

# తెలంగాణలో బిజెపి ఒంటరిగానే పోటీ

### ఇండియా కూటమి చెల్లాచెదరవుతుంది

### బిజెపి ఎంపి డా.లక్ష్మణ్



ఆదివారం బిజెపి రాష్ట్రకు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న పార్టీ ఎంపి డా. లక్ష్మణ్

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీకి పెరుగుతున్న ఆదరణ చూసి, దేశంలో మరోసారి నరేంద్రమోడి ప్రధాని అవుతారనే ఆక్కసుతో ఇండియా అలయెన్స్‌గా ఏర్పడిం దని, ఆ ప్రతిపక్ష పార్టీల కూటమి ఇప్పుడు ఒక్కొక్కటిగా చెల్లాచెదరవుతున్నాయని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. అది ఇండియా కూటమి కాదు, ఘమండియా ఘట్ బంధన్‌గా అభివర్ణించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ దేశంలో కుటుంబ పార్టీలకు కాలం చెల్లిందన్నారు. మూడోసారి కూడా మోడి ప్రధాని అవుతారనే ఆక్కసుతో కాంగ్రెస్ పార్టీతో పాటు కొన్ని ప్రతిపక్ష పార్టీలు కూటమిగా ఏర్పాడ్డాయని, కూటమిగా ఏర్పడిన పార్టీలకు నీతి లేదు, ప్రధాని నేతా లేరు అన్నారు. పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రి మమతాబెనర్జీ కూడా ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తామని స్పష్టం చేశారన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ, పంజాబ్, ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేదని చెప్పిందన్నారు. యుపిలో అఖిలేష్ యాదవ్ కాంగ్రెస్ ప్రభావం ఎంతా అంటూ విభేదించారన్నారు. కుటుంబ పార్టీలన్ని కూటమిగా ఏర్పడి నేడు అదే కూటమి ముక్కలవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నెహ్రూ, గాంధీ కుటుంబం కోసమే పనిచేస్తుందన్నారు. పేదల సంక్షేమం కోసం చిట్టచివరి వరకు సంక్షేమం దరిచేర్చేలా నరేంద్రమోడి ప్రభుత్వం దేశ వ్యాప్తంగా 32లక్షల కోట్ల రూపాయల వరకు పేదల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. సామాజిక న్యాయం కోసం సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ నినాదంతో కుల, మత వర్గాలకు అతీతంగా నరేంద్రమోడి పాలన అందిస్తున్నారన్నారు. కెసిఆర్ కుటుంబ అవినీతి, అహంకారం పట్ల ఆక్రోశానికి గురైన ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ఓడించారా న్నారు. అది కాంగ్రెస్ విజయం కాదన్నారు. తెలంగాణ సంపదనను దోచుకోవడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తుందన్నారు. తెలంగాణలో బిజెపి ఒంటరిగా పోటీ చేస్తుందన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు నరేంద్రమోడీ అభివృద్ధిని చూసి గెలిపించాలన్నారు.



# కెసిఆర్ ఫామ్‌హౌజ్‌పై దాడిచేస్తే వందల కోట్లు బయటకొస్తాయ్

### కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు డబ్బులతో కవిత ఎర

### కాంగ్రెస్ టిపిసిసి ప్రచార కమిటీ కన్వీనర్ మధుయాష్కీ

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి క్యకుంట్ల చంద్రశేఖర్‌రావు ఫామ్‌హౌజ్‌పై దాడి చేస్తే వందల కోట్లు బయటపడుతాయని కాంగ్రెస్ నేత మధుయాష్కీ గౌడ్ జోస్యం చెప్పారు. ఢిల్లీలో తెలంగాణ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధిగా మల్లు రవి బాధ్యతలు స్వీకరించే కార్యక్రమానికి ఆదివారం హాజరైనా మధుయాష్కీగౌడ్ మాట్లాడుతూ 'కెసిఆర్ కుటుంబం దోచుకొని, దాచుకున్న దాంట్లో మోడికి కప్పం కట్టారని ఆరోపించారు. కల్వకుంట్ల కుటుంబం అవినీతిలో బిజెపికి భాగస్వామ్యం కూడా ఉందని మధుయాష్కీ విమర్శించారు. సమ్మక్క సారక్క పర్యటనకు వెళ్లిన కవిత కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు డబ్బులను ఎరగా చూపిం చని మధుయాష్కీ ఆరోపణలు చేశారు. పలువురు ఎమ్మెల్యేలతో మంతనాలు జరిపిందని ఆయన ఆరోపించారు. రాజ్యాంగబద్దంగా ఎన్నికైన సిఎంపై కెటిఆర్ సంస్కారహీనంగా మాట్లాడుతు న్నారని విమర్శించారు. బిఆర్ఎస్ నేతలు అధికారం కోసం గుంటనక్కల్లా ఎదురు చూస్తున్నారని ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ విడిపోయి చాలా మంది సిద్ధంగా ఉన్నారు. కానీ తాము ఎవ్వరిని పార్టీలోకి తీసు కోవడంలేదని అన్నా రు. బిఆర్ఎస్ మా ఎమ్మెల్యేలను కొనే దుకు ప్రయత్నిస్తుం దని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంను వచ్చిన ఢోకాలేదని అన్నారు.

# కెసిఆర్ ఉద్యమాలు అందరికీ స్ఫూర్తిదాయకం

### కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి

### మధ్యప్రదేశ్‌లో పీడిత్ అధికార్ యాత్రలో పాల్గొన్న కల్వకుంట్ల కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 28:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ చేసిన ఉద్యమాలు అందరికీ స్ఫూర్తి దాయకమని,కెసిఆర్ స్ఫూర్తితో ఓబిసీ హక్కుల సాధన ఉద్యమం సాగాలని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. కెసిఆర్‌లా పట్టు దలతో, కార్యదీక్షతో చేసే ప్రతి ఉద్యమం ఫలితాన్ని ఇస్తుందని తెలిపారు. కెసిఆర్‌ని ఆదర్శంగా తీసుకొని ఓబిసీ హక్కుల కోసం మధ్యప్రదేశ్‌లో పోరాటాన్ని మొదలు పెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఉండాలని అభిప్రాయ పడ్డారు. బీసీ కులగణన చేపట్టాలని,చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. దతియా జిల్లా కేంద్రం నుంచి ఓబీసీ హక్కుల ఫ్రంట్ వ్యవస్థాపకుడు దామోదర్ సింగ్ యాదవ్ తలపెట్టిన పీడిత్ అధికార్ యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆదివారంనాడు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళా రిజర్వేషన్ చట్టం పోస్ట్ డేటెడ్ చెక్కు వంటిదని విమర్శించారు. కేంద్రంలో ఓబీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్నప్పుడు ఓబీసీలకు కాంగ్రెస్ ఎందుకు న్యాయం చేయలేదని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలన్నారు. బీసీల కులగణన వెంటనే చేపట్టాలన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 సంవత్సరాలు సిఎంగా ఉండి అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో మంచి పనులు చేశారని, ముఖ్యంగా రైతుల కోసం కెసిఆర్ చేసినన్ని కార్యక్రమాలు ఎవరూ చేయలేదని చెప్పారు. తెలంగాణను సిఎం కెసిఆర్ పారిశ్రామికంగా అభివృద్ధి చేసి దాదాపు 30లక్షల మందికి ఉద్యోగాలు కలిగేలా చేశారని గుర్తు చేశారు. పేద పరిశ్రమలు లేని కారణంగా చదువుకున్న పిల్లలు కూడా దూర ప్రాంతాలకు వెళ్లి పనిచేసుకోవాల్సిన పరిస్థితి మధ్యప్రదేశ్‌లో ఉందని ఈ దుస్థితి మారాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారని కవిత దుయ్యబట్టారు. దేశంలో ఓబీసీ న్యాయమూర్తులు ఎంత మంది ఉన్నారని రాహుల్‌గాంధీ అడుగుతున్నారని, అది ఎవరి తప్పు? అనేక సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి ఓబీసీ న్యాయమూర్తుల సంఖ్యను ఎందుకు పెంచలేక పోయారని ఆరోపించారు.

# రాష్ట్రాల అభివృద్ధికి సమాఖ్య స్ఫూర్తితో సహకరించాలి

### ప్రధానికి విన్నవించిన 15 అంశాల సాధనే నా ప్రాధాన్యత

### ఢిల్లీలో తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవి

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రాల అభివృద్ధికి కేంద్రం సమాఖ్య స్ఫూర్తితో సహకరించాలి అప్పుడే రాష్ట్రాలు దానితో పాటు దేశం అభివృద్ధి చెందు తుందని ఢిల్లీలో తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవి అన్నారు. ఆదివారం ఢిల్లీలో ప్రత్యేక ప్రతినిధిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లా డుతూ ఢిల్లీలో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వంకు మధ్యసమన్వయకర్తగా ఉంటానని 15 అంశాల పట్ల ప్రధానికి సాధనే నా ప్రధాన ప్రాధాన్యత అని ఆయన తెలిపారు. గతంలో రాజశేఖర్ రెడ్డి హయాంలో నాలుగేళ్లు ప్రత్యేక ప్రతినిధిగా పనిచేసిన అనుభవం తనకు ఉందని అందుకే ప్రత్యేక ప్రతినిధిగా ఇవ్వాలని రేవంత్‌రెడ్డి ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి బాధ్యతలు అప్పగించారని ఆయన చెప్పారు. తనపై నమ్మకం పనిచేసే సమర్థత గుర్తించే సిఎం తెలంగాణ పెండింగ్ అంశాలను పరిష్కరించడానికి తన వంతు బాధ్యతను నిర్వహిస్తాని అన్నారు. ఐదేళ్ల సిఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విన్నపాలు అందజేశారని వాటి సాధనే నా ప్రధాన్యత అని ఆయన తెలిపారు. అన్నారు.మల్లు రవి ఇంకా ఏమన్నారంటే 'ఢిల్లీలో నన్ను తెలంగాణ ప్రత్యేక ప్రతినిధిగా నియమించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు నా ధన్యవాదాలు, నాకు ఉద్యోగం వచ్చిందని భావించలేదు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ కార్యకర్తలకు వచ్చిన గుర్తింపుగా భావిస్తున్నాను. ఢిల్లీలో కేంద్రప్రభుత్వానికి సమన్వయకర్తగా వుంటాను. తెలంగాణ విభజన సమస్యలు పరిష్కరించాల్సి వుంది. గతంలో నాగార్జునసాగర్ ఎంపిగా రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఆంధ్రప్రదేశ్ ఢిల్లీ ప్రతినిధిగా నాలుగేళ్లు పనిచేశాను. తెలంగాణకు సైనిక పాఠశాల, కంటోన్మెంట్ వద్ద రోడ్డు విస్తరణకు భూములు నీటి ప్రాజెక్టులకు అనుమతులు, ఆర్థిక, రైల్వే వంటి పెండింగ్ అంశాలు పరిష్కారంకు నా పూర్తి దృష్టిని కేంద్రీకరిస్తాను' అని అన్నారు.

# బాసర, మహిళ, వ్యవసాయ వర్సిటీలకు విసిలను నియమించాలి

### పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

### నేడు కలెక్టరేట్ల ముందు ధర్నాలు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని బాసర ఆర్‌జియుకేటీ, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం, వ్యవసాయ విశ్వవిద్యాలయాలకు ఉపకులపతులను నియమించాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్‌ను వెంటనే విడుదల చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. పెండింగ్ స్కాలర్‌షిప్స్‌ను మెస్‌ఛార్జీలు, ఫీజురీయింబర్స్ మెంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నేడు(సోమవారం) రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ముందు ధర్నాలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. రాష్ట్రంలోని వసతి గృహాలు, గురుకులాలు, కేజీబీవీలు, ఆశ్రమ పాఠశాలలకు సంబంధించిన మెస్ బిల్లులు సుమారు రూ. 6300 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని.. వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అనేక సందర్భాల్లో విజ్ఞప్తి చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని మండిపడ్డారు. అలాగే గత ప్రభుత్వం పెంచిన మెసన ఛార్జీలు కూడా క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదన్నారు. వార్డెన్లు అప్పులు తీసుకొచ్చి హాస్టల్స్ నడిపిస్తు న్నారని మండిపడుతున్నారు. రాష్ట్రంలో గత ఆరేళ్లుగా రూ. 7200 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్ మెంట్ పెండింగ్‌లో ఉందని వెంటనే వాటిని విడుదల చేయాలని మూర్తి, నాగరాజు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని బాసర ట్రిపుల్ ఐటీ, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం, వ్యవసాయ విశ్వవిద్యాలయాలకు గత ప్రభుత్వం జారీ చేసిన వీసీ నోటిఫికేషన్లలో చేర్పులేర్పాలు. వాటికి కూడా వీసీలను నియమించడానికి నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని, మహిళా యూనివర్సిటీకి బోర్డు తప్ప అతీ గతి లేదన్నారు. మహిళా విశ్వవిద్యాలయం అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని మూర్తి, నాగరాజు డిమాండ్ చేశారు.

## జూనియర్ గెస్టులెక్చరర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

### మేనిఫెస్టోలోని అంశాలను అమలు చేస్తామన్న కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో గెస్టు లెక్చరర్లు పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వ జూనియర్ కాలేజీ గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో పనిచేస్తున్న గెస్టు అధ్యాపకుల రాష్ట్రస్థాయి సమావేశం ఆదివారం హైదరాబాద్‌లో జరిగిందని సంఘ రాష్ట్ర అధ్యక్షులు దామెర ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దార్ల భాస్కర్ తెలిపారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు మినిమమ్ టైమ్ స్కేల్ ఉద్యోగులుగా గెస్టు లెక్చరర్లను గుర్తించాలన్నారు. శ్రమదోపిడీకి గురవుతున్న గెస్టు లెక్చరర్లను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ మేనిఫెస్టో కమిటీ సభ్యులు డాక్టర్ రియాజ్.. కాంగ్రెస్ ప్రభుత్వం గెస్టు లెక్చరర్ల సమస్యల పరిష్కారం దిశగా ఆలోచిస్తుందని .. అందుకే ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ప్రస్తుతం ఇస్తున్న వేతనంను రూ. 42,000 పెంచుతామని ప్రకటించినట్లు తెలిపారు. తప్పకుండా పేంచి తీరుతామని రియాజ్ హామీ ఇచ్చారు. అంతేకాకుండా కన్సాలిడేటెడ్ పే, 12 నెలల వేతనం అమలయ్యేలా చూస్తామని తెలిపారు. టీపీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని.. అందుకే ప్రజలు ఓడగొట్టారని గుర్తు చేశారు.

# పంచాయతీల్లో ప్రత్యేక పాలన

## నేటినుంచి అధికారులకు ఉత్తర్వులు.. జాబితాలు సిద్ధం

## రిజర్వేషన్ల మార్పునకు సర్కార్ కార్యాచరణ

## ఎన్నికలు జూన్ తర్వాతే

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త :** వచ్చే నెలతో రాష్ట్రంలోని పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన అమలులోకి రానున్నది. ఇందుకు నేటినుంచే గర్తించిన అధికారులకు ప్రత్యేక ఆఫీసర్లుగా ఉత్తర్వులు అందనున్నాయి. వీరంతా వచ్చే నెల 1కి ముందే విధుల్లో చేరి కేటాయించిన గ్రామపంచాయతీల్లో అవగాహన పెంచుకునేందుకు రెడీ అవుతున్నారు. కుల గణనకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు ఆలస్యమయ్యే అవకాశాలు స్పష్టమవుతున్నాయి. ఇప్పటికే ముందుసునత జాగ్రత్తలకు నిర్ణయించిన ప్రభుత్వం కలెక్టర్లనుంచి అన్ని గ్రామ పంచాయతీలకు అవసరమైన ప్రత్యేక అధికారులకు వీలుగా ఉద్యోగుల జాబితాలను తెప్పించుకున్నది. ఫిబ్రవరి 1న రాష్ట్రవ్యాప్తంగా సర్పంచుల పదవీ కాలం ముగిసిపోనున్నది. తాజాగా ఎన్నికల సంఘం ఎటువంటి నిర్ణయం ప్రకటించకపోగా, పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని మంత్రి సీతక్క తాజాగా ప్రకటించారు. దీంతో 12,777 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక పాలన ఫిబ్రవరి 2నుంచి అమలులోకి రానుంది. పాలన అంతా వారి చేతుల్లోకి వెళ్లిపోనుంది. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఫార్మాట్‌లో రూపొందిచిన జాబితాలో కలెక్టర్లు వివరాలను నివేదించారు. రాష్ట్ర సర్కార్‌కు చేరిన నివేదికల ఆధారంగా ఏ గ్రామ పంచాయతీకి ఎవరిని నియమించాలనే కోణంలో ప్రభుత్వం ఏర్పాట్లు పేరినత చేసింది. ప్రతీ అధికారి హోదా, ఏ ఏఅధికారి ఏ గ్రామానికి ప్రత్యేక అధికారిగా ఉంటారు. వారి ఫోన్ నెంబర్, వారు ఇప్పుడు ఏ శాఖలో ఉన్నారు. వారిపై చార్జెస్ ఉన్నాయా అనే సమగ్ర వివరాలను ప్రభుత్వం సేకరించింది. 12వేలకుపైగా అధికారుల జాబితా రెడీ చేసిన అధికారులు సెలవుల్లో ఉన్నవారిని వెంటనే విధుల్లో చేరాలని ఆదేశించారు.

**కలెక్టర్ల ఆదేశాలతో రంగంలోకి...**

రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీల్లో విధుల నిర్వహణకు వీలుగా ప్రత్యేక అధికారులకు నేడు కలెక్టర్లు ఉత్తర్వులు జారీ చేయనున్నారు. వీరంతా వారికి కేటాయించిన గ్రామ పంచాయతీలకు చేరుకొని రికార్డులను స్వాధీనం చేసుకునేలా కసరత్తు చేస్తున్నారు. ఆయా పంచాయతీలపై ఎన్నికలదాకా వీరు అందుబాటులో ఉండేలా అవగాహన పెంచుకోవాలని ఆదేశించనున్నారు. ఇందులో భాగంగా తహశీల్దార్లు, ఎంపీడీవోలు, గ్రామీణ నీటిసరఫరా శాఖ ఏఈలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, మండల పంచాయతీ అధికారులు, అసిస్టెంట్ ఇంజనీర్లు, ఎంఈవోలు, వ్యవసాయ అధికారులు, పశువైద్యాధికారులు, మండల పరిషత్ సూపరింటెండెట్లు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, ఏఈవోలు, ఆరోగ్య శాఖ సూపర్‌వైజర్లు, ఉద్యాన అధికారులు, డిప్యుటీ తహశీల్దార్లు, ఆర్ఐలు, టైపిస్టుఉలు, గెజిటెడ్ హెడ్మాస్టర్లు, హెడ్‌మాస్టర్లు, స్కూల్ అసిస్టెంట్లను జాబితాలో చేర్చిన ప్రభుత్వం నేడు వీరికి గ్రామాలను కేటాయించనుంది. పర్సన్ ఇంచార్జులుగా ప్రత్యేక అధికారులుగా ప్రస్తుత సర్పంచ్‌లనే కొనాగించాలన్న కోరికపై ప్రభుత్వం సుముఖంగా లేదు. ప్రస్తుత సర్పంచ్‌లను పర్సన్ ఇంచార్జులుగా కొనసాగించాలంటే చట్ట సవరణ, లేదంటే ఆర్డినెన్స్ తేవాలి, ఇందుకు ప్రభుత్వానికి ఏ మాత్రం ఇష్టంలేదని తెలిసింది. దీంతో అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించేందుకు సన్నాహాలు పూర్తి చేసింది.

# మాల్దీవుల పార్లమెంటులో తన్నుకున్న ఎంపిలు



**మాలే, జనవరి 28:** మాల్దీవుల పార్లమెంటు రణరంగంగా మారింది. ఎంపీల తోపులాటలు ముష్టిఘాతాలతో అట్టుడికి పోయింది. మహ్మద్ ముయిజ్జు నేతృత్వంలోని ప్రభుత్వం తీసుకున్న తీర్మానంపై ఓటింగ్ సమయంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఇందుకు సంబంధించిన విడియోలు సోషల మీడియాలో చక్కర్లు కొట్టాయి. మాల్దీవులకేబినెట్ నిర్ణయంపై ఓటింగ్‌నిర్వహించారు. ఈ క్రమంలో అధికార విపక్ష ఎంపిలు సభలో గందరగోళం సృష్టించారు. పోడియం పైకి వెళ్లిన కొందరు సభ్యులు స్పీకర్ కార్యకలాపాలను అడ్డుకున్నారు. చమరికొందరు సభ్యులూ అక్కడకు చేరుకుని స్పీకర్‌తోపాటు అక్కడున్నవారితో వాగ్వాదానికి దిగారు. బెంచీలపైనుంచి దూసుకెళ్లారు. స్పీకర్‌ను తోసివేసేప్రయత్నంచేసారు. తర్వాత ఎంపీలు ఒకరిపై ఒకరు ముష్టిఘాతాలు కురిపించుకున్నారు. ఇద్దరు ఎంపీలు కొందపడి దొర్లుతున్నట్లు విడియోలో కనిపించింది. ఇందులో ఒక ఎంపీ కాలుతో తన్నుతుండటం కనిపించింది. సభ్యుల వాగ్వాదం ముష్టిఘాతాలకు సంబంధించిన మరికొన్ని విడియోలు నెట్టింట జోరుగా చక్కర్లు కొట్టాయి.

# ఆర్ అండ్ బి శాఖలో రూ.1,000 కోట్ల భారీ స్కామ్?

## సర్కార్ చేతికి చిక్కిన కీలక ఆధారాలు, విచారణకు సిద్ధం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 28:** గత సర్కార్ హయాంలో ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన నిర్మాణాల గురించి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరా తీస్తున్నది. అందులో భాగంగా మెడికల్ కాలేజీల నిర్మాణాలపై ఫోకస్ పెట్టింది. అయితే ఈ కన్‌స్ట్రక్షన్స్‌లో పెద్ద ఎత్తున అవినీతి చోటు చేసుకుందని, దీనికి సంబంధించి ఆధారాలు లభించాయని విశ్వసనీయంగా తెలుస్తోంది. గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన కొందరు పెద్దలు, అంచనాల తయారీలోనే అక్రమాలకు తెరలేపి, తామనుకున్న నిర్మాణ సంస్థలకు అనుకూలంగా ఉండే విధంగా టెండర్ నిబంధనలు రూపొందించినట్లు కాంగ్రెస్ ప్రభుత్వ వర్గాలు అనుమానిస్తున్నాయి. 17 కాలేజీల భవనాల నిర్మాణాల్లో గత ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీల నిర్మాణ పనులను ఆర్ అండ్ బి శాఖకు అప్పగించింది. ఇందుకోసం రూ.3,062 కోట్లు కేటాయించింది. ఈ నిర్మాణాల్లో భారీ స్థాయిలో అక్రమాలు జరిగాయనే ఫిర్యాదులు వస్తుండటంతో అంతర్గత విచారణ జరుపుతున్నట్లు తెలిసింది. ఏ పనుల్లో ఎంత అవినీతి జరిగిందనే వివరాలు సేకరిస్తున్న సమయంలో విస్తుగొల్పే అంశాలు బహిర్గతమైనట్లు తెలిసింది. కేటాయించిన నిధుల్లో మూడో వంతు అంటే దాదాపు రూ.1000 కోట్లు అవినీతి జరిగినట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొంటున్నాయి. పూర్తి స్థాయి విచారణ జరిపిస్తే, అసలు విషయం బయటికి వస్తుందని అభిప్రాయపడ్డాయి. మహబూబ్‌నగర్, సిద్దిపేట్, నల్లగొండ, సూర్యపేట మెడికల్ కాలేజీల నిర్మాణాలు ఇప్పటికే పూర్తయ్యాయి. మంచిర్యాల, రామగుండం, జగిత్యాల, వనపర్తి, నాగర్‌కర్నూల్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సంగారెడ్డి, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, భూపాలపల్లి, కొమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్, సిరిసిల్ల, వికారాబాద్, జనగాం జిల్లాలకు చెందిన బిల్డింగ్స్ పనులు ఇంకా కొనసాగుతున్నాయి.

ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగే నిర్మాణాల్లో ఏ పనులకు ఎంత ఖర్చు అవుతుందో లెక్కలు ఉంటాయి. వాటినే షెడ్యూల్ స్టాండర్డ్ రేట్స్ (ఎస్ఎస్ఆర్) అంటారు. ఆ లెక్కల ప్రకారమే నిర్మాణ సంస్థ పనులు చేయాలి. కాగా, మెడికల్ కాలేజీల నిర్మాణాల అంచనాలు తయారు చేసే సమయంలోనే అక్రమాలకు తెరలేపినట్లు గుర్తించారు. అంచనాల్లో నాన్ ఎస్ఎస్ఆర్ ఐటమ్స్ ఏర్పాటు చేశారు. దీంతో పెద్ద ఎత్తున అంచనాలు పెరిగి, ప్రభుత్వ ఖజానాకు నష్టం జరిగిందని ఆధారాలు సేకరించారు. నచ్చిన కంపెనీలకు అనుకూలంగా... నిర్మాణ పనులు ఏ కాంట్రాక్టు సంస్థకు ఇవ్వాలో ముందుగానే డిసైడ్ చేసినట్లు అప్పట్లోనే విమర్శలు వచ్చాయి. ఆ కంపెనీకి మాత్రమే కాంట్రాక్టు పనులు దక్కే విధంగా నిబంధనలు తయారు చేసినట్లు అధికార వర్గాల్లో చర్చ జరుగుతోంది. అందులో భాగంగానే ప్రభుత్వ పనుల్లో నాన్ ఎస్ఎస్ఆర్ ఐటమ్స్‌లో పనులు చేసిన అనుభవం తప్పనిసరి చేస్తూ షరతులు విధించారు. దీంతో ఇతర కాంట్రాక్టు సంస్థలకు కనీసం టెండర్ వేసి అర్హత కూడా లేకుండా పోయింది. చివరికి తమకు నచ్చిన నిర్మాణ సంస్థ టెండర్ వేయడం. వారికి పనులు దక్కడం అంత రూల్స్ ప్రకారం జరిగిపోయిందంటున్నారు. 17 మెడికల్ కాలేజీల నిర్మాణ పనులు కార్పొరేషన్‌కు ఇవ్వకుండా ఆర్ అండ్ బీకి అప్పగించారు.

ఆర్ అండ్ బీ ఆధ్వర్యంలో జరిగిన పనుల్లో నిర్మాణ సంస్థలు 3 నుంచి 4శాతం అదనంగా టెండర్లు వేసినట్లు సమాచారం. ఇదే సమయంలో మెడికల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వివిధ ఆసుపత్రులు, టీచింగ్ స్టాఫ్ భవనాల మరమ్మతుల కోసం సుమారు. రూ.3396 కోట్ల పనులు జరిగాయి. ఆర్ అండ్ బీ ఈఎన్సీ ఐ.గణపతిరెడ్డి ఆధ్వర్యంలోనే మెడికల్ కాలేజీల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. ఆయన ఏడేండ్ల క్రితమే రైటర్ అయ్యారు. అయినా ఇప్పటికే అదే పదవిలో కొనసాగుతున్నారు. ఆర్ అండ్ బి చేపట్టిన పనుల్లో ఆయన పాత్ర ఎంత మేరకు ఉందనే కోణంలో ప్రభుత్వం ఆరా తీస్తున్నట్లు తెలిసింది.

# నితీశ్ రాజీనామా.. మళ్లీ ప్రమాణం

## జెడియు-బిజెపి కొత్త ప్రభుత్వం ఏర్పాటు

## బిజెపి నుంచి ఇద్దరికి డిప్యూటీ సిఎంలు

## మొత్తం ఎనిమిది మంది మంత్రులుగా ప్రమాణం




**పాట్నా, జనవరి 28:** బీహార్‌లో జరిగిన నాటకీయ పరిణామాలమధ్య జెడియు అధినేత నితీష్‌కుమార్ తొమ్మిదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణంచేసారు. ఇండియా కూటమినుంచి వైదొలిగి ఎన్డీయేతో చేతులు కలిపిన నితీష్ మరోసారి రాజకీయ సంచలనం సృష్టించారు. ఎన్డీయే మిత్రపక్షంగా మారి ముఖ్యమంత్రిగా మరోసారి ప్రమాణంచేసిన నితీష్‌తోపాటు ఇద్దరు బిజెపి నాయకులు ఉప ముఖ్యమంత్రులుగాప్రమాణస్వీకారంచేసారు. మొత్తం బలం 123 మంది ఉన్నా మాజీ సీఎం జితన్‌రామ్ మాంఝి ఆధ్వర్యంలో హిందుస్థాన్ ఆవామీ మోర్చా పార్టీకి నాలుగు స్థానాలుండటంతో ఇపుడు బలం 128కి పెరిగింది. దీనితో పోటీయే లేకుండా సీఎం కొనసాగుతారని అంచనాలువేస్తున్నారు.
ఇండియా కూటమి ఆవిర్భావానికి కీలకంగా కృషిచేసిన నితీష్‌కుమార్ ఆకస్మికంగా తీసుకున్న నిర్ణయం పట్ల రాజకీయ వర్గాల్లో విస్మయం వ్యక్తం అవుతోంది. బీహార్ అభివృద్ధి తనకు ముఖ్యమని, తన ప్రజలు తనకు దేవుళ్ల అంటూ నితీష్‌కుమార్ ఈ ఆకస్మిక నిర్ణయం ప్రకటించారు. హటాత్తుగా రాజీనామా చేయడం గవర్నర్ ఆమోదం పొందడం తదనంతరం ఎన్డీయేతో సంప్రదింపులు జరపరడం ముఖ్యమంత్రిగా మళ్లీ తానే కొనసాగేందుకు ఒప్పందం సాగడంతోపాటు ఇద్దరు బిజెపి నేతలకు డిప్యూటి సిఎంల అంగీకారం కూడా చకచకా జరిగిపోయాయి. అంతకు కొద్దిసేపటి కిందటే జెడియు శాసనసభా పక్ష సమావేశంలో నితీష్‌కుమార్‌ను తమ నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తదనంతరం గవర్నర్‌ను కలిసి తమకు మద్దతు ఉందని ప్రభుత్వం ఏర్పాటుచేయాల్సిందిగా ఆహ్వానించాలని కోరుతూ లేఖ ఇచ్చారు. అలాగే బిజెపి శాసనసభ్యులు మొత్తంకూడా తమ శాసనసభా పక్షనేత ఆధ్వర్యంలోతాము జెడియుకు మద్దతిస్తున్నట్లు ప్రకటిస్తూ లేఖను ఇచ్చారు. హెచ్ఎఎం నేతలు కూడా మద్దతును ప్రకటించడంతో నితీష్‌కుమార్ తొమ్మిదవ సారి ముఖ్యమంత్రిగాప్రమాణంచేసారు. సీఎం నితీష్‌కుమార్‌తోపాటే డిప్యూటి సిఎంలుగా సామ్రాట్‌చౌదరి, విజయ్‌కుమార్ సిన్హాలు ప్రమాణంచేయగా ముఖ్యమంత్రితోపాటే ఎనిమిది మంది మంత్రులుగా ప్రమాణస్వీకారంచేసారు. జెడియునుంచి ముగ్గురు, బిజెపినుంచి ముగ్గురు, హిందూస్థాన్ ఆవ్ మోర్చానుంచి ఇద్దరు, ఒక స్వతంత్ర ఎమ్మెల్యే సుమిత్‌లు మంత్రులగా ప్రమాణంచేసారు. ఈప్రమాణ సీక్వకార కార్యక్రమానికి హోంమంత్రి అమిత్‌షాతోపాటు బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినదానడకూడా హాజరయ్యారు. నితీష్ సీఎంగాప్రమాణం స్వీకారంచేయడంపై ప్రధాని నరేంద్రమోడీ అభినందనలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికోసం ప్ర.జల ఆకాంక్షలను సాకారం చేసేదిశగా పనిచేస్తుందని ప్రధాని పేర్కొన్నారు. కొత్తబృందం రాష్ట్రప్రజలకు నిబద్ధతతో సేవలందిస్తున్నదన్న నమ్మకం ఉందని ట్వీట్ చేసారు.

# బీహార్ మాజీ సిఎం రబ్రీదేవి కుటుంబసభ్యులకు కోర్టు సమన్లు



**న్యూఢిల్లీ, జనవరి 28:** భూములు లంచంగా తీసుకుని రైల్వే ఉద్యో గాలు ఇచ్చారన్న అభియోగాలపై సిబిఐ, ఈడీ అధికారులు నమోదుచేసిన కేసుల్లో మాజీ సీఎం ముఖ్యమంత్రి రబ్రీదేవి, ఆమె కుమార్తెలు మీసా భారతి, హేమా యాదవ్ తదితరులకు ఢిల్లీప్రత్యేక జడ్జి విశాల్ సమన్లు జారీచేసారు. కుంభకోణంలో ఆర్జించిన అక్రమధనం చట్టబద్ధమైనదిగా చెలామణ చేయడానికి ప్రయత్నించారని ఈడీ అధికారులు చేసిన ఆరోపణల ఆధారంగా జడ్జి ఈ చర్యలుచేపట్టారు. ఈకేసులో తగు సాక్ష్యాధారాలు ఉన్నందున వచ్చేనెల 9న నిందితులు కోర్టుకు హాజరు కావాలని ఆదేశాలు జారీచేసారు. ప్రస్తుతం జ్యుడి షియల్ కస్టడీలో ఉన్న వానయపారి అమిత్ కత్యాల్‌కూడా కోర్టుకు రావాలని వారెంటు జారీ చేసారు. ఇతడు లాలూయాదవ్‌కుటుంబానికి అత్యంత సన్నిహితుడు కత్యాల్‌ను గత నవంబరులో ఈడీ అరెస్టుచేసింది.

# పంచాయతీ ఎన్నికలను తక్షణమే నిర్వహించాలి

## ప్రభుత్వానికి తమ్మినేని వీరభద్రం విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలను తక్షణమే నిర్వహించాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని గ్రామపంచాయతీల కాలపరిమితి 2014 జనవరి 31తో పూర్తవుతున్నందున తక్షణమే ఎన్నికలను నిర్వహించాలని తమ్మినేని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలక వర్గాలను రద్దు చేసి స్పెషల్ ఆఫీసర్లను నియమించాలని నిర్ణయించి, కలెక్టర్లకు ఆదేశాలిచ్చినట్టు తెలుస్తోందన్నారు. ప్రజలెన్నుకున్న పాలవర్గాల స్థానంలో ప్రత్యేక అధికారుల పాలనను సీపీఐఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తమ్మినేని తెలిపారు. 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం గ్రామ పంచాయతీలకు విధిగా ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరిపి, ప్రజల చేత ఎన్నుకోబడిన పాలకవర్గాలను కొనసాగించి, గ్రామ స్వరాజ్యాలుగా తయారు చేయాలని కానీ రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినా గ్రామ పంచాయతీలను జేబు సంస్థలుగా వాడుకుంటున్నదని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెండుసార్లు పంచాయతీ ఎన్నికలు జరిపినప్పటికీ, ప్రజాతంత్రయుతంగా నడపడంలో విఫలం చెందిందన్నారు. పంచాయతీల సంఖ్యను 12,741కి పెంచినప్పటికీ బడ్జెట్ మాత్రం 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ. 14,369 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందన్న నమ్మకంతో సర్పంచ్‌లు సొంత డబ్బుతో గ్రామపంచాయతీల్లో రహదారులు, స్మశాన వాటికలు, పల్లెవనాలు, గ్రామపంచాయతీ భవన నిర్మాణాలకు నిధులను భరించాలన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన పాలకవర్గాలను కొనసాగించాల్సిన ఆవశ్యకతరీత్యా వెంటనే ఎన్నికలను నిర్వహించాలని తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు.

# రామగుండం యూరియా 50 శాతం తెలంగాణకే

## ఇసిఒ అలోక్ సింఘాల్

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** తెలంగాణలోని రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్)లో ఉత్పత్తి అయ్యే యూరియాలో 50 శాతం రాష్ట్రానికే సరఫరా చేస్తున్నట్లు ఆ సంస్థ సీఈవో అలోక్ సింఘల్ స్పష్టం చేశారు. ప్లాంట్‌లో ఉత్పత్తి అయ్యే యూరియాలో 50 శాతం ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. మిగిలిని సగం యూరియాను స్థానికంగా రాష్ట్ర అవసరాలకు కేటాయిస్తున్నట్లు తెలియచేశారు. కాగా దేశంలోని ఆరు రాష్ట్రాలకు తెలంగాణ యూరియా పంపిణీ జరుగుతోంది. రాష్ట్రంలోని రామగుండం ఎరువుల కర్మాగారంలో ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబరు నెలాఖరు వరకూ 5.71 లక్షల టన్నుల యూరియా ఉత్పత్తి జరిగింది.

# 'నిమ్స్'పై నుంచి దూకి రోగి మృతి

**హైదరాబాద్, జన వరి 28, ప్రభాత వార్త :** హైదరా బాద్ నగరంలోని నిమ్స్ ఆస్పత్రిలో ఆది వారం విషాద ఘటన పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఆస్పత్రిలో సూపర్ స్పెషాలిటీ బిల్డింగ్ రెండో అంతస్తు పైనుంచి దూకి ఓ రోగి మృతి చెందాడు. ఈ నెల 28న తెల్లవారుజామున ఓ రోగి తీవ్రమైన కడుపు నొప్పిని భరించలేక నిమ్స్ రెండో అంతస్తులోని స్పెషాలిటీ బ్లాక్ కారిడార్ కిటికీ మీది నుంచి కిందికి దూకాడు. తీవ్రంగా గాయపడిన రోగి చికిత్స పొందుతూ మరణించాడు. పంజాగుట్ట పోలీసులు వెంటనే ఆస్పత్రికివెళ్లి ఘటనపై వివరాలు సేకరించారు.



రోగి అచ్చయ్య (ఫైల్)

మృతుడు ఖమ్మం జిల్లా మదిగొండ మండలం వైలక్ష్మాపురానికి చెందిన అచ్చయ్య(55)గా గుర్తించారు. ఈ నెల 16న అచ్చయ్య తన కుమారుడితో కలిసి హైదరాబాద్‌కు వచ్చారు. 19న నిమ్స్ హాస్పిటల్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగంలో అచ్చయ్యను కుటుంబసభ్యులు చేర్చారు. ఆపరేషన్ తర్వాత డిశ్చార్జిచేసి 2వ అంతస్తులోని ఐపీ వార్డుకు తరలించామని నిమ్స్‌వైద్యులు తెలిపారు. 27న రాత్రి భోజనం చేసిన అచ్చయ్య గం11.00లకు నిద్రపోయాడు. రోగి కుమారుడు గురునాథం కూడా అక్కడే కుర్చీలో నిద్రపోయాడు. 28న తెల్లవారుజామున గం 3.15నిలకు తండ్రి కోసం చూస్తే మంచం మీద కనిపించ లేదన్నారు. కారిడార్‌కు వెళ్లినప్పుడు గ్రౌండ్‌ఫ్లోర్ నుంచి శబ్దాన్ని విని కిటికీ వద్దకు వెళ్లి చూశాడు. అచ్చయ్య పైనుంచి దూకాడని సెక్యూరిటీ గార్డు, మరికొందరు చెప్పారన్నారు. పరీక్షించిన వైద్యులు గం. 5.30నిలకు అచ్చయ్య చనిపోయి నట్లు ధ్రువీకరించారన్నారు. కడుపునొప్పిని తట్టుకోలేక ఆస్పత్రి బిల్డింగ్‌పై నుంచి దూకి తన తండ్రి చని పోయినట్లు అచ్చయ్య కుమారుడు ఏ.గురునాథం పోలీసులకు ఫిర్యాదు చేసాడు. 27వ తేదీ ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# సివి ఆనంద్ పేరిట సోషల్ మీడియాలో ఫేక్ ఖాతా

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** ఎసిబి డిజిగా వున్న సి.వి ఆనంద్ పేరిట సైబర్ నేరగాళ్లు సోషల్ మీడియాలో నకిలీ ఖాతాను తెరిచి ఆయన పేరిట వసూళ్ల ప ర్వానికి దిగారు. దీంతో పాటు ఆనంద్ పేరిట ఎవరికిపడితే వారికి ఇష్టానుసారం అనుచిత మెసేజ్‌లు పంపసాగారు. దీనిపై ఫిర్యాదు అందుకున్న సైబర్ క్రైం పోలీసులు విచారణ చేబట్టారు. సైబర్ నేరగాళ్లు వాడిన ఐపి చిరునామాల ఆధారంగా దుండ´గులను పట్టుకునేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఇంతకుముందు మంత్రి దామోదర రాజనరసింహతోపాటు గవర్నర్ తమిళిసై, బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత సోషల్ మీడియా ఖాతాలను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేసి ఇష్టాను సారం అడ్డగోలుగా వ్యవ హరించడం తెలిసిందే. ఈ కేసుల్లో నిందితుల ఆచూకీ కనుగొన్నా వారు ఇంకా పట్టుబడలేదు. ఈ కేసుల విచారణ ఇంకా ముగియకముందే తాజాగా సీనియర్ పోలీసు అధికారి సి.వి ఆనంద్ పేరిట నకిలీ ఖాతాను తెరిచిన దుండగులు వసూళ్లకు దిగడం సంచలనం రేపింది.

# ఓరుగల్లు టెక్స్‌టైల్స్ టక్కరి దొంగలెవరు?

## కోట్లు కొల్లగొట్టిన అవినీతిపరులపై చర్యలు తీసుకోండి

## ప్రభుత్వాన్ని కోరుతున్న సంగెం, గీసుగొండ అన్నదాతలు

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ/వరంగల్(నిఘాటీమ్):** గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అర్భాటంగా ప్రారంభించిన ఓరుగల్లు, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పరిశ్రమలో రెవిన్యూ అధికారులు, లీడర్లు కలిసి కోట్లు కొల్లగొట్టి అన్నదాతల భూములను లాక్కొని పచ్చని పంటలు పండించే రైతులను వ్యవసాయ కూలీలుగా మార్చిన ఘనత నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం మూటకట్టుకుంది. దేశానికి పట్టడన్నం పెట్టే అన్నదాతల భూములను కమీషన్ల కోసం ఎమ్మెల్యేలు, లీడర్లు, భూములను లాక్కొన్న గట్టాలు రాష్ట్ర వ్యాప్తంగా, ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో కోకొల్లలని చెప్పవచ్చు. భారీ పరిశ్రమలు వస్తాయని వేలాది మందికి ఉపాధి కల్పిస్తామని మాయమాటలు చెప్పి ఓరుగల్లు సంఘం గీసుగొండ మండలాల పరిధిలో న్యూశాయంపేట కాట్రపల్లి, కుంటపల్లి, చింతలపల్లి, సంగెం గ్రామాల రైతుల నుండి అధికారులు, బిఆర్ఎస్ లీటర్లు అధికారాన్ని ఉపయోగించి అన్నదాతల నుండి సుమారు 1300 ఎకరాల భూములను అడ్డికి పావుసేరు అన్నచందంగా లాక్కొని నష్టపరిహారం చెల్లించడంలో రైతులకు మొండిచేయి చూపారు. పట్టాపాసుపుస్తకాలు ఉన్న అన్నదాతలకుల ఎకరాకు పదిలక్షల చొప్పున చెల్లిస్తామని చెప్పి చాలా మంది రైతులకు పూర్తిస్థాయిలో చెల్లించకపోవడంతో అన్నదాతలు ఏళ్లు గడిచినా అధికారుల చుట్టు ఇప్పటికి తిరుగుతూనే ఉన్నారు. కొందరు బిఆర్ఎస్ లీడర్లు, అధికారులు బలితెగించి వంద ఎకరాలకు పైగా ఉన్న అసైన్డ్ భూములకు రైతు పట్టాపాసుపుస్తకాలు ఇప్పించి నష్టపరిహారం కింద ఎకరాకు ఏడున్నర లక్షల రూపాయలు చెల్లిస్తామని చెప్పి అందులో సగం ఎకరాకు మూడున్నర లక్షలు మాత్రమే చెల్లించారని అన్నదాతలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికీ కొందరు రైతులు కోర్టును ఆశ్రయించినప్పటికి నష్టపరిహారం మాత్రం రాలేదని ప్రభాతవార్తకు తమ గోడును వెల్లబోసుకున్నారు.

**గోపతి రవియాదవ్ రైతు**

ఓరుగల్లు కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పరిశ్రమలో జరిగిన అవకతవకలపై భూముల గోల్‌మాల్‌పై వార్త జాతీయ దినపత్రిక నిఘాటీమ్ వరుస కథనాలు ప్రచురించగా స్పందించిన సంగెం మండలం కృష్ణానగర్‌కు చెందిన గోపతి రవియాదవ్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తమ భూములు లాక్కున్నారని పూర్తి నష్టపరిహారం చెల్లించకపోవడం రైతులు కోర్టును ఆశ్రయించినప్పటికి ఇంత వరకు న్యాయం జరగలేదని అన్నదాతలకు పూర్తి నష్టపరిహారం చెల్లించాలని ఒక ఎకరాకు 30 నుండి 40 లక్షల ధర పలుకుతున్న విలువైన పట్టాభూములను గత ప్రభుత్వం లాక్కొని అన్నదాతలను ఆగం చేసిందని రెవిన్యూ అధికారులు, బిఆర్ఎస్ లీడర్లు భూసేకరణలో అవినీతికి పాల్పడ్డారని వారిపై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని గోపతి రవియాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

**ఆకుల విజయలక్ష్మి**

గీసుగొండ మండలం న్యూశాయంపేట గ్రామానికి చెందిన మహిళా రైతు ఆకుల విజయలక్ష్మి, ప్రభాతవార్తతో మాట్లాడుతూ గత ప్రభుత్వం పరిశ్రమల పేరా తమకున్న ఎకరం పదిగుంటల భూమిని లాక్కుందని నష్టపరిహారం మాత్రం 38గుంటలకే చెల్లించారని మిగతా పది గుంటల భూమికి ఏళ్లు గడిచినా అధికారుల చుట్టూ కాల్లరిగేలా తిరిగినా పరిహారం చెల్లించలేదని, రెవిన్యూ కార్యాలయాల చుట్టు తిరిగి అడుగగా అధికారులు పొంతన లేని సమాదానాలు చెబుతున్నారని మహిళా రైతు ఆకుల విజయలక్ష్మి తెలిపారు. గోల్‌మాల్ చేసిన లీడర్లను, రెవిన్యూ అధికారులను వదలద్దని వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మహిళా రైతు ఆకుల విజయలక్ష్మి ఆకుల విజయలక్ష్మి కోరారు.

**పులుగు స్రవంతి...**

మరో మహిళా రైతు పులుగు స్రవంతి ప్రభాతవార్తతో మాట్లాడుతూ గత పాలకులు తమ పచ్చటి పంట పొలాలను లాక్కొని తీవ్ర అన్యాయాన్ని చేశారని నష్టపరిహారం అందించడంలో గత పాలకులు, అధికారులు విఫలం అయ్యారని, పూర్తి స్థాయి నష్టపరిహారం అంచక కోర్టును సైతం ఆశ్రయించినట్లు మహిళా రైతు స్రవంతి తెలిపారు. ఏళ్లు గడిచిన భారీ పరిశ్రమలు రాలేదని, ఇంటికో ఉద్యోగం కల్పిస్తామని చెప్పిన మాటలు నీటి మూటలయ్యాయని తాము పంట భూములు కోల్పోయామని మహిళా రైతు తెలుపుతూ టెక్స్‌టైల్‌లోని టక్కరి దొంగలను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

**చొల్లేటి మాధవరెడ్డి(సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు)**




గత ప్రభుత్వం రైతుల వద్ద నుండి సేకరించిన 1300 ఎకరాలలో నాటి బిఆర్ఎస్ నేతలు, అధికారులు కుమ్మక్కై అవినీతికి పాల్పడ్డారని అన్నదాతలకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం ఏళ్లు గడిచినా చెల్లించడం లేదని ఇటీవలనే ఓరుగల్లు కాకతీయ టెక్స్‌టైల్ పరిశ్రమలో జరిగిన మెగా కుంబకోణంపై వార్త జాతీయ దినపత్రిక వరుస కథనాలు వాస్తవమే అని చొల్లేటి మాధవరెడ్డి అన్నారు. భూముల సేకరణ లోపబుయిష్టంగా ఉందని రెవిన్యూ అధికారులు అవినీతికి పాల్పడ్డారని విజిలెన్స్ అధికారులచే విచారణ చేపట్టాలని స్థానిక పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డిని, అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖని మాధవరెడ్డి విజ్ఞప్తి చేశారు.

**సోమిడి శ్రీనివాస్**

సంగెం, గీసుగొండ, మండలాల్లోని శాయంపేట, చింతపల్లి, కుంటపెల్లి, కాట్రపల్లి గ్రామాల రైతులు టెక్స్టైట్ పార్కు పేరుతో రైతుల నుండి చౌకధరకు భూములను తీసుకొని రైతులను ఆదుకుంటామని ఇందులో పరిశ్రమలలు స్థాపించి భూములు కోల్పోయిన రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని, టెక్స్‌టైల్ పార్కులో 100 గజాల స్థలం ఇస్తామని చెప్పిన గత ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి ఉపాధి కల్పించకపోగా పరిశ్రమలు స్థాపించకపోగా మచ్చుగా ఒకటి రెండు పరిశ్రమలను మాత్రమే చూపెట్టి రైతులకు మొండి చేయి చూపెట్టిన గత ప్రభుత్వం రైతులు భూమి కోల్పోయి రైతులు కూలీలుగా గుమస్తాలుగా ప్రైవేటు జిన్నింగ్ మిల్లు పనిచేస్తున్నారు. వీరిని గుర్తించి ఇట్టి భూములను భారీ పరిశ్రమలను స్థాపించి వీరి కుటుంబాలను ఇట్టి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

## సస్పెన్స్‌డ్రామా థ్రిల్లర్ 'బహుముఖం'

టాలీవుడ్‌లోన్యూ ఏజ్ ఫిల్మ్ మేకర్స్ డిఫరెంట్స్ జోనర్స్ ప్రయోగాలు చేస్తున్నారు. తెలుగు సినిమాలోతనదైనముద్ర వేయటానికి సిద్ధమవుతున్నారు. హర్షివ్ కార్తీక్ ప్రధాన పాత్ర పోషించటంతోపాటు రచన, నిర్మాణం, దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రానికి బహుముఖం అని టైటిల్ పెట్టారు. గుడ్, బ్యాడ్ అండ్ యాక్టర్ అనేది ట్యాగ్‌లైన్.. ఈసస్పెన్స్‌డ్రామా థ్రిల్లర్ అట్లాంటా. మాకాన్, కాంటన్, జార్జియా యుఎస్‌ఎ పరిసర ప్రాంతాల్లో చిత్రీక రిస్తున్నారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో హర్షివ్‌నన కార్తీక్ కాంప్లెక్స్ క్యారెక్టర్‌లో కన్పిస్తు న్నారు. ముఖంలో ఒకవైపు నుదుటిపై విభూదతో నీలం రంగు వేయబడి ఉండా, మరోవైపు అతన్ని స్టైలిష్ అవతార్‌లోచూపిస్తోంది. కంటినుంచి కన్నీరు



కారుతుంటే, మరోవైపు ఆనందం కన్పిస్తోంది. అతని చేతులు లాక్ చేయబడి ఉన్నాయి. ఈపోస్టర్ పాత్ర విలక్షణ స్వభావాన్ని చూపిస్తోంది.. స్వర్ణిమా సింగ్, మరియా మార్టినోవా ఈచిత్రంలో హీరోయిన్లు.. క్రిస్టల్‌మౌంటైన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతోంది.. అరవింద్‌రెడ్డి సహనిర్మాత.. శ్రీచరణ్ పాకాల బ్యాగ్రౌండ్‌స్కోర్, మణి కళ్యాణ్ సంగీతం అందిస్తున్నారు. త్వరలో ఈచిత్రం విడుదల కానుంది.


## గోపీచంద్, శ్రీను వైట్ల కాంబినేషన్‌లో..



దర్శకుడు శ్రీను వైట్ల ప్రస్తుతం మ్యాచోస్టార్ గోపీచంద్‌తో ఓ హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను రూపొందిస్తున్నారు. ఈసినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. ఇప్పటి వరకు ఇటలీలో ఒక షెడ్యూల్, మరో షెడ్యూల్ గోవాలోపూర్తిచేశారు. ఆదివారం గోపీచంద్, ఇతర తారాగణంతో హిమాలయాల్లోని కొన్ని అద్భుతమైన ప్రదేశాల్లో కీలకమైన, లెంగ్తీ షూటింగ్ షెడ్యూల్‌ను స్టార్ట్‌చేశారు.. ప్ర ముఖ డిస్ట్రిబ్యూటర్ ,ఎగ్జిబిటర్ వేణు దోనేపూడి ఈ ప్రాజెక్టుతో చిత్ర నిర్మాణంలోకి ఎంట్రీ ఇస్తునానరు. చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌పై అత్యు న్నత సాంకేతిక ప్రమాణాలతో భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. శ్రీను వైట్ల పలు బ్లాక్‌బస్టర్స్‌తో అనుబంధం ఉన్న గోపీమోహన్ స్క్రిప్టును అందిస్తున్నారు. చైతన్ భరద్వాజ్ సంగీతం అంది స్తున్నారు.

## 'ఉత్సవం' సూపర్ డూపర్ హిట్ అవుతుంది: బ్రహ్మానందం

దిలీప్ ప్రకాష్, రెజీనాకసాండ్రప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం ఉత్సవం.. అర్జున్ సాయి దర్శకత్వం వహిస్తునానరు. హార్న్ బిల్ పిక్చర్స్ పై సురేష్ పాటిల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తు న్నారు. ఇటీవల విడుదలైన ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వచ్చింది. ఆదివారం సినిమా టీజర్‌ను విడుదల చేశారు. హాస్యబ్రహ్మ బ్రహ్మానందం, ప్రముఖ నిర్మాత ఎంఎం రత్నం ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. బ్రహ్మానందం మాట్లాడుతూ, నటులు, నట జీవితం అంటే నాకు ఒక ఎమోషనల్



ఎటాచ్‌మెంట్ అన్నారు. చివరి వరకు మిలిగేది కళ మాత్రమే అనానరు. కళాకారులందరినీ ఒక్కచోటికి చేర్చి వీరిపై ఒక సినిమాచేయాలనే ఆలోచన చేసేన దర్శకుడు అర్జున్‌సాయిని అభినం దిస్తున్నానని తెలిపారు. ఇలాంటి సినిమాలు ఎన్నుకోవాలంటే ధైర్యంతోపాటు సినిమాటిక్‌గా చెప్పే నేర్పుకావాలన్నారు.. ఇంత మంది నటీనటుల్ని ఒక్కచోటికి చేర్చి చాలా అద్భుతంగా ఈచిత్రాన్ని తీశారన్నారు.. అందరూ మంచి నటన కనబర్చారన్నారు. నిజంగా ఈసినిమా ఒక ఉత్సవంలా ఉంటుందన్నారు.. కచ్చితంగా సూపర్‌డూపర్ హిట్ అవుతుందన్నారు. విభిన్నమైన కథలను ప్రేక్షకులు ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో హీరో దిలీప్ , ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం, దర్శకుడు అర్జున్ సాయి, ప్రముఖ నటుడు ఎల్‌బి శ్రీరామ్, అనూప్ రూబెన్స్ తదితరులు మాట్లాడారు.



న్యూ ఫొటో లుక్: సన్నీలియోన్

## దక్షిణాది సూపర్‌స్టార్‌తో మూవీ



బాలీవుడ్ ప్రముఖ నిర్మాత, దర్శకుడు కరణ్‌జోహార్,..తాజాగా నిర్మిస్తున్న చిత్రంగురించి ఆసక్తికరమైన సమాచారం అందించారు.. దీనికి సంబంధించి ఇండైరెక్ట్‌గా వెల్లడించారు. కొన్ని సూచనల ద్వారా వివరాలను అంచనా వేయండి అంటూ ప్రేక్షకులను, సినీ అభిమానులను కోరారు.. ఈచిత్రంలో సౌత్‌లోసూపర్‌స్టార్ ఇపుడు పాన్ ఇండియా జగ్గర్‌నాట్‌ను అందించారని తెలిపారు. నటి విషయాని కొస్తే ఆమె చాలా ఇష్టపడే హీరోయిన్ అని అనానరు. ఏడాదిగా ఈచిత్రాన్ని చిత్రీకరిస్తున్నట్టు చిత్ర నిర్మాత విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఇందులో ఆసక్తికరమైన విషయం ఏంటంటే దర్శకుడు తీసుకున్న నిర్ణయానికి సంబంధించిన కీలక అంశాలు యూనిట్ కు కూడా తెలియకపోవటం విశేషం.. ఈచిత్రం త్వరలోతెరపైకి కానుందని తెలిసింది.. వివరాలను సరిగ్గా ఊహించినవారు యూనిట్‌తోపాటు సినిమా కు సంబంధించిన గ్లింప్స్‌నుచూసే అవకాశం ఉంటుందని తెలిపారు. కరణ్ జోహార్ విడుదల చేసిన ఈ ప్రకటన తో ఇందులో నటీనటులు ఎవరనేది ఆసక్తికరంగా మారింది.

## 'కిస్మత్' ఆకట్టుకునేలా ఉంటుంది

నరేష్ అగస్త్య, అభినవ్ గోమఠం, విశ్వదేవ్ ప్రధానపాత్రల్లో నటిస్తున్న చిత్రం కిస్మత్.. కామ్రేడ్ ఫిల్మ్స్ ఫ్యాక్టరీ, అధీరా ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. శ్రీనాధ్ బాదనేని దర్శక త్వం వహిస్తున్నారు. ఈచిత్రంలో అవసరాల శ్రీనివాస్ కీలకపాత్రలో నటిస్తున్నారు. రాజు నిర్మిస్తున్న ఈచిత్రానికి సిహెచ్ భాను ప్రసాద్ సహనిర్మాత.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచినచంది.. ఈచిత్రం ఫిబ్రవరి 2న విడుదల కానుంది ఈనేపథ్యం లో ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. అభినవ్ గోమఠం మాట్లాడుతూ, ఈచిత్రంలో భాగం



కావటం ఆనందంగాఉందన్నారు. దర్శకుడు చెప్పిన కథ చాలా నచ్చిందన్నారు. ఈసినిమాలో నటించటం ఆనందంగా ఉందన్నారు. ఈ క్రెడిట్ దర్శకుడిడే అని తెలిపారు. దర్శకుడు చాలా క్లారిటీతోరూపొందించినట్టు తెలిపారు.. ఇదొక క్రైమ్ కామెడీ మూవీ అన్నారు. ఇది కచ్చతంగా అలరిస్తుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో దర్శకుడుశ్రీనాథ్, అవసరాల శ్రీనివాస్, విశ్వదేవ్, సంగీత దర్శకుడు మార్క్ కే రాబిన్ తదితరులు మాట్లాడారు.

## 'బాబూ జగజ్జీవన్‌రామ్' బయోపిక్ ముచ్చట్లు

బాబూ జగజ్జీవన్‌రామ్ జీవితచరిత్ర ఆధారంగా దిలీప్‌రాజా దర్శకత్వంలోతాజాగా రూపొందుతున్న బయోపిక్ 'బాబూజి' షూటింగ్ శరగేంగా జరుగుతోంది.. ఈచిత్రం దేశ చలనచిత్ర చరిత్రలోచిరస్థాయిగా మిగిలిపోతుందని జగజ్జీవన్‌రామ్ కుమార్తె మీరాకుమార్ కుమారుడు డఆక్టర్ అన్షుపల్ అవిజిత్ అన్నారు. ఆదివారం తెనాలిలో షూటింగ్‌కు ఆయనక్లాప్ ఇచ్చారు. జగజ్జీవన్‌రామ్ పాత్రను చూస్తుంటే వాస్తంగా నిజమైన వ్యక్తినిచూసిన అనుభూతికలుగుతోందన్నారు.. సమర్థుడైన దర్శకుడు దిలీప్‌రాజా కావటంతో ఈసినిమా పాన్‌ఇండియా సినిమాగా నిలిచిపోతుందన్నారు. దర్శకుడు దిలీజ్‌రాజా మాట్లాడుతూ, మాటలు చెప్పేకంటే చేతల్లో సినిమాను చూపిస్తామన్నారు. హిందీ,తెలుగు,తమిళ,కన్నడ,మలయాళీ భాషల్లో డబ్బింగ్ చేస్తామని తెలిపారు. ఏ జన్మలోచేసుకున్న పుణ్యమోఈ జన్మలో జగజ్జీవన్‌రామ్ పాత్ర దొరికిందని టైటిల్‌రోల్ పోషిస్తున్న మిలటరీ ప్రసాద్ అన్నారు. తాజా షెడ్యూల్‌లో ఉత్తరప్రదేశ్‌కు చెందిన నటుడు అమీర్ చౌదరి, దేవిశెట్టి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సిఎంను కలిసిన టిఎఫ్‌ఐ ప్రతినిధులు

తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులు ఆదివారం తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాదించిన సిఎం రేవంత్‌రెడ్డిని ఈసందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా పరిశ్రమకు చెందిన పలు కీలక



అంశాలపై చర్చించారు.. తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి అధ్యక్షుడు దిల్ రాజు, తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి అధ్యక్షుడు కెఎల్ దామోదర ప్రసాద్, మండలి కార్యదర్శి వివైఎస్ చౌదరి, తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర వాణిజ్య మండలి అధ్యక్షుడు సునీల్ నారాయణ, కార్యదర్శి కె.అనుపమారెడ్డి, ఎంప్లాయీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు అనిల్‌కుమార్, కార్యదర్శి దొర, ప్రొడ్యూసర్స్ గిల్డ్ అధ్యక్షుడు పివీరవి కిశోర్, కోశాధికారి బాపినీడు, సుప్రియ తదితరులు ఉన్నారు.

## 'హను-మాన్' అద్భుత విజయం ప్రేక్షకులదే: యూనిట్

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ. హను-మాన్.. యంగ్ హీరో తేజ సజ్జ హీరోగా ప్రైమ్ షో ఎంటర్‌టైన్ మెంట్స్‌పై కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈచిత్రం అద్భుత విజయం అందుకుంది. ఈనేపథ్యంలో యూనిట్ గ్రాటిట్యూడ్ మీట్ నిర్వహించింది.. దర్శకుడు ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ, నిరంజన్‌గారి నిర్మాత దొరకటం మా అదృష్టం అన్నారు. చాలా గ్రాండ్‌గా అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని సపోర్ట్‌చేశారన్నారు. తాను తేజ చాలా కాలంగా జర్నీ చేస్తున్నామన్నారు. తేజ చాలా మంచి యాక్టర్ అనానరు. కష్టపడి పనిచేశాడన్నారు.




ప్రేక్షకుల నుంచి మంచిస్పందన రావటం ఆనందంగా ఉందనానరు. ఈసినిమాతోతను సూపర్ హీరో అయ్యాడన్నారు. ప్రేక్షకులందరి రుణం జై హనుమాన్‌తో తీర్చుకోబోతున్నానని అన్నారు.. ఈచిత్రం హనుమాన్‌కు వందరెట్లు ఉండబోతోందని తెలిపారు.. ఇంటర్నేషనల్ సినిమా చేయటానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు.. మంచి సినిమా తీసి పరిశ్రమ మేలుకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. హీరో తేజ సజ్జ మాట్లాడుతూ, ఈసినిమా కోసం టీం కష్టపడి పనిచేసిందన్నారు. మంచి అవుట్‌పుట్ వచ్చిందన్నారు. వరలక్ష్మిగారు ఈచిత్రంలో భాగం కావటం ఆనందంగా ఉందన్నారు. అమృత అద్భుతంగా తన పాత్రను చేసిందన్నారు. ఈసినిమా కోసం పనిచేసిన వారికి ధన్యవాదాలు అన్నారు. హీరోయిన్ అమృత అయ్యర్ మాట్లాడుతూ, ఈచిత్రంలో భాగం కావటం ఆనందంగా ఉందన్నారు. అందరూ హనుమాన్ మీనాక్షి అంటున్నారని తెలిపారు. దర్శకుడు, మేకర్స్‌కు ధన్యవాదాలు అని తెలిపారు. కార్యక్రమంలో వరలక్ష్మీశరత్‌కుమార్, నిర్మాత నిరంజన్‌రెడ్డి, నిర్మాత చైతన్య తదితరులు మాట్లాడారు.

## 'భామాకలాపం'2 టీజర్ రెడీ

హీరోయిన్ ప్రియమణి ప్రధాన పాత్రలో 2022లో ఆహా వీడియోలోప్రీమియర్‌గా వచ్చిన భామా కలాపం ప్రేక్షకులను ఆకట్టుకున్న సంగతి తెలిసిందే.. ఈచిత్రానికి సీక్వెల్‌గా భామాక లాపం 2 త్వరలో ఆహాలో విడుదల కానుంది.. ఫస్ట్‌పార్ట్‌కి దర్శకత్వం వహించిన అభిమన్యు దీనికి కూడ దర్శకత్వం వహిస్తు న్నారు.. కాగా ఈచిత్రానికి సంబంధించిన గ్లింప్స్‌ను ఇటీవలే విడుదల చేశారు. జనవరి 30న సినిమా టీజర్‌ను విడుదల చేయనున్నట్టు ఓటిటి ఫ్లాట్‌ఫామ్ తాజాగా వెల్లడించింది.. అలాగే టీజర్‌తేదీని వెల్లడించేందుకు పోస్టర్‌ను విడుదల చేశారు.. ఈచిత్రంవిడుదల తేదీ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. త్వరలో అధికారికంగా ప్రకటించనున్నారు.. డ్రీమ్ ఫార్మర్స్ బ్యానర్‌పై బాపినీడు బి, సుధీర్ ఈదర ఆహాతో కలిసి నిర్మిస్తున్నారు. ప్రశాంత్ ఆర్.విహారీ సంగీతం అందిస్తున్నారు.



## విశ్వక్‌సేన్ 'గామి' ఫస్ట్‌లుక్

మాస్ క దాస్ విశ్వక్‌సేన్ ప్రేక్షకుల్లో తనదైన ముద్ర వేసుకున్నారు.. కమర్షియల్ ఎంటర్‌టైనర్ లు చేయటంతోపాటు యూనిక్ కాన్సెప్ట్ చిత్రాలతో ప్రయోగాలు చేస్తున్నారు. విద్యాధర్ కాగిత దర్శకత్వంలో ఆయన నటిస్తునన ప్రతిష్టాత్మక చిత్రం గామి.. కారీనతక్ కూల్ట్ క్రియేషన్స్‌పై కార్తీక్ శబరీష్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈ అడ్వెంచర్ డ్రామాను వి.సెల్యూలాయిడ్ సమర్పి స్తోంది. తాజాగా మేకర్స్ హైదరాబాద్ కామిక్ కాన్‌లోఫస్ట్‌లుక్‌ను విడుదలచేశారు.. అఘోరా గెటప్‌లో విశ్వక్‌సేన్ ఆశ్చర్యపరిచారు. చుట్టూ చాలా మంది అఘోరాలు అతన్ని తాకటానికి ప్రయత్నిస్తారు.. పోస్టర్ టెర్రిఫిక్‌గా ఉంది. డార్క్ మిస్టీరియస్ ఫీలింగ్‌ను కల్గిస్తోంది.. ఆడియెన్స్‌లో క్యూరియాసిటీని క్రియేట్ చేస్తోంది. ఈచిత్రంలో ఆయన శంకర్ అనే అఘోరాగా కన్పించనున్నారు.. దర్శకుడు మాట్లాడుతూ, ఈచిత్రంలో అఘోరా సెటప్‌తో పాటు, రెండు విభిన్నమైన సెటప్‌లు ఇతర పాత్రలు ఉన్నాయన్నారు. ప్రమోషన్స్‌లో వాటి గురించి రివీల్ చేస్తామని తెలిపారు.చాందిని చౌదరి హీరోయిన్‌గానటిస్తోంది.. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తామని తెలిపారు.



# గోడలే కాన్వాసులైతే..

సాధారణంగా పిల్లలున్న ఇంటిని తేలికగా గుర్తుపట్టొచ్చు. గది గోడలన్నీ గీతలతో నిండిపోయి ఉంటాయి. కొందరు తల్లిదండ్రులు పిల్లలకు ఇందులో స్వేచ్ఛనిస్తే, మరికొందరు మాత్రం



క్రమశిక్షణంటూ గోడ దరిదాపులకు వెళ్లనివ్వరు. అయితే ఇలా కనపించిన చోటల్లా గీతలు గీయడం, బొమ్మలేయడం వంటివి పిల్లల మానసిక ఎదుగుదలను సూచించేవే అంటున్నారు నిపుణులు. మెదడులో కలిగే ఆలోచనలు, ఊహలను చిన్నారులు అలా గోడలపై గీస్తూ ప్రదిర్శస్తారు. పెద్దవాళ్లు పిచ్చి గీతలని పిలిచే అవన్నీ తమ ఎదు రుగా కనిపించే వస్తువులు, దృశ్యాలకు పిల్లలు గీసే ప్రతిరూపాలే. అలా చేయొద్దని నిరోధిస్తే ఆ చిట్టి మెదడులో కలిగే ఆలోచనలకు తల్లిదండ్రులు అనకట్ట వేసినట్లే. మరో మార్గం.. మనసులో తోచినదానికి రూపాన్నివ్వాలనుకున్నప్పుడు కంటికెదురుగా కనిపించే గోడే పిల్లలకు కాన్వాస్ అవుతుంది. అందినంత మేరకు సునాయసంగా గీతలు గీస్తారు. ఎదుగుతున్న కొద్దీ కంటికి కనిపించినవాటన్నింటినీ గోడపై బొమ్మల్లా వేస్తారు. వారి మెదడులోని ఆలోచనలను నిరోధించ కుండా ప్రోత్సహిం చడం పెద్దవాళ్ల బాధ్యత. బొమ్మలు గీయడానికి చిన్నారులకు మరో మార్గాన్నివ్వాలి. చిన్న బ్లాక్ బోర్డు లేదా వైట్ బోర్డు సౌకర్యాన్ని కల్పిం చాలి. దానిపై మార్కర్, చాక్‌పీస్‌తో గీయడం నేర్పించాలి. వారిని ప్రోత్సహించి సృజనాత్మకతను వెలికి తీయాలి. రెండేళ్ల వయసుకు డ్రాయింగ్ పుస్తకంలో క్రేయాన్స్‌తో రంగులు నింపడ మెలాగో చెప్పాలి. అమ్మానాన్నా ఇచ్చే ప్రోత్సా హమే పిల్లల్లో చిత్రకారు డిని బయటకు తెస్తుంది. అయిదేళ్లు నిండేసరికి వారికి తెలియ కుండానే ఇదొక అభిరుచిగా మారే అవకాశం ఉంది. ❑

# కృషికి గుర్తింపే 'పద్మ' పురస్కారాలు

ఒక్క అడుగు ఏం చేయగలదు? మార్పునకు నాంది కాగలదు. వేల జీవితాలను మార్చగలదు. నడిచిన మార్గంలో బలమైన ముద్ర వేయగలదు. అందుకు ఉదాహరణలే ఈ మహిళలు! ఒంటరి భావన వదిలి ముందడుగు వేశారు. తమ తమ రంగాల్లో రాణించారు. స్ఫూర్తిని నింపారు. ఆ కృషికి గుర్తింపే ఈ 'పద్మ' పురస్కారాలు. వారిలో కొందరి గురించి తెలుసుకుందాం..

**. మధుబని శిక్షణలో...** మధుబని చిత్రకళలో నాలుగు దశాబ్దాలుగా సేవలందిస్తున్న కళాకారిణి **శాంతిదేవి** పాశ్వాన్‌ను ఈ ఏడాది 'పద్మ' అవార్డు వరించింది. బిహార్, మిథిలాలోని మధుబని జిల్లాలో సీమా గ్రామంలో పుట్టారీమె. నిమ్మ వర్గంలో పుట్టి.. అవమానాలెన్నో ఎదర్కొన్న ఈమె, తన కళానైపుణ్యాలతో ఇప్పుడు ప్రపంచస్థాయికి చేరుకొన్నారు. జీ 20 సదస్సులో తన చిత్రకళను ప్రదర్శించే అర్హతను పొందారు. మధుబని కళకు వేల ఏళ్ల చరిత్ర ఉంది. ఓర్పు, సహనం ఉంటే చాలు. అద్భుతంగా మధుబని చిత్రాల్ని చిత్రించొచ్చు. రామాయణం వంటి కావ్యాలను చిత్రలేఖనం రూపంలో చెప్పొచ్చు. అపూర్వమైన ఈ కళను సంరక్షించి శాశ్వతం చేయాలనేది నా లక్ష్యం. నేటి తరానికి దీన్ని దగ్గరచేయడానికి శిక్షణనిస్తున్నా. ఇప్పటివరకు దాదాపు 20వేల మందికి పైగా ఇందులో శిక్షణ తీసుకొన్నారని చెబుతున్న శాంతిదేవి విదేశాల్లోనూ తన ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. వర్క్‌షాపులు నిర్వహిస్తూ.. భారతీయ సంప్రదాయ చిత్రకళను ప్రపంచవ్యాప్తం చేస్తున్నారు. ఎక్కడ పుట్టామని కాదు ఎంత సాధించామన్నది ముఖ్యమని నిరూపిస్తున్నారీమె. ఈమె రూపొందించిన చిత్రలేఖనాలు



అమెరికా, జపాన్, హాంకాంగ్ వంటిచోట్ల ప్రదర్శిత మవుతున్నాయి. కళాభివృద్ధిలో ఈమె చేపడుతున్న కృషికి 'తామ్రపాత్ర', 'అశోక్‌చక్రం, చేతనా సమితి వంటి జాతీయ అంతర్జాతీయ అవార్డులెన్నో అందుకున్నారీమె.

**చక్మా చేనేతతో...** చేనేత కళలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని పొందారు **స్మృతిరేఖ** చక్మా. అలనాటి చేనేత కళను నేటి తరానికీ అందిస్తున్నారు. వేల మంది గిరిజన మహిళలకు ఇందులో శిక్షణనిచ్చి ఉపాధిని కల్పించడంలో కృషి చేస్తున్నారు. ఈ సేవలకుగాను ఈ ఏడాది ఈమెను 'పద్మ' అవార్డు వరించింది. త్రిపురలోని అగర్తలాలో చక్మా గిరిజన జాతిలో పుట్టారీమె. తరతరాలుగా వస్తున్న సంప్రదాయ చక్మా చేనేత కళపై స్మృతికి బాల్యంలో అంతగా ఆసక్తి లేదు. ఇంట్లో నానమ్మ, అమ్మ సమయం దొరికినప్పుడల్లా మగ్గంపై కూర్చునేవారు. నాకంతగా శ్రద్ధ ఉండేది కాదు. దీంతో అమ్మ తరచూ కోప్పడేది. అయితే పదోతరగతి తర్వాత ఆసక్తి మొదలైంది. ఛాలెంజ్‌గా తీసుకొని, నానమ్మ నేసే రకరకాల డిజైన్లన్నీ మగ్గంపై నేసి చూపించి అమ్మను ఆశ్చర్యపరిచా. అప్పటి నుంచి వెనుతిరిగి చూడలేదంటారు స్మృతి. అతి తక్కువ కాలంలోనే నైపుణ్యాలు పెంచుకొని సొంతంగా పలురకాల డిజైన్లనూ ఆవిష్కరించారీమె. అయిదు దశాబ్దాలుగా ఈ కళలో ఆమె ప్రదర్శిస్తున్న నైపుణ్యం, అందిస్తున్న సేవల కారణంగా రాష్ట్రపతి తనుంచి మాస్టర్ వీవర్ వార్డు సహా 'సూత్రకార్ సమ్మాన్, సంత్ కబీర్ వంటి పురస్కారాలెన్నో అందుకొన్నారు. ప్రముఖుల ప్రశంసలనూ పొందారు. శాలువాలు, చీరలు తదితర వస్త్రాలపై జామెట్రిక్



మోటిఫ్‌లు తీర్చిదిద్దడం ఈమె ప్రత్యేకత. బద్దుడితోపాటు ప్రముఖ నాయకుల రూపాలను నేతలో ప్రతిఫలించేలా చేశారు. నూలుకు ఈమె వినియోగించే రంగులన్నీ వేర్లు, విత్తనాలు, మూలికలు, ఆకుల నుంచి తీసిన సహజ వర్ణాలే. ఉజెయా జాధా పేరుతో గిరిజన మహిళలకూ.. శిక్షణనిచ్చి ఉపాధి పొందేలా మార్గనిర్దేశం చేస్తున్నారు 63 ఏళ్ల స్మృతి.

**ఆది తెగ మూలికలతో...** అరుణాచల్ ప్రదేశ్‌కి చెందిన మూలికావైద్య నిపుణురాలు **యనుంగ్ జమోహ్** లెగోను పద్మశ్రీ వరించింది. ఆది తెగ సంప్రదాయ మూలికా వైద్య



వ్యవస్థను పునరుద్ధరించినందుకే ఈ ఘనత దక్కింది. ఆది క్వీన్ ఆఫ్ హెర్బ్స్‌గా పిలిచే యనుంగ్‌ది తూర్పు సియాంగ్‌లోని మారుమూల గిరిజన పల్లె. అస్సోం విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ పూర్తిచేశారు యనుంగ్. ఆమె తల్లి సంప్రదాయ వైద్యం చేసేవారు. తండ్రి సామాజిక కార్యకర్త. వారి లక్షణాలే పుణికి పుచ్చుకున్నారేమో.. ఎవరికి ఏ కష్టమొచ్చినా తక్షణం స్పందించే గుణం ఆమెను మూలికా వైద్యంపై దృష్టి సారించేలా చేసింది. ఎంతో ఆరోగ్యంగా ఉండే మా పూర్వికుల జీవన విధానాలు. ఎలాంటి అనారోగ్యానైనా తరిమికొట్టే ఔషద మూలికా చికిత్స కనుమరుగవుతుండటం గమనించా. దీన్ని పునరుద్ధరించాలని నిర్ణయించుకున్నా అంటారామె. ఇందుకోసం ఔషధ మూలికల్ని సేకరించడం మాత్రమే సరిపోదని భావించారు. ప్రతి ఇంటా హెర్బల్ కిచెన్ గార్డెన్ ఏర్పాటుకి కృషి చేశారు. వివిధ స్వయం సహాయక బృందాలతో కలిసి పనిచేశారు. ఇలా జిల్లావ్యాప్తంగా ఏటా 5000కు పైగా ఔషధ మొక్కలను ఇంటి తోటలుగా పెంచాలనే లక్ష్యం పెట్టుకున్నారు. ఆమె భర్త గుమిన్‌లెగో వ్యవసాయ కార్మికుడు. వీరికి నలుగురు పిల్లలు. ఆర్థిక ఇబ్బందులు, వ్యక్తిగత సవాళ్లు వేధిస్తున్నా.. పదమూడేళ్లుగా తన ప్రయాణాన్ని ఆపలేదామె. పదివేలమందికిపైగా వైద్య సాయం చేశారు. లక్షల మంది ప్రజలకు ఔషధ మూలికల గురించి అవగాహన కల్పించారు. ఈ సేవలే ఆమెకీ పురస్కారాన్ని అందించాయి.

**పాతిక వేలకుపైగా సర్జరీలతో....** చిన్నప్పుడు కాలు బయట పెట్టాలంటే చాల ఆలోచించేవారు. **ప్రేమా ధనరాజ్!** తన రూపాన్ని చూసి వెక్కిరించేవారు కొందరైతే, భయపడేవారు మరికొందరు. బెంగళూరుకు చెందిన ఈమె ఎనిమిదేళ్ల వయసులో అనుకోకుండా అగ్ని ప్రమాదానికి గురయ్యారు. బతకడమే కష్టమనుకున్నారంతా. ముఖమంతా కాలిపోయింది. మాట కూడా రాలేదు. ఈ సారి తప్పక బాగవుతావు అంటే నొప్పిని భరించి మరీ ఒకదాని తర్వాత మరొకటి 12 శస్త్రచికిత్సలు చేయించుకున్నారు. కానీ రూపంలో పెద్దగా మార్పులేదు. బతకడమే దండగ అనుకుంటున్న ప్రేమను ఆమె తల్లి, చికిత్స చేసిన డాక్టర్ ప్రోత్సహించారు. వారి సాయంతో ఆత్మవిశ్వాసం పెంచుకొని తిరిగి చదువు ప్రారంభించారు. అమ్మ కోరిక మేరకు వైద్యురాలవ్వాలి. తనలాంటి వారికి సాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు ప్రేమ. ప్లాస్టిక్ సర్జరీలో ఎండి చేసి, తను చికిత్స పొందిన వైద్యశాల, వెల్లూరు సిఎంసిలో చేరారు. అంచెలంచెలుగా ఎదిగి, ప్లాస్టిక్ సర్జరీ విభాగానికి అధిపతి అయ్యారు. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ప్రేమ పాతిక వేలకు పైగా సర్జరీలు చేశారు. అగ్నిరక్ష ప్రారంభించి అగ్ని ప్రమాద బాధితులకు చికిత్సలు చేయడమే కాదు, తిరిగి ఆత్మవిశ్వాసంతో జీవించేలా చేస్తున్నారామె. కొందరు బాధితులను వలంటీర్లుగా చేర్చుకొని ఉపాధినీ చూపిస్తున్నారు.



ఈ సేవలకు గుర్తింపుగానే 72 ఏళ్ల ప్రేమను పద్మశ్రీ వరించింది.

**నారియల్ అమ్మ....** వినూత్న పద్ధతులతో సేంద్రియ వ్యవసాయాన్ని చేయటమే కాదు. చుట్టు పక్కల వారినీ అదే మార్గంలో నడిపిస్తున్నారు సౌత్ అండమాన్‌కు చెందిన 69 ఏళ్ల **కె. చెల్లమ్మాల్**. తన పది ఎకరాల్లో వ్యవసాయం చేస్తూ అంతరపంటగా అల్లం, అరటి, లవంగాలు,అనాస వంటి వాటినీ పండిస్తున్నారు. రెండు హెక్టార్లలో కొబ్బరి మొక్కలతో పాటు 460 రకాల తాటిచెట్లనూ సాగు చేస్తున్నారు. వాటిని తెగుళ్ల బారి నుంచి రక్షించుకోవటానికి వినూత్నమైన మార్గాలను కనిపెట్టారు. అలా ఏడాదిలో 27 వేలకు పైగా కొబ్బరికాయలను పండించారు. అక్కడ ఉండే మరో 150 మంది రైతులూ సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లేలా ప్రోత్సహించారామె. అక్కడి వాళ్లు చెల్లమ్మాల్‌ను ప్రేమగా నారియల్ అమ్మ అని పిలుచుకుంటారు. నిత్యం కొత్త పరిష్కారాలు అన్వేషిస్తూ ఐదు



దశాబ్దాలుగా వ్యవసాయ రంగంలో విశేష కృషి చేస్తోన్న ఈమెను ఈ ఏడాది పద్మశ్రీ వరించింది. అయితే సేంద్రియ సాగులో ఎన్నో సృజనాత్మక పద్ధతులకు శ్రీకారం చుట్టిన చెల్లమ్మాల్ చదివింది ఆరో తరగతే. ❑

# జుట్టును పెంచే గింజలు

జుట్టుకు పైపైన ఎన్ని లేపనాలు పూసినా.. ఫలితం తక్కువ. పోషక విలువలున్న ఆహారానికి కొన్ని రకాల గింజలు జత చేసి తీసు కుంటేనే శిరోజాలు పెరుగుతాయంటున్నారు నిపుణులు..



**నువ్వులు..** నలుపు, తెలుపు నువ్వుల్లో విటమిన్లు, పాలీ శాచురేటెడ్ ఫ్యాటీయాసిడ్లు, ఖనిజ లవణాలు పుష్కలంగా ఉంటాయి. వీటిని రోజూ ఆహారంలో భాగంగా తీసుకుంటే జుట్టు కుదుళ్లను బలంగా ఉంచి రక్త ప్రసరణ సవ్యంగా సాగేలా చేస్తాయి. హార్మన్ల అసమతుల్యతను సమన్వయం చేసి జట్టు రాలకుండా చేస్తాయి.

**పొద్దు తిరుగుడు..** ఈ విత్తనాలు ఫ్రీరాడికల్స్‌కు వ్యతిరేకంగా పోరాడేలా చేస్తాయి. వీటిలోని జింక్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్-ఇ వంటివి శిరోజాల పెరుగుదలలో తోడ్పడతాయి. దీంతో ఒత్తైన, మృదువైన కురులు మీ సొంతమవుతాయి.

**అవిసె గింజలు :** ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, పీచు, ప్రొటీన్లు సహా మెగ్నీషియం, క్యాల్షియం వంటి పలురకాల ఖనిజాలు పుష్కలంగా ఉండే ఈ గింజలు శిరోజాలకు రక్తప్రసరణ బాగా జరిగేలా చేసి, ఆరోగ్యంగా పెరిగేలా చేస్తాయి.

**గుమ్మడి..** రోజూ చెంచా గుమ్మడి విత్తనాలను తీసుకుంటే ఫలితాలెన్నో. ముఖ్యంగా వీటిలోని జింక్, సెలెనియం, మెగ్నీషియం, ఐరన్ క్యాల్షియం, కాపర్, ఎబిసి మిటమిన్లు కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మ రంధ్రాలను శుభ్రంగా ఉంచి చుండ్రు రానివ్వవు. ఒత్తయిన జుట్టును సొంతం చేస్తాయి.

**చియా..** ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉండే ఈ విత్తనాలు మాడును ఆరోగ్యంగా ఉంచుతాయి. వీటిలో పుష్కలంగా ఉండే పీచు, ప్రొటీన్లు తదితర ఖనిజలవణాలు, యాంటీ ఆక్సిడెంట్లు జుట్టు రాలకుండా ఒత్తుగా ఉండేలా చేస్తాయి.

**మెంతులు ..** వీటిలోని ప్రొటీన్లు, నియాసిన్, అమైనో యాసిడ్స్, పొటాషియం శిరోజాల పెరుగుదలకు తోడ్పడతాయి. చెంచా పెరుగులో పావుచెంచా మెంతులను నానబెట్టి రోజూ తీసుకుంటే జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. ❑

# అందాల బెనారస్

లక్ష్మీదేవికి ప్రతిరూపంలా.. పెళ్లిలో పుత్తడి బొమ్మలా.. వేడుకలో చక్కని చుక్కలా.. కార్యాలయంలో ఆధునిక వనితలా.. సందర్భం వేదిక ఏదైనా అతివల అందాన్ని ద్విగుణీకృతం చేస్తూ అన్ని చోట్లా ప్రత్యేక ఆకర్షణగా నిలుపుతుంది బెనారస్ పట్టు.









# మనమంతా అతిథులమే !

ఆధ్యాత్మికం

'ఒకవేళ హిందూ ధర్మగ్రంథాలన్నీ కాలిపోయినా, ఈశావాస్యోపనిషత్తు మొదటి మంత్రం ఒకటి మన జ్ఞాపకాల్లో నిలిచి ఉంటే చాలు.. హిందూ మతం ఎప్పటికీ ఉండిపోతుంది.' అన్నాడు గాంధీ మహాత్ముడు. ఆ మంత్ర మేమిటో మనందరం తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. 'తేన త్యక్తేన భుంజీథా, మా గృధఃకస్య స్విద్ధన్నం' అంటే త్యాగ భోగాలు, పరుల సంపదలను ఆశించకూడదన్నమాట. ఇదో దివ్య సందేశం. అదే అనర్థాలకు కారణం. అన్నదమ్ములు, దాయాదులు, స్నేహితుల మధ్య కలహాలు జరుగుతున్నాయి. రామాయణ యుద్ధానికి కారణం రావణుడు సీతను అపహరించడమే! భారత యుద్ధానికి కలహాలు జరగుతున్నాయి. రామాయణ యుద్ధానికి కారణం రావణుడు సీను అపహరించడమే! భారత యుద్ధానికి కారణం కౌరవులు పాండవుల ఆస్తిని ఆశించడమే! అన్ని గొడవలూ ఘర్షణలకు మూలకారణం దురాశే. ప్రపంచ మంతా ఈ శ్లోక



సందేశాన్ని వంట పట్టించుకుంటే. మారణహోమం లేక శాంతిధామంలా ఉండేది. సర్వతో ముఖాభివృద్ధి జరిగేది. ఇందులో ఇంకో సందేశమూ ఉంది. ఈ బ్రహ్మాండమంతా ఆ పరమేశ్వరు నిదే. సర్వ జంతు, వృక్ష, వస్తు సముదాయానికి అతడే యజమాని. మనం అతిథులం మాత్రమే. ప్రస్తుతం ఇతర జంతుజాలానికీ, అలాగే రేపటి తరాలకీ కూడా మనలానే జీవించే హక్కు ఉందని గ్రహిస్తే పర్యావరణానికి హాని కలగదు. అందుబాటులో ఉన్న ప్రకృతి వరప్రసాదాన్ని అవసరమైనంతే అనుభవించి, సంతృప్తి చెంది, ముందు తరాలకు అప్పజెప్పాలన్నది ఈ శ్లోక భావన. ❑

# చేజేతులా వదులుకున్న తొలిటెస్ట్




## బ్యాటింగ్ వైఫల్యంతోనే భారత్ ఓటమి

### 28 పరుగుల తేడాతో ఇంగ్లండ్ విజయం

**హైదరాబాద్(ఉప్పల్):** ఇంగ్లండ్ భారత్‌జట్లమధ్య హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ స్టేడియం వేదికగా ముగిసిన తొలిటెస్టులోభారత్ ఓటమి చవిచూసింది. ఇరుజట్లు విజయం కోసం హోరాహోరీ పోరాడినా ఇంగ్లండ్ అద్భుత బౌలింగ్‌తోభారత్‌కు షాకిచ్చింది. నాలుగోరోజు ఇంగ్లండ్‌రెండో ఇన్నింగ్స్‌లో 420 పరుగుల భారీ స్కోరుచేయడంతో భారత్‌ముందు 231 పరుగుల లక్ష్యం నిర్దేశించింది. అయితే ఛేదనలో భారత టాపార్డర్, మిడిలార్డర్ తడబడింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 69.2 ఓవర్లలో 202 పరుగులకు ఆలౌట్ అయింది. ఫలితంగా ఇంగ్లండ్ 28 పరుగుల తేడాతో గెలిచింది. ఛేదనలో 119 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయిన భారత్‌ను అశ్విన్ 84 బంతుల్లో 28 పరుగులు సాధించాడు. కోనశ్రీకర్‌భరత్ 59 బంనతుల్లో 28 పరుగులుచేసి ఆదుకున్నారు. భారత్ విజయానికి చేరువగా వచ్చినాతొలిటెస్టు ఆడుతున్న ఇంగ్లండ్ స్పిన్నర్ టామ్ హార్లీ తన స్పిన్‌తో భారత్‌ను చుట్టేసి ఇంగ్లండ్‌కు విజయాన్ని అందించాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఆతడు ఏడు వికెట్లు తీసి భారత్‌ను దెబ్బతీసాడు. ఆదివారంఓవర్‌నైట్ స్కోరు 316-6తో ప్రారంభించిన ఇంగ్లండ్ మరో 104 పరుగులుజోడించింది. ఓలిపోప్ 196 పరుగులుచేసి తృటిలో డబుల్‌సెంచరీ కోల్పోయాడు. రిహాన్ అహ్మద్ 28, టామ్ హార్ట్లీ 34 పరుగులతో రాణించడంతో ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 420 పరుగుల భారీ స్కోరుచేసింది. టీమిండియా ముందు 231 పరుగుల లక్ష్యం నిర్దేశించింది. లక్ష్యఛేదనలో భారత్‌కు ఓపెనర్లు తొలి వికెట్‌కు 42 పరుగులుజోడించారు. తొలి ఇన్నింగ్స్‌లో ధాటిగా ఆడిన జైస్వాల్ రెండో ఇన్నింగ్స్‌లో 35 బంతులాడి 15 పరుగులే చేసాడు. టామ్ హార్లీచేసిన 12వ ఓవర్‌లో భారత్‌కు డబుల్‌షాకులు తాకాయి. జైస్వాల్‌తోపాటు శుభ్‌మన్‌గిల్‌కూడా ఔట్ అయ్యాడు. 58 బంతులాడి 39 పరుగులుచేసిన రోహిత్‌శర్మను కూడా హార్లీనే ఔట్‌చేసాడు. 63 పరుగులకే భారత్‌మూడు వికెట్లు కోల్పోయింది. ఈ క్రమంలో కెఎల్‌రాహుల్ 22 పరుగులుచేసి ఆతడికి జతగా అక్షర్‌పటేల్ 17పరుగులుచేసాడు. ఈ ఇదనదరూ నాలుగో వికెట్‌కు 32 పరుగులుజోడించారు. కానీ టీ విరామం తర్వాత భారత్‌ను హార్లీమళ్లీ దెబ్బకొట్టాడు. అక్షర్‌పటేల్‌ను ఔట్‌చేసి ఇండియాను ఒత్తిడిలోకి నెట్టాడు. ఆదుకుంటారనుకున్న రాహుల్‌శ్రేయస్ అయ్యర్(13)లు నిరాశపరిచారు. తొలి ఇన్నింగ్స్‌లో 87 పరుగులుచేసిన రవీంద్రజడేజా రెండు పరుగులచేసాడు. స్టోక్స్ అద్భుతమైన త్రోకు రనౌట్ అయ్యాడు. అయ్యర్‌ను జాక్‌లీచ్ ఔట్‌చేయడంతో భారత్ ఏడు వికెట్లు నష్టపోయి కష్టాల్లోపడింది. క్రమం తప్పకుండా వికెట్లు నష్టపోతున్న భారత్‌ను సీనియర్ ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్‌తోపాటు కీపర్ శ్రీకర్‌భరత్ ఆదుకున్నారు. స్పిన్‌తో విజృంభిస్తున్న ఇంగ్లండ్ బౌలర్లను ఈజంట అద్భుతంగా అడ్డుకుంది.

అనవసర షాట్లకు పోకుండా మంచి బంతులను గౌరవిస్తూనే గతితప్పిన బంతులకే పరుగులు రాబట్టారు. 8 వికెట్‌కు ఈ ద్వయం 8వ వికెట్‌కు 57 పరుగులుజోడించింది. ఇంగ్లండ్ బౌలర్లను 21 ఓవర్లపాటు నిలువరించారు. చివరిరోజుకు ఫలితం వస్తుందని, సోమవారం వరకూ లాగుతారని అంతాభావించారు. ఆతమరో రెండు ఓవర్లలో ముగుస్తుందనగా భరత్‌ను హార్లీ బౌల్డ్‌చేసాడు. ఆతర్వాతి ఓవర్‌లోకూడా అశ్విన్‌ముందుకొచ్చి ఆడబోయి స్టంపౌట్ అయ్యాడు. చివరి బ్యాటర్‌గా వచ్చిన సిరాజ్ 12 బుమ్రా ఆరు పరుగులు పదో వికెట్‌కు 25 పరుగులుజోడించారు. అయితే మళ్లీ హార్లీయే వేసిన చివరి ఓవర్‌లో సిరాజ్ స్టంపౌట్ కావడంతో ఇంగ్లండ్ ఘనవిజయం సాధించింది.




## బ్యాటింగ్ వైఫల్యమే కొంపముంచింది

### తొలి టెస్ట్ ఓటమిపై రోహిత్

**హైదరాబాద్:** ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్టులో భారత్ ఓటమి తర్వాత కెప్టెన్ రోహిత్‌శర్మ మాట్లాడుతూ బ్యాటింగ్ వైఫల్యంతోనే ఓడిపోయామని చెప్పాడు. తొలతి ఇన్నింగ్స్‌లో 190 పరుగుల ఆధిక్యం లభించడంతో మేం గెలుస్తామన్న నమ్మకం ఉండేదని, కానీ ఓలీపోప్ మాత్రం అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి మ్యాచ్‌ను మలుపు తిప్పాడని అన్నాడు. భారత పరిస్థితుల్లో నేనుచూసిన ఉత్తమ ఇన్నింగ్స్ పోప్‌దే. ఆతడి ఆటతీరుకోసం ఎంత చెప్పుకున్నా తక్కువే. అయితే 230 పరుగులేమీ పెద్ద లక్ష్యం కాదని రోహిత్ అన్నాడు. ఏది ఏమైనా మేం ఒక టీమ్‌గా విఫలం అయ్యాం. మ్యాచ్‌ను ఐదోరోజువరకూ తీసుకెళ్లాలని భావించాను. కానీ వెంటవెంటనే వికెట్లు నష్టపోవడంతో మ్యాచ్ నాలుగురోజుల్లోనే ముగిసిపోయింది. అయితే మా లోయర్ ఆర్డర్ బ్యాటర్లుమాత్రం చివరివరకూ పోరాడారని మ్యాచ్ తర్వాత రోహిత్‌శర్మ అన్నాడు.

## అండర్19 యుఎస్‌ఎపై భారత్ గెలుపు!

**బ్లోంఫోంటీన్:** ఐసిసి అండర్19 ప్రపంచకప్‌లో భారత్ హ్యాట్రిక్ నమోదుచేసింది. గ్రూప్‌స్టేజిలో యుఎస్‌పై 201 పరుగుల తేడాతో టీమిండియా విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 326 పరుగులుచేసింది. అర్షిన్ కులకర్ణి 108 సెంచరీ సాధించగా ముషీర్‌ఖాన్ 73 పరుగులతో అర్ధసెంచరీ పూర్తిచేసాడు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన యుఎస్ఎ 8 వికెట్లు నష్టపోయి 125 పరుగులకే పరిమితమైంది. ఉత్కర్ష్‌శ్రీవాత్సవ 40 పర్వాలేదనిపించాడు. అమోఘ్ ఆరేపల్లి 27 పరుగులుచేయగా ఆరిన్ నడక్కర్ణి 20 పరుగులతో పోరాడినా ఓటమి అంతరం మాత్రం తగ్గింది. భారత బౌలర్లు నమన్ తివారినాలుగు, రాజ్ లింబాని, మురుగన్ అభిషేక్‌ప్రియాంషుమోలియా, సౌమీ పాండే తలోక వికెట్‌తీసారు. మంగళవారం నుంచి సూపర్‌సిక్స్ మ్యాచ్‌లు ప్రారంభం అవుతాయి. యుఎస్ఎ పై భారత్ బ్యాటర్లు చెలరేగారు. ఓపెనర్ ఆదర్శ్‌సింగ్ 25తో అర్షిన్‌కులకర్ణి తొలి వికెట్‌కు 46 పరుగులుజోడించాడు. ఆదర్శ్ ఔట్ అయిన తర్వాత క్రీజులోకి వచ్చిన ముషీర్‌ఖాన్‌తోకలిసి అర్షిన్ రెండో వికెట్‌కు 155పరుగుల భాగస్వామ్యం నిరినమంచాడు. ముషీర్ ఔట్ అయినప్పటికీ కెప్టెన్ ఉదయ్ సహారన్ 35తో అర్షిన్‌మరో 56 పరుగులుజోడించాడు. ఈ క్రమంలో అర్షిన్ సెంచరీ పూరినతచేసుకున్నాడు. యుఎస్ఎ బౌలర్లు పుంజుకోవడంతో స్వల్ప వ్యవదిలో భారత్ వికెట్లను చేజార్చుకుంది. ప్రియాన్షు మోలియా 27, సచిన్‌దాస్ 20, అరవెల్లి అవనీశ్ 12పరుగులుచేసారు. యుఎస్ఎ బౌలర్లు అతీంద్ర సుబ్రమణియన్ రెండు, ఆరిన్ నడక్కరి,ఆర్యగార్గ్, రిషిరమేష్ తలో వికెట్ పడగొట్టారు.



## శ్రీలంకబోర్డుపై నిషేధం ఎత్తేసిన ఐసిసి




**కొలంబో:** శ్రీలంక క్రికెట్‌కు అంతర్జాతీయ క్రికెట్‌మండలి ఐసిసి గుడ్‌న్యూస్ చెప్పింది. గత ఏడాది నవంబరులో శ్రీలంకక్రికెట్‌పై విదించిననిషేధాన్ని తాజాగా ఎత్తివేసింది. కొంతకాలంగా లంక క్రికెట్‌బోర్డుపై ఓ కన్నేసి ఉంచిన ఐసిసి బోర్డు తీసుకుంటున్న చర్యలపై సంతృప్తిని వ్యక్తంచేసింది. శ్రీలంక క్రీడామంత్రి హరిన్ ఫెర్నాండో ట్వీట్‌చేస్తూ ఎస్సెల్సీపై నిషేధం ఎత్తివేసిందని ప్రకటించారు. గత ఏడాది వన్డే వరల్డ్‌కప్‌లో లంక దారుణ వైఫల్యం నేపథ్యంలో శ్రీలంక ప్రభుత్వం ఎస్సెల్సీ బోర్డుసభ్యులపై వేటువేసింది. క్రికెట్‌బోర్డులోప్రభుత్వ జోక్యాన్ని ఒప్పుకునేదిలేదని, ఐసిసి ఎస్సెల్సీపై నిషేధం విధించిన సంగతి తెలిసిందే. నిషేధంతో లంక ఈ ఏడాది ఐసిసి అండర్19 ప్రపంచకప్ ఆతిథ్య హక్కులను కోల్పోయింది. ప్రస్తుతం దక్షిణాఫ్రికాలో జరుగుతున్న ఈ టోర్నీ వాస్తవానికి లంకలో జరగాలి.ఐసిసి నిషేధానికి వ్యతిరేకంగా లంకబోర్డు నవంబరు 21న అప్పీల్‌చేసింది. ఈ క్రమంలో ఐసిసి సిఇఒ జెఫ్ అల్లార్డిస్ లంక అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘేతోపాటు హరిన్ ఫెర్నాండోతో చర్చలుజరిపారు. చర్చలతో సంతృప్తిచెందిన ఐసిసి తాజాగా నిషేధాన్ని ఎత్తివేసింది.

## సింగిల్స్‌లోనూ షాకిచ్చిన ఇటలీ స్టార్ జన్నిక్ సిన్నర్




**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగి మరో టైటిల్ నెగ్గాలనిచూసిన వరల్డ్ నంబర్‌వన్ నొవాక్ జకోవిచ్‌కు సెమీస్ లో షాకిచ్చిన ఇటలీ కుర్రాడు జన్నిక్ సిన్నర్ మరో సంచలనప్రదర్శనతో ఈ టోర్నీ విజేతగా నిలిచాడు. ఈ 24 ఏండ్ల సంచలనం ఆదివారంమెల్‌బోర్న్‌లోని రాడ్‌లీవర్ ఎరీనా వేదికగా ముగిసిన పురుషుల సింగిల్స్ ఫైనల్స్‌లో 3-6, 3-6,6-4,6-4, 6-3 తేడాతో డానిల్ మెద్వదేవ్‌ను ఓడించాడు. తాజా ఓటమితో ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్ దక్కించుకోవాలన్న మూడో సీడ్ మెద్వెదేవ్ కలకలగానే ఉండిపోయింది. 2021, 2022లలో కూడా మెద్వెదేవ్ ఫైనల్‌చేరి పరాజయం పాలయ్యాడు. సెమీస్ జొకోవిచ్‌ను ఓడించి ఫైనల్‌కు దూసుకొచ్చిన నాలుగోసీడ్ సిన్నర్ తుదిపోరులో తొలిరెండు సెట్లు ఓడిపోయినా పుంజుకున్నాడు. వరుసగా మూడు సెట్లు గెలిచి తన కెరీర్‌లో తొలిగ్రాండ్ స్లామ్ టోర్నీని దక్కించుకున్నాడు. ఈ విజయం ద్వారా ఆస్ట్రేలియా ఓపెన్ గెలిచిన తొలి ఇటలీ ప్లేయర్‌గా సిన్నర్ నిలిచాడు. 2014 తర్వాత జొకోవిచ్, ఫెదరర్, నాదల్‌కాకుండా ఆసీస్ ఓపెన్ టోర్నీ గెలిచిన తొలిప్లేయర్ అతడే కావడం విశేషం. 2014లో స్విట్జర్లాండ్‌కు చెందిన స్టాన్ వావ్రింకా గెలిచాడు.

## 27 యేళ్ల తర్వాత ఆసీస్‌పై విండీస్ గెలుపు



**బ్రిస్బేన్:** దాదాపు రెండున్నర దశాబ్దాల తర్వాత ఆస్ట్రేలియాపై వెస్టిండీస్ అద్భుత విజయం సాధించింది. ఆసీస్ గడ్డపై 27 ఏళ్ల తర్వాత ఓ టెస్టు గెలిచింది. ఈ సూపర్ గెలుపుతో సిరీస్‌ను సమంచేసుకుంది విండీస్. వెస్టిండీస్ చరిత్రాత్మక విజయంతో సత్తాచాటింది. ఆస్ట్రేలియాకు కంచుకోటగా భావించే బ్రిస్బేన్‌లో ఆజట్టును విండీస్ ఓడించింది. బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానం వేదికగాజరిగిన రెండు టెస్టుల్లో ఆదివారం వెస్టిండీస్ ఎనిమిది పరుగుల తేడాతో ఆసీస్‌పై ఉత్కంఠ విజయం సాధించినాలుగోరోజే గెలిచింది. వెస్టిండీస్ యువబౌలర్ షామర్ జోసఫ్ ఏడు వికెట్లతో అద్భుతప్రదర్శనచేసాడు. బ్యాటింగ్‌చేస్తున్న సమయంలో కాలివేలికి తీవ్ర గాయమైనా నొప్పిని భరిస్తూ బౌలింగ్‌చేసిన 24 ఏళ్లకుర్రాడు ఏకంగా ఏడు వికెట్లు తీసి ఆసీస్‌ను కూప్పకూల్చాడు. విండీస్‌కు చరిత్రలో నిలిచే విజయం అందించాడు. 2016 పరుగుల లక్ష్యఛేదనలో రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్ జట్టు 207 పరుగులకు ఆలౌట్ అయింది. సీనియర్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ 146 బంతుల్లో 91 పరుగులు చేసాడు. చివరివరకూ అజేయంగా నిలిచి ఒంటరిపోరాటం చేసాడు. కామెరూన్‌గ్రీన్ 42 మినహా ఇతర బ్యాటర్లు విఫలం అయ్యాడు. వెస్టిండీస్‌యువ పేసర్ షామర్ జోసెఫ్ 11.5 ఓవర్లలో ఏడు వికెట్లుతీసి విజృంభించడంతో ఆసీస్ బ్యాటింగ్ లైనప్ కుప్పకూలింది. అల్జారీ జోసెఫ్ రెండు,జస్టిన్‌గ్రీవ్స్ ఒక వికెట్‌తీసారు. దీనితో ఈరెండు టెస్టుల సిరీస్ 1-1తో సమం అయింది. రెండు వికెట్లకు 60 పరుగుల ఓవర్‌నైట్ స్కోరువదనద నాలుగోరోజయిన నేడు ఆటకొనసాగించింది. స్మిత్ ఓవైపు నిలకడగా గ్రీన్‌కాసేపు సహకరించాడు.ఆతర్వాత ట్రావిస్ హెడ్, మిచెల్‌మార్ష్‌లు ఆడారు.మార్ష్ పది, అలెక్స్‌క్యారి రెండేరెండు పరుగులుచేసాడు. మిచెల్ స్టార్క్ 21పరుగులు, ప్యాట్‌కమిన్స్‌ను రెండు పరుగులతో షామర్‌జోసెఫ్ ఓ డించాడు. అరంగేట్రంచేసిన సిరీస్‌లోనే రెండోసారి ఐదు వికెట్ల ప్రదర్శన చేసాడు. చివరిగా జోస్ హేజిల్‌వుడ్‌కు పరుగులియ్యకుండా పెవిలియన్‌కు పంపించాడు. రెండోటెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 311 పరుగులుచేయగా ఆస్ట్రేలియా తొమ్మిది వికెట్లకు 289 పరుగులవద్ద డిక్లేర్‌చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 193 పరుగులుచేయగా ఆస్ట్రేలియా ముందు 216 పరుగుల లక్ష్యం నిలిపింది. అయితే చివరివరకూ ఉత్కంఠగా సాగిన రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 207 పరుగులకు ఆలౌట్ అయింది. వెస్టిండీస్ విజయం సాధించింది.

# రిస్క్ తగ్గాలంటే విభిన్న పోర్టుఫోలియోల్లో పెట్టుబడులు!


**ముంబై, జనవరి 28:** ఈ వారం దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ ఒడుదుడుకులను చూశాయి. ముఖ్యంగా జనవరి 23న సెన్సెక్స్ ఏకంగా 1000 పాయింట్లకు పైగా కోల్పోవడం ఆందోళనకు గురిచేసింది. బుల్స్ జోరు కొంత కనిపించినప్పటికీ బేర్స్ గ్రిప్‌లోనే మార్కెట్లు ఈ వారం



ప్రధానంగా కొనసాగాయి. దీంతో మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడి చెలరేగి లక్షల కోట్లు విలువైన పెట్టుబడిదారుల సంపద ఆవిరైంది. ఇలా మార్కెట్లు భారీగా పతనమైనప్పుడు ఇన్వెస్టర్లు గుర్తుంచుకోవాల్సిన, తమ డబ్బును సురక్షితంగా ఉంచుకునేందుకు పాటించాల్సిన ముఖ్యమైన సూత్రాలను ఇప్పుడు పరిశీలిద్దాం. ఈ క్రమంలో వచ్చే వారం మార్కెట్లు ఎలా ఉంటాయనే ఆందోళన కూడా పెట్టుబడిదారుల్లో ప్రధానంగా కొనసాగుతోంది. ఒక్కసారిగా మార్కెట్లు కుప్పకూలడంతో పెట్టుబడిదారులు భయాందోళన చెందకూడదు. భయంలో తీసుకున్న హఠాత్తు నిర్ణయాల కారణంగా తప్పులు చేసేందుకు ఆస్కారం ఎక్కువగా ఉంటుంది. మార్కెట్ల పతనం సాధారమైనది తర్వాత ఏం జరుగుతుందో పరిగణించాల్సి ఉంటుంది. డైవర్సిఫైడ్ పోర్ట్‌ఫోలియో రంగాల్లో రిస్క్ బ్యాలెన్స్ చేస్తుంది. మార్కెట్ల క్రాష్‌లు మీ పెట్టుబడులను సులభంగా వైవిధ్య పరచవలసిన అవసరాన్ని నొక్కి చెబుతుంది. మార్కెట్ల క్రాష్ సమయంలో ముందుగా పుకార్లను నమ్మటానికి దూరంగా ఉండడం చాలా ముఖ్యం. తప్పుడు సమాచారాన్ని నమ్మటం వల్ల వినాశకరమైన పెట్టుబడి నిర్ణయాలు తీసుకోవడానికి పురిగొల్పుతుంది. మార్కెట్ల క్రాష్ సమయంలో భయపడి పెట్టుబడిదారులు చేయకూడని పని నాణ్యమైన స్టాక్‌లలో పెట్టిన సొమ్మును ఎట్టి పరిస్థితుల్లోనూ విరమించకూడదు. పరిస్థితులు చక్కబడగానే ఈ స్టాక్‌లు తమ సామర్థ్యాన్ని తిరిగి పొందే అవకాశం ఉంది. మార్కెట్ క్రాష్ అనేది పోర్ట్‌ఫోలియో పనితీరును ఆడిట్ చేసేందుకు, పెట్టుబడుల్లో జరిగిన లొసుగులను సరిచేసుకోవడానికి వెసులుబాటు కల్పిస్తుంది. పోర్ట్‌ఫోలియోను తిరిగి రీషఫుల్ చేసేందుకు సరైన సమయంగా దీనిని పరిశీలించాలి. మార్కెట్ల పతనం సమయంలో నగదు నిల్వలు కలిగి ఉండడం ప్రయోజనకరం. ఇది మిమ్మల్ని సంక్షోభం నుంచి రక్షించడమే కాకుండా నాణ్యమైన స్టాక్‌లను తక్కువ ధరలకు కొనుగోలు చేసేందుకు అవకాశాన్ని కల్పిస్తుంది. క్రాష్ నుంచి పెట్టుబడిదారులు అంతర్లీన డైనమిక్స్‌ను అర్థం చేసుకోవడం వల్ల అడ్డంకులను అవకాశాలుగా మార్చుకోవడంలో దోహదపడుతుంది. మార్కెట్ల పతనం సమయంలో మీరు ఆర్థిక సలహాదారులను సంప్రదించడం ఉత్తమం. వారు మార్కెట్లలోని పరిస్థితిని పూర్తిగా అర్థం చేసుకుని సరైన పెట్టుబడి సలహాలను అందిస్తారు. ఇది పెట్టుబడి నిర్ణయాలను సులభతరం చేస్తుంది. పెట్టుబడులు వాస్తవానికి దీర్ఘకాలిక వ్యవహారమని గుర్తుంచుకోండి. స్వల్పకాలిక మార్కెట్ హెచ్చుతగ్గులు గొప్ప స్కీమ్‌లో బాగా విభిన్నమైన పోర్ట్‌ఫోలియోను ప్రభావితం చేయవు. మార్కెట్ విపత్తులను ఎదుర్కోవటానికి సమర్థవంతమైన మార్గం గత తప్పుల నుంచి నేర్చుకోవడం. ప్రతి మార్కెట్ తిరోగమనం ఒక పాఠం.

## బడ్జెట్‌పై రియాల్టీ రంగం కోటి ఆశలు..

**న్యూఢిల్లీ, జనవరి 28:** రియల్ ఎస్టేట్ డెవలపర్లు ప్రభుత్వం నుంచి 4 ప్రధాన అంచనాలను కలిగి ఉన్నారు. ఈ రంగం మరింత బలంగా అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో రియల్ ఎస్టేట్ రంగం కీలక పాత్ర పోషించడమే దీనికి కారణం. పెరుగుతున్న ఇళ్ల విక్రయాలు సిమెంట్, స్టీల్, ఇటుకలు, ఎలక్ట్రానిక్స్ వంటి ఇతర వస్తువుల అమ్మకాలు పెరగడమే కాకుండా ఉపాధి అవకాశాల సృష్టి జరుగుతుందని వినియోగదారులు చెబుతున్నారు. రియల్ ఎస్టేట్ రంగానికి పరిశ్రమ హోదా కల్పించాలనే డిమాండ్ చాలా రోజులుగా ఉంది. క్రెడాయ్-ఎన్‌సిఆర్ చైర్మన్, గౌర్ గ్రూప్ సిఎండి మనోజ్ గౌర్ మాట్లాడుతూ, దేశ ఆర్థిక వృద్ధిలో రియల్ ఎస్టేట్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు. హోదా అతిపెద్ద డిమాండ్‌గా ఉంది. రియల్ ఎస్టేట్ రంగంలో డిమాండ్ పెంచేందుకు గృహ కొనుగోలుదారులకు నిబంధనలను సులభతరం చేయడానికి, అధిక రెపో రేట్లు గృహ రుణాలను ఖరీదైనవిగా మారుస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిలో ప్రభుత్వం పన్ను మినహాయింపులను అందిస్తే తప్ప రియాల్టీ రంగం అభివృద్ధి చెందని నిపుణులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మొత్తం అమ్మకాలలో రూ.కోటి కంటే ఎక్కువ ధర ఉన్న ఇళ్ల వాటా 2022లో 27శాతం నుంచి 2023లో 34శాతానికి పెరిగింది. అలాగే మొత్తం గృహాల విక్రయాల్లో అఫర్డబుల్ హౌసింగ్ వాటా 30శాతానికి తగ్గింది. సెక్షన్ 24 కింద రుణాలపై పన్ను మినహాయింపు రూ.5 లక్షలకు పొడిగించాలని డిమాండ్ ఉంది. హౌసింగ్ డిమాండ్ నానాటికీ పెరుగుతోంది. నయన్ రహేజా ప్రకారం సరసమైన గృహాలపై ప్రభుత్వం కొన్ని ఉపశమనాలు ప్రకటిస్తూ బాగుంటుందన్నారు. ప్రజలకు అందుబాటు ధరలో ఇళ్లను అందించేందుకు ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో కొన్ని పథకాలను ప్రకటించాలని నిపుణులు ఆశాభావం వ్యక్తం చేశారు. సరసమైన గృహాలపై జిఎస్‌టి రేటు 1శాతానికి, అయితే ఈ కేటగిరీ వెలుపలి గృహాలపై 5శాతం జిఎస్‌టి వర్తిస్తుంది. ఈరెండు షరతులను మార్చాలని రియల్‌ఎస్టేట్ డెవలపర్లు డిమాండ్ చేస్తున్నారు.




## వాణిజ్యం

# అంబానీ, అదానీల పవర్ వార్..

### పోటీగా రంగంలోకి ప్రభుత్వ సంస్థ

**ముంబై, జనవరి 28:** దేశీయ ఇంధన రంగంలోకి భారీగా పెట్టుబడులు తరలి వస్తున్నాయి. పవర్ సెక్టార్‌లో ఇప్పటికే ఉన్న ఆయా ప్లేయర్స్ తమ కంపెనీల కెపాసిటీని మరింత పెంచేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ సమయంలో ఓ సంస్థను కొనుగోలు చేసేందుకు అంబానీ, అదానీలతో పాటు ప్రభుత్వం కూడా పోటీ పడుతోంది. ల్యాంకో అమర్‌కంటక్ పవర్ ఛత్తీస్‌గఢ్‌లో బొగ్గు ఆధారిత థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌ను నిర్వహిస్తోంది. కాగా ప్రస్తుతం కార్పొరేట్ దివాలా ప్రక్రియను కొనసాగిస్తోంది. మొదటిదశలో 300 మెగావాట్ల చొప్పున రెండు యూనిట్ల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. వీటి నుంచి హర్యానా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లకు విద్యుత్ సరఫరా జరుగుతోంది. దీనిని దక్కించుకోవడానికి ఇప్పుడు బిజినెస్ మ్యాన్స్ ఇద్దరి మధ్య సమరం నెలకొంది. ఈ రేసు నుంచి తప్పుకునేందుకు నవీన్ జిందాల్‌కు చెందిన జిందాల్ పవర్, అమరావతి నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌లో పిటిషన్ దాఖలు చేసింది. దీంతో ప్రస్తుతం పోటీలో రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీ పవర్, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నేతృత్వంలోని కన్సార్టియం మాత్రమే ఉన్నాయి.

అదానీ పవర్ గేర్ మార్చి గతంలో ప్రతిపాదించిన 3,650 కోట్లను 4,100 కోట్లకు సవరించి హీట్ పెంచింది. దీంతో రుణదాతల అభ్యర్థల మేరకు మరోసారి వేలం జరగనుంది. అయితే పిఎఫ్‌సి కన్సార్టియం 3,020 కోట్ల రిజల్యూషన్ ప్లాన్‌తో



ఇప్పటికే ముందుకు వచ్చింది. వేలంలో పాల్గొనాల్సిందిగా మొదటగా రంగంలోకి దిగిన రిలయన్స్ కంపెనీకి కూడా ఆహ్వానం అందింది. కాగా ఈ త్రికోణ పోటీలో ఆ పవర్ కంపెనీని ఎవరు దక్కించుకుంటారో వేచి చూడాలి మరి.


## సేల్స్‌ఫోర్స్ నుంచి 700 మంది ఉద్యోగులు ఔట్

**ముంబై, జనవరి 28:** దిగ్గజ కంపెనీల లేఆఫ్స్‌తో ప్రారంభమైన కొత్త యేడాది అదే పంథాలో కొనసాగుతోంది. లక్షలాది మంది ఇప్పటికే కొలువులు కోల్పోయి దిక్కు తోచని స్థితిలో ఉండగా, మరిన్ని లేఆఫ్స్ ఇచ్చేందుకు ఆయా కంపెనీలు వెనకాడడం లేదు. క్లౌడ్ ఆధారిత కస్టమర్ రిలేషన్ షిప్ మేనేజ్‌మెంట్ సాఫ్ట్‌వేర్ దిగ్గజం సేల్స్‌ఫోర్స్ ఈ సారి లేఆఫ్స్ ప్రకటించింది. కంపెనీ వ్యాప్తంగా ఉన్న సుమారు 700 మంది ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైంది. మొత్తం 70వేల మంది సిబ్బందిలో ఒక శాతానికి ఉద్వాసన పలకాలని భావిస్తున్నట్లు తెలిసింది. ఏడాది క్రితం కూడా ఇలాగే ఏకంగా 10 శాతం మంది ఉద్యోగులపై సేల్స్‌ఫోర్స్ వేటు వేసింది. దాదాపు 8వేల మంది సిబ్బంది కొలువు పోగొట్టుకున్నారు. ఖర్చులను తగ్గించాలనే పెట్టుబడిదారుల ఒత్తిడికి తలొగ్గక తప్పనిసరి పరిస్థితుల్లో అలా చేయాల్సి వచ్చింది. అయితే తాజా నిర్ణయం వల్ల కోతలు తక్కువే కావడంతో ఇది సాధారణ సర్దుబాటు కావచ్చని నివేదిక పేర్కొంది. గతేడాది కంపెనీ పలు సవాళ్లను ఎదుర్కొంది. కరోనా విజృంభణ అనంతరం విక్రయాలు మందగించడం దాని వృద్ధిని ప్రభావితం చేసింది. ఇలియట్ మేనేజ్‌మెంట్ వంటి క్రియాశీల పెట్టుబడిదారులు సంస్థలో వాటాలను కొనుగోలు చేశారు. మార్జిన్ విస్తరణను వేగవంతం చేయాలని సిఇఒ మార్క్ బెనియోఫ్‌ను కోరారు. వీటిని నెరవేర్చడానికి ఉద్యోగాల కోతలతో పాటు రియల్ ఎస్టేట్ హోల్డింగ్‌ను తగ్గించాల్సి వచ్చింది.




## ఇండియా నుంచి తొలి కృత్రిమ మేధ యూనికార్న్..

**ముంబై, జనవరి 28:** ఓపెన్ ఏఐ తన ఆర్టిఫిషియల్ మోడల్ చాట్‌జిపిటిని రిలీజ్ చేయడంతో ప్రపంచం మొత్తం కృత్రిమ మేధస్సు రియల్ సామర్థ్యాన్ని పూర్తిగా గుర్తించింది. దీంతో దిగ్గజ సంస్థల నుంచి ఆయా స్టార్టప్స్ వరకు ఏఐ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్‌ని విరివిగా ప్రారంభించాయి. వాటిలో ఒకటైన ఓలా గ్రూప్ ఇప్పుడు చరిత్ర సృష్టించింది. మ్యాట్రిక్స్ పార్టనర్స్ నేతృత్వంలో ఓలా గ్రూప్‌కి చెందిన ఏఐ సంస్థ 'కృత్రిమ్', తాజా ఫండింగ్ రౌండ్‌లో 50 మిలియన్ డాలర్లను సేకరించినట్లు కంపెనీ ప్రకటించింది. ఈమొత్తంతో కంపెనీ విలువ ఒక బిలియన్ డాలర్లకు చేరింది. దీంతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగంలో భారత్ నుంచి ఆవిర్భవించిన మొదటి యూనికార్న్‌గా రికార్డులు నెలకొల్పింది. సేకరించిన నిధుల ద్వారా ఏఐ ల్యాండ్‌స్కేప్‌లో విప్లవాత్మక మార్పులు చేయనున్నట్లు ఆ సంస్థ తెలిపింది. కొత్త ఆవిష్కరణల దిశగా పనిచేయడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా తన పరిధిని విస్తరించడం తమ లక్ష్యాలుగా పేర్కొంది. అయితే కృత్రిమ్ తన బేస్ లార్జ్ లాంగ్వేజ్ మోడల్‌ని గత నెలలోనే ఆవిష్కరించడం విశేషం. 'ఇండియా తన స్వంత ఏఐని నిర్మించుకోవాలి. కృత్రిమ్ ద్వారా మొట్టమొదటి పూర్తిస్థాయి ఏఐ కంప్యూటింగ్ స్టాక్‌ను రూపొందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. మా మొదటి రౌండ్ నిధుల సేకరణను విజయవంతంగా ముగించినందుకు సంతోషిస్తున్నాము. వినూత్న ఏఐ సొల్యూషన్స్‌తో భారత్‌తో పాటు ప్రపంచానికి కూడా అర్థవంతమైన సహకారాన్ని అందించగలమని నమ్ముతున్నాం' అని కంపెనీ వ్యవస్థాపకులు భవిష్ అగర్వాల్ వివరించారు. బెంగళూరు, శాన్‌ఫ్రాన్సిస్కోలోని ప్రముఖ కంప్యూటర్ శాస్త్రవేత్తల బృందంచే ఎల్‌ఎల్‌ఎం మోడల్ శిక్షణ పొందింది. అనేక భారతీయ భాషలను పూర్తిగా అర్థం చేసుకోగలగడంతో పాటు అనర్గళంగా మాట్లాడగలిగే సామర్థ్యం కృత్రిమ్ ఏఐ సంభాషణ అసిస్టెంట్‌కి ఉన్నట్లు తెలిసింది. జనవరి 2024 వరకు ముందస్తు యాక్సెస్ ప్రోగ్రామ్ అమలు చేస్తామని కంపెనీ గత నెలలోనే ప్రకటించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.